# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, డిశంబరు 9, 2004

12 వ శా. స. II స. వాల్యూం -- VII నంబరు --3

శక సంవత్సరము - 1926, అగ్రహాయణ - 18

**THURSDAY, THE 9th DECEMBER, 2004**

**12 L.A. II S. VOL-- VII No. - 3**

18 - Agrahayan , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | ః | శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీ పి. వెంకటరామారావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి<br>శ్రీ షాబాష్‌ఖాన్ |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
# అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)
( రెండవ సమావేశపు మూడవ రోజు )
**గురువారము, డిశంబరు 9, 2004**
**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**9-12-2004**

విషయ సూచిక

1. సభా కార్యక్రమము

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు

4. జీరో అవర్

5. సంతాప ప్రతిపాదనలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యురాలు శ్రీమతి బొడ్డు కళావతి గారి మృతి పట్ల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎం.కృష్ణా రెడ్డి గారి మృతి పట్ల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కె. సుదర్శన్ రెడ్డి గారి మృతి పట్ల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కంగల బుచ్చయ్య గారి మృతి పట్ల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ తోకల లక్ష్మా రెడ్డి గారి మృతి పట్ల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కె. రాజరత్నం గారి మృతి పట్ల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎ. మదన్ మోహన్ గారి మృతి పట్ల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్. సుబ్బరాజు గారి మృతి పట్ల

6. సభా సమక్షములో ఉంచిన పత్రములు

7. ప్రభుత్వ బిల్లు

2004, ఆంధ్రప్రదేశ్ వేతనాలు, పింఛను చెల్లింపు అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

8. లఘుచర్చ

రాష్ట్రంలో నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తి చేయడం గురించి

(కొనసాగింపు)

9. సభా కార్యక్రమము

10. లఘుచర్చ

రాష్ట్రంలో నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తి చేయడం గురించి

(కొనసాగింపు)

----------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానము

MR. SPEAKER: Five Adjournment Motions have been received.

One Adjournment Motion given notice of by Sri T. Devender Goud and others regarding the grievances of MPEOs in the State and Brutal lathi charge against them during their protest on 08.12.2004 is dis-allowed.

I have received one more Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and others regarding retrenchment of 6300 MPEOs on 30.09.2004 and lathi charge on 08.12.2004 during their agitation for the cause, and the same is dis-allowed.

One more Adjournment Motion given notice of by Sri Chada Venkata Reddy and others regarding need to implement food for work programme in all the mandals in view of the prevailing severe drought in the State as they are being implemented in few mandals is dis-allowed.

Another Adjournment Motion given notice of by Sri G.Kishan Reddy regarding the suicide deaths of farmers, Handloom workers and starvation deaths in the State as they are not getting required assistance in time from the Government is dis-allowed.

And final Adjournment Motion given notice of by Sri Komireddi Ramlu regarding need for upgrading Metpalli as a Revenue Division is dis-allowed.

I request the Hon'ble Members who had given the Adjournment Motions to come in different form. I shall examine and allow them. Now, let us go to the Question Hour.

(తెలుగుదేశం, సిపిఐ, సిపిఎం, బిజెపి పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు లేచి, అంతరాయం కల్గించసాగారు)

శ్రీ ఎం .ఎ.గఫూర్ (కర్నూలు): సార్, అమాయకుల మీద లాఠీఛార్జ్ చేశారు.

MR. SPEAKER: There are rules and procedure. You come in a different form. Definitely I will examine.

శ్రీ నోముల నరసింహయ్య (నక్రెకల్): (ఫోటోను చూపిస్తూ) మనం ఎక్కడకు పోతున్నాము? మళ్లీ పాత రోజులు గుర్తుకు వస్తున్నాయి.

డా.ఎన్. జనార్ధన రెడ్డి (నాగర్ కర్నూలు): మహిళలను విచక్షణా రహితంగా కొట్టారు. మహిళలు అని కూడా చూడకుండా కొట్టారు.

MR. SPEAKER: You explore different forms. I will definitely consider them. Now let us go to Question Hour.

శ్రీ ఎం.ఎ.గఫూర్: అసలు రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా లేదా? శాంతియుతంగా ఆందోళన జరుపుతున్న ఎం .పి.ఇ.ఓ.ల మీద లాఠీ ఛార్జ్ చేస్తారా?

మిస్టర్ స్పీకర్ : మీరు వేరే రూపంలో రండి. I will examine.

శ్రీ నోముల నరసింహయ్య : గత రోజులు గుర్తు చేసుకోవాలా చెప్పండి. ఒకసారి ఈ ఫోటోను చూడండి. మీకు పంపిస్తాను.

MR. SPEAKER: Now it is Question Hour. Let us take up Question Hour.

(ఇదే సందర్భంలో డా.ఎన్. జనార్దన రెడ్డి వార్త దినపత్రికను చూపించసాగారు)

శ్రీ నోముల నరసింహయ్య : ఇంతకంటే కిరాతకం ఇంకొకటి ఉండదు అధ్యక్షా.

శ్రీమతి పి. అరుణ (గజపతినగరం): మహిళలు అని కూడా చూడకుండా కొట్టడం అమానుషం అధ్యక్షా.

MR. SPEAKER: You come in a different form. I will examine it. మీరు వేరే రూపంలో రండి, వేరే రూల్స్, ప్రొవిజన్స్ ఉన్నాయి. Rules are very clear. Provisions are there. I will examine it. దానిని ఎగ్జామిన్ చేస్తాను. ఆ రూల్ కింద రండి, I will examine. మీరు కూర్చోండి. Now, let us take up Question Hour.

శ్రీ నోముల నరసింహయ్య : ఒక స్టేట్‌మెంట్‌ను ఇవ్వమనండి అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ : మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్‌ను చదివాను, వాటిని డిస్‌అలౌ చేశాను. అయితే మీకు వేరే రూల్స్, ప్రొవిజన్స్ ఉన్నాయి. లేదనడం లేదు. I am not closing the issue. Rules have to be examined. You come under a different form. I will allow it.

(ప్రతిపక్ష సభ్యుల నుండి నిరంతర అంతరాయం కొనసాగింది)

మీరు వేరే రూపంలో రండి నరసింహయ్యగారూ.....

డా.ఎన్. జనార్దన రెడ్డి :మహిళలు అని కూడా చూడకుండా విచక్షణారహితంగా కొట్టారు.

మిస్టర్ స్పీకర్ : మీకు వేరే ప్రొవిజన్స్ ఉన్నాయి. You explore other provisions. I cannot allow this. I have to get back to Question hour. Please co-operate with the Chair. After Question Hour, you give a notice under different provision. I will examine it.

(అంతరాయం )

శ్రీ జి. కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్): ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 135 మంది రైతులు ఆకలి చావులకు గురయ్యారు. 72 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారు....

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు షేమ్ షేమ్ అన్నారు)

MR. SPEAKER: Nothing should go on record. The rules have to be followed. You explore the rules and give notice. I will examine it. I will definitely allow. you cannot agitate like this. మీరు వేరే నోటీసు ఇవ్వండి, రూల్స్, ప్రొవిజన్స్ ఉన్నాయి వాటి కింద నోటీసు ఇవ్వండి. I will examine it. సారీ, ఇది క్వశ్చన్ అవర్, దయచేసి కూర్చోండి.

శ్రీ నోముల నరసింహయ్య : ఇదేమి సార్? ఇదేమి పద్ధతి? ఒక స్టేట్‌మెంట్‌ను ఇప్పించండి.

MR. SPEAKER: I cannot allow. The Adjournment Motions have been dis-allowed. మీకు వేరే రూల్స్, ప్రొవిజన్స్ ఉన్నాయి, వాటి కింద రండి. I will definitely get them posted. Please resume your seats. I have to get back to Question Hour.

శ్రీ నోముల నరసింహయ్య : తలలు పగులగొట్టారండీ ! దాని గురించి చెప్పమనండి. ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి.

(తెలుగుదేశం పార్టీ మరియు ఇతర ప్రతిపక్ష పార్టీల నుండి అంతరాయం కొనసాగింపు )

మిస్టర్ స్పీకర్ : మీరు వేరే రూపంలో రండి. I will definitely consider it.

డా.ఎన్.జనార్ధన రెడ్డి : మహిళలు అని కూడా చూడండి...

మిస్టర్ స్పీకర్ : మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ కింద నోటీసులు ఇచ్చారు, వాటిని నేను డిస్‌అలౌ చేశాను. కాబట్టి మీరు డిఫరెంట్ రూల్ కింద రండి. ఈ అంశం చాలా ప్రాధాన్యత కల్గిన అంశం అని మీరు చెపుతున్నారు. నేను సబ్జెక్టు మ్యాటర్‌లోకి పోవడం లేదు. మీరు లేవనెత్తిన అంశం ప్రాధాన్యత గురించి నేను చెప్పడం లేదు. అయితే మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్‌కింద లేవనెత్తిన అంశాన్ని ప్రాపర్ రూల్స్ కింద తీసుకుని రండి, దానిని ఎగ్జామిన్ చేసి, కన్సిడర్ చేస్తానంటున్నాను. మీకు ఆ అవకాశం ఉంది. దానిని వినియోగించుకోండి. Now, let us go to Question Hour.

డా.ఎన్. జనార్ధనరెడ్డి : మంత్రిగారు రెడీగా ఉన్నారు జవాబు చెప్పడానికి...

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం కొనసాగుతూనే ఉంది)

మిస్టర్ స్పీకర్ : నౌ ...క్వశ్చన్ నంబర్ 1012, మినిస్టర్ ఫర్ సోషల్ వెల్ఫేర్.....

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, ఎ ప్రశ్నకు సమాధానం అవునుండి, షెడ్యూల్డు కులాలు .....

(ప్రతిపక్ష పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

మిస్టర్ స్పీకర్ : నేను చెప్పాను, సమస్య ప్రాధాన్యత గురించి మాట్లాడటం లేదు. ఏ రూల్ కింద అడ్మిట్ చేయాలో చూస్తాను.

(గౌ.మంత్రి జవాబు చదువుతూనే ఉన్నారు)

(అంతరాయం )

శ్రీ నోముల నరసింహయ్య : స్టేట్‌మెంట్ ఇవ్వమని చెప్పండి.....

మిస్టర్ స్పీకర్ : నరసింహయ్యగారూ వన్ మినిట్ ....మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్స్ గురించి నేను క్లియర్‌గా చెప్పాను. I have read out. ఈ సమస్య ప్రాధాన్యత గురించి ఎంత ఉన్నదో మీరు చెపుతున్న విషయంపైనే అర్థమవుతున్నది. తప్పకుండా ఈ సమస్యను చర్చించడానికి రూల్స్, ప్రొవిజన్స్ ఉన్నాయి. వాటిని మనం ఎక్స్‌ప్లోర్ చేద్దాము. ఎక్స్‌ప్లోర్ చేసిన తరువాత, I will definitely come back. The House is not closing today.

(అంతరాయం)

డా.ఎన్. జనార్దన రెడ్డి : సార్, మహిళలు అని కూడా చూడకుండా, అమానుషంగా కొట్టారు.....

శ్రీ జి.కిషన్ రెడ్డి : రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దాని గురించి ఈ హౌజ్‌లో చర్చకు తీసుకోవాలి..

MR. SPEAKER: Once Adjournment Motion is dis-allowed, it cannot be taken up. you should be aware of it. Please resume your seat.

శ్రీమతి పి.అరుణ : మహిళలను విచక్షణారహితంగా లాఠీ ఛార్జ్ చేయడం ప్రభుత్వానికి సిగ్గుచేటు, తలదించుకోవాలి......

MR. SPEAKER: When the Chair is speaking, let him complete. You can't interrupt like this. It is a bad practice. I have not gone into the subject. It is not proper.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అభ్యంతరం మరియు అంతరాయం )

డా.ఎన్. జనార్దన రెడ్డి : దీని మీద ఒక స్టేట్‌మెంట్ ఇప్పించండి.

మిస్టర్ స్పీకర్ : జనార్దనరెడ్డిగారూ, మీరు చెప్పిన సమస్య గురించి నేను మాట్లాడటం లేదు. మీ సమస్య పరిష్కారం గురించి I am coming to you. నేను సబ్జెక్టులోకి పోవడం లేదు. ఈ రోజున నాలుగు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. Every Adjournment Motion is important. అయితే ఏ విధంగా దానిని చర్చకు తీసుకోవాలో, I will examine it. If the urgency is felt, you definitely meet me in my Chambers during Tea Break. It is a normal practice. Whether the Government gives a statement or not will be sorted out in my Chambers.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : మీకొక సజేషన్ చెపుతాము సార్ ...

మిస్టర్ స్పీకర్ : ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇస్తుందా లేదా వేరే రూల్స్ కింద అనేఇష్యూ గురించి I will sort out.

శ్రీ ఎం.ఎ.గఫూర్ : ఒకవైపు శాసనసభ సమావేశాలు జరుగుతుంటే, బయట ఆ విధంగా అమానుషంగా లాఠీఛార్జ్ చేయడం ఎంతవరకు సమంజసం?

మిస్టర్ స్పీకర్ : అవునండీ, అదే చెపుతున్నాను. ఈ రోజున నాలుగు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు. What will be the best possible way out I will explore it. You sit with me and sort it out. ఏ ఫార్మ్‌లో రావాలన్నది, the issue cannot be sorted out on the Floor of the House. రూల్స్, ప్రొవిజన్స్‌ను ఎక్స్‌ప్లోర్ చేయాలి. I will call al of you on Adjournment Motions and find a way out.

శ్రీ ఎం .గఫూర్ : మాదొక సజేషన్ ఉందండీ !

మిస్టర్ స్పీకర్ :ఏ విధంగా చర్చిద్దామో చూద్దాం . మీఇష్యూకి ప్రాధాన్యతఉందా లేదా, I am not getting it discussed now. Please consider. I am trying to find a way out.

శ్రీ నోముల నరసింహయ్య :గతంలో ప్రిసిడెంట్స్, సాంప్రదాయాలు ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్ : అవునండీ నరసింహయ్యగారూ, నాలుగు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ ఇచ్చారు.....

(అంతరాయం )

Every Adjournment Motion is important. నాలుగు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ వచ్చాయి, అందులో, which is important and which is not important, we are not deciding here. ప్రతి ఒక్క పార్టీ ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇంపార్టెంట్ అని భావిస్తున్నారు. కాబట్టి I will call a meeting and sort it out.

(అంతరాయం)

అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి, ఇప్పుడే మాట్లాడాలి అని అనడం కరెక్టు కాదు. We are losing Question Hour. ఈ రోజు పెద్ద అజెండా ఉంది. మీరు లేవనెత్తిన సమస్య పరిష్కారం గురించి అడ్జర్న్‌మెంట్ మోషన్ కాకుండా, సమస్య పరిష్కారం కొరకు నేను మార్గాన్ని చెపుతాను. You meet me in my Chambers.

శ్రీ చాడా వెంకట రెడ్డి (ఇందుర్తి): దీని మీద చర్చించాలని మొన్న బిఏసి లో కూడా అనుకున్నాము.

మిస్టర్ స్పీకర్ :అవునండీ ! నేను ఈ ఇష్యూను క్లోజ్ చేయలేదు. ఓపెన్ చేయబడే ఉంది. కాబట్టి, you come and meet me.

(పోలీసు జులుం నశించాలంటూ తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు నినాదాలు ఇచ్చారు)

దయచేసి మీరు కూర్చోండి. మినిస్టర్ ఫర్ సోషల్ వెల్ఫేర్ ....

శ్రీ నోముల నరసింహయ్య : స్టేట్‌మెంట్ ఇవ్వమనండి సార్.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, నిన్న ఎం.పి.ఇ.ఓ.ల మీద లాఠీ ఛార్జ్ జరగడం బాధాకరమైన విషయం. ఎక్కడైనా ఏ సమస్య అయినా సామరస్యంగా చర్చించుకుని పరిష్కరించుకోవడం అన్ని విధాలుగా మంచిదే. నాగరిక సమాజం ప్రతి చోట దాని గురించి ఆలోచన చేయాలి. అటువంటి ప్రయత్నమే చేయాలి. కాని ఒక్కొక్క చోట శాంతిభద్రతలు చేయిదాటే పరిస్థితి వచ్చినపుడు.......

(శ్రీ బి.సి. గోవిందప్ప నుండి అంతరాయం )

అప్పుడప్పుడు ఇటువంటి సంఘటనలు జరుగుతుంటాయి. ఈ ప్రత్యేక ఇష్యూలో ఎందుకు జరిగింది, ఏమిటి, అక్కడ శాంతిభద్రతలు పరిరక్షించడానికే లాఠీఛార్జ్ జరిగిందా, లేదా అనే విషయాల మీద కావాలంటే ఒక స్టేట్‌మెంట్ ఇచ్చే ఏర్పాటు చేస్తాము. అయితే ఇందులో రెండు అంశాలు ఉన్నాయి. ఒకటి ఏమిటంటే .....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER: This is not proper.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, నన్ను మాట్లాడమంటే మాట్లాడుతాను. లేదంటే మానేస్తాను. మాట్లాడాలా, వద్దా (తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి)? ఈ రన్నింగ్ కామెంటరీ ఏమిటో అర్థం కావడం లేదు. Have some decency. Have some decency Mr.

డా.ఎన్. జనార్దన రెడ్డి : నేను మాట్లాడలేదు....

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : మీరు కాకపోతే, మీలాంటి మరొకరు.

అధ్యక్షా, ఇందులో రెండు డిఫరెంట్ ఇష్యూస్ ఉన్నాయి. ఒకటి ఏమిటంటే, ఎం.పి.ఇ.ఓ.ల ఉద్యోగాలకు సంబంధించినది. రెండవది, నిన్న జరిగిన లాఠీఛార్జ్‌కు సంబంధించినది. ఈ రెండింటికి కలిపి అగ్రికల్చర్ మినిస్టర్ కాని, హోమ్ మినిస్టర్ కాని ఒక స్టేట్‌మెంట్ ఇప్పించే ప్రయత్నం చేయమని మీరు కనుక ఆదేశిస్తే, దాని ప్రకారం చేద్దాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి : రైతుల ఆత్మహత్యల మీద కూడా ఇప్పించండి సార్ ..

MR. SPEAKER: Statement will be made by the Agriculture Minister regarding MPEOs' issue. Let us now go to Question Hour.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## పదోన్నతులలో వికలాంగ అభ్యర్థులకు రిజర్వేషన్లు

ప్రశ్న నెం. 21(1012)

శ్రీ టి.గోపాలకృష్ణ(పెద్దాపురం), శ్రీ టి. నరసింహం(జగ్గంపేట), శ్రీ పి. దొరబాబు (పిఠాపురం)– గౌ. ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా

అ) ప్రభుత్వం షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగల ఉద్యోగులకు వారిలో మహిళలకు కూడా ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించిన విషయం వాస్తవమేనా?
ఆ) నేరు నియామకాలలో ఉన్న విధంగా శారీరక వికలాంగులకు రిజర్వేషన్ కల్పించడం కోసం అందులో ఎటువంటి నిబంధన చేయని విషయం కూడా వాస్తవమేనా?
ఇ) అయితే, ఈ విషయంలో తీసుకొనాలని ప్రతిపాదించిన చర్యలు ఏమిటి?

**ముఖ్యమంత్రి తరపున సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్):**

అ) అవునండీ, ప్రభుత్వం షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల ఉద్యోగులకు వారిలో మహిళలకు కూడా ప్రమోషన్లో రిజర్వేషన్ కల్పించింది.
ఆ) రాష్ట్ర ప్రభుత్వం ప్రమోషన్ల విషయంలో శారీరక వికలాంగులకు ఎట్టి రిజర్వేషన్ కల్పించలేదు.
ఇ) వికలాంగుల సంక్షేమ శాఖ కమీషనర్, ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. ఈ విషయం పరిశీలనలో ఉన్నది.

ఉ.8.50

శ్రీ టి. గోపాలకృష్ణ: అధ్యక్షా, షెడ్యూల్డ్ కులాల, తెగల మహిళలకు ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ కల్పించినట్లుగా చెప్పినందుకు సంతోషం . మహిళలకు ప్రమోషన్స్‌లో రిజర్వేషన్ 33 శాతం కల్పించవలసిందిగా కోరుతున్నాను. ఎంత పర్సెంట్ రిజర్వేషన్ కల్పించారనేది జవాబులో వ్రాయలేదు. ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ వారికి ప్రమోషన్‌లో రిజర్వేషన్ ప్రభుత్వం తీసుకువస్తుందన్నట్లుగా మాట్లాడారు. ఆ విషయం పరిశీలనలో వున్నందుకు సంతోషం . నేను ఒక పర్యాయం వుమెన్ అండ్ ఛైల్డ్ డెవలప్‌మెంట్ పిడి గారిని కలిశాను. ప్రతి మూడు మాసాలకు ఒకసారి వారు సంబంధిత డిపార్ట్‌మెంట్‌కు ఫోన్ చేసి, నోట్‌పై చేసి సమాచారం తెప్పించుకోవలసి వుంటుంది. తరువాత ఆ సమాచారంగవర్నమెంట్‌కు వ్రాయవలసి వుంటుంది. ఆ పిడి గారు అటువంటివి ఏవీ చేయడం లేదు. నేను పిడి గారితో మాట్లాడినప్పుడు నాకు సరిగా సమాధానం రాలేదు. ఈ విషయం సియం గారి దృష్టికి తీసుకురాగా సియం గారు వెరిఫై చేయించి , ఇందులో ఒక కోటి నలభై లక్షల రూపాయల ఫ్రాడ్ జరిగింది కనుక ఎంక్వయిరీ చేయించండి అని వ్రాశారు. ఎంఎల్ఏలం అందరం యిచ్చిన పిటిషన్ మీద ఆయన వ్రాశారు. కమిషనర్ రామిరెడ్డి కూడా పిడి గారికి వ్యతిరేకంగా వ్రాస్తే వారిని ట్రాన్స్‌ఫర్ చేశారు. కానీ పిడి గారిని ట్రాన్స్‌ఫర్ చేసి మరలా ఎందుకు రిటెయిన్ చేశారో తెలియదు. కారణం అడుగుతే సమాధానం లేదు. రామిరెడ్డి గారి దగ్గరకు వెళ్లి కోటి నలభై లక్షల రూపాయల ఫ్రాడ్ జరిగిందని చెబితే వారు ఒకటే చెప్పారు. లాల్ అగర్వాల్ గారు ఆపమంటే ఆపినట్లుగా చెప్పారు. ఈ ఫ్రాడ్‌కు సంబంధించి వెరిఫై చేయించవలసిందిగా కోరుతున్నాను. ఎందుకు డిపార్ట్‌మెంట్‌లో యిలా జరుగుతోందనేది వెరిఫై చేయించవలసిందిగా సభాముఖంగా కోరుతున్నాను.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్: గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. తప్పక ఆ విషయం పరిశీలించి తగుచర్యలు తీసుకుంటాము. మహిళా యస్‌సి, యస్‌టిలకు తప్పకుండా ప్రమోషన్స్ చట్టప్రకారం యిప్పిస్తాము.

శ్రీ టి. గోపాలకృష్ణ: ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ వారి విషయం పరిశీలనలో వుందని చెప్పారు. వారి ప్రమోషన్స్ విషయం ఎప్పటిలోగా తేలుస్తారు? దయచేసి సమాధానం చెప్పమనండి.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్: వికలాంగులు ప్రమోషన్స్‌లో రిజర్వేషన్స్ కావాలని అడుగుతున్నారు. వికలాంగుల సంక్షేమ శాఖ డైరెక్టర్ ప్రభుత్వానికి ప్రపోజల్స్ పంపించారు. గవర్నమెంట్ ఎక్కడెక్కడ ఖాళీలు వున్నదీ, ఏయే శాఖలలో , ఏయే కేటగిరీలలో ఖాళీలు వున్నదీ డిటెయిల్స్ పంపించవలసిందిగా , డిటెయిల్స్ పంపుతే పరిశీలించగలమని చెప్పడం జరిగింది. అది పరిశీలనలో వుంది.

శ్రీ టి. నరసింహం: అధ్యక్షా , ఈ రోజు రాష్ట్రంలోని చాలా డిపార్ట్‌మెంట్స్‌లో మహిళా స్వీపర్స్, అటెండర్స్ వున్నారు. రిక్వయిర్డ్ క్వాలిఫికేషన్స్ వుండి కూడా గత 10, 15 సంవత్సరాలుగా వారు ప్రమోషన్స్ లేకుండా వున్నారు. అటువంటి వారందరికీ యాజ్ పర్ క్వాలిఫికేషన్స్ త్వరగా ప్రమోషన్స్ యిప్పించవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్రంలోని వివిధ శాఖలలో వున్న ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ ఎంప్లాయీస్ విషయంలో సరియగువిధంగా రిజర్వేషన్స్ కల్పించి , బ్యాక్‌లాగ్ వేకెన్సీలను భర్తీ చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్: మహిళల విషయంలో వేరే ఫార్మ్‌లో వస్తే జవాబు దొరుకుతుంది. వికలాంగులకు మూడు శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నాము. ఇప్పటివరకు వారికి వచ్చే 2000 ఖాళీలలో 1617 ఖాళీలు భర్తీ చేయడం జరిగింది. మిగతా ఖాళీలను భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం . ఎ.. గపూర్: అధ్యక్షా, యిది మానవత్వానికి సంబంధించిన సమస్య. వికలాంగులకు మూడు శాతం రిజర్వేషన్ కల్పించినట్లుగా మంత్రిగారు చెబుతున్నారు. వీరి ఖాళీలను చాలాకాలంగా భర్తీ చేయడం లేదు. రి క్రూట్‌మెంట్ జరిగినా భర్తీ కాకపోవడం వల్ల బ్యాక్‌లాగ్ వేకెన్సీలుగా మిగిలిపోతున్నాయి. వికలాంగులు సమాజంలో ఎంతో నిరాదరణకు గురియగుచున్నారు. వారికి బడ్జెట్ ఎలకేషన్ కూడా నామినల్‌గా వుండడం వల్ల , ఉద్యోగాలు రావడంలేదు. స్వయం ఉపాధి పథకాల వల్ల కూడా సహాయం అందడం లేదు. వారికి మూడు చక్రాల బండ్లు కూడా లేవు. పెన్షన్స్ లేవు. వికలాంగులను వారి తల్లిదండ్రులు కూడా సరిగా చూడరు. వారు ఇంటా, బయటా నిరాదరణకు గురి అవుతున్నారు. వీరి ఖాళీలను ఎప్పుడు భర్తీ చేస్తారు? వీరికి యిప్పటివరకు ప్రమోషన్స్‌లో రిజర్వేషన్స్ లేవు. వీరికి ప్రమోషన్స్‌లో రిజర్వేషన్స్ కల్పించవలసిందిగా కోరుతున్నాను. వీరికి మూడు చక్రాల బండ్లు, పెన్షన్స్, బ్యాక్‌లాగ్ వేకెన్సీల భర్తీ ఎప్పుడు క్లియర్ చేస్తారు?

శ్రీ డి.యస్. రెడ్యానాయక్: అధ్యక్షా, వికలాంగులకు మూడు శాతం రిజర్వేషన్ కల్పిస్తున్నాము. ఇప్పటివరకు రాష్ట్రంలో వికలాంగుల కొరకు వివిధ శాఖలలో బ్యాక్‌లాగ్ వేకెన్సీస్ 2000 వున్నట్లుగా గుర్తించాము. అందులో 1617 ఖాళీలను భర్తీ చేయడం జరిగింది. మిగతా ఖాళీలను మార్చ్ 31, 2005 వరకు భర్తీ చేస్తాము. అందులో ఏమీ సందేహపడవలసిన అవసరం లేదు. ఈ ప్రభుత్వం వికలాంగుల సంక్షేమానికి, ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడానికి కట్టుబడి వుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వికలాంగుల కొరకు లక్ష పెన్షన్స్ మంజూరు చేయడం జరిగింది. అవి భర్తీ చేయడం కూడా జరుగుతున్నది. దాదాపుగా భర్తీకావచ్చాయి. ట్రైసైకిల్స్ కూడా యిస్తున్నాము. మండలానికి పది ట్రైసైకిల్స్ , ఈ శాఖద్వారా, 'వెలుగు' ప్రాజెక్టు ద్వారా యిస్తున్నాము. కావాలంటే వెరిఫై చేసుకోండి.

శ్రీ ఎం . ఎ. గపూర్: ట్రైసైకిల్స్ కొరకు వందల అప్లికేషన్స్ మండల్ లెవెల్‌లో పెండింగ్‌లో వున్నాయి. పది ట్రైసైకిల్స్ ఏమాత్రం సరిపోవు. కాళ్లు లేని వారికోసం అడుగుతున్నాము. ట్రైసైకిల్స్ కోటాను పెంచండి.

శ్రీ డి.యస్. రెడ్యానాయక్: గతంలో ఏ ప్రభుత్వం యివ్వనంతగా ఒకేసారి లక్ష పెన్షన్స్‌ను వికలాంగుల కొరకు యిచ్చాము. గౌరవసభ్యులు అర్థం చేసుకోవాలి. ట్రైసైకిల్స్‌ను శాఖపరంగానే కాకుండా వెలుగు ప్రాజెక్ట్ ద్వారా కూడా యిస్తున్నాము. గతానికి, యిప్పటికి తేడా వుంది. ట్రైసైకిల్స్‌ను పెంచే విషయం పరిశీలిస్తాము. ఏమాత్రం అవకాశం వున్నా పెంచుతాము. ఏమాత్రం యిబ్బందిపడవలసిన అవసరం లేదు.

శ్రీ నోముల నర్సింహయ్య: ఇందులో వేరే వుద్దేశం, మంత్రిగారిని యిరకాటంలో పెట్టాలనే యోచన లేదు. ఇంతకుముందు జిల్లా అధికారులు అక్కడో , యిక్కడో కొంతమందిని కాంప్లిమెంట్ చేయించి మూడు చక్రాల బండ్లు యిచ్చేవారు. ఇప్పుడు లేవు. మేము గ్రామాలకు పోతే వారు అడ్డంపడుతున్నారు. దీన్ని మీరు ఒక ఉద్యమంగా తీసుకోండి. రేపు యిచ్చే నెమలికన్నా ఈరోజు యి చ్చే కాకి మేలు. కేటగారికల్‌గా ఒక మాట చెప్పమనండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి: వికలాంగులకు సంబంధించి ఉద్యోగాలలో ఖాళీలు వున్నాయని మంత్రిగారు చెబుతున్నారు. ఎంత శాతం వికలాంగులనే దానిలో 90 శాతం, 70 శాతం వికలాంగులు అని చెప్పి నిబంధనలు పెట్టడం కూడా ఖాళీలు వుండడానికి ఒక కారణం . అందువల్ల నిబంధనలను సడలించి , ఉద్యోగాలను భర్తీ చేయడానికి చర్యలు తీసుకుంటే బాగుంటుంది. మండల స్థాయిలో క్యాంప్స్ పెట్టి మూడు చక్రాల బండ్లు, చేతుల క్రింద వాడే క్రచెస్ సరఫరా చేస్తే బాగుంటుంది. లక్షమందికి పెన్షన్స్ యిస్తున్నట్లుగా చెబుతున్నారు. ఇంకా యివ్వవలసిన వారు వున్నందున , వారికి యివ్వడానికి చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్): వికలాంగులు సమాజంలో చాలా నిరాదరణకు గురి అవుతున్న సెక్షన్. వారు పని చేసుకుందామన్నా సరియగు పరిస్థితులు లేక యిబ్బంది కలుగుతోంది. గతంలో వీరికొరకు ప్రత్యేకమైన క్యాంప్స్ నిర్వహించడం, గ్రామాల వారీగా ఐడెంటిఫై చేయడం జరిగేది. వీటికి సంబంధించి రికార్డ్స్ కూడా వున్నాయి. ఇంకా వారికి అవసరాలు వున్నాయి. అందువల్ల వీరికొరకు ఎక్స్‌ట్రా బడ్జెట్ కేటాయించవలసిన అవసరం వుంది. దురదృష్టవశాత్తు వెల్ఫేర్‌కు సంబంధించి ఈ ప్రభుత్వం నెగ్లెక్ట్ చేస్తూ , కేటాయింపులు తగ్గిస్తున్నారు. దీనిపైన ప్రత్యేకంగా క్యాంప్‌లు ఏర్పాటు చేయించి , ఇంతకుమునుపు తీసుకున్న స్పెషల్ డ్రైవ్‌ను కంటిన్యూ చేసే ప్రోగ్రామ్ ఏదయినా వుందా?

శ్రీ పి. శశిధర్ రెడ్డి(మెదక్): వికలాంగులకు సంబంధించి గ్రామాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని సంక్షేమ పథకాలను కూడా 3 నుండి 5 శాతానికి పెంచే ఆలోచన వుందా? ట్రైసైకిల్స్ మాత్రమే కాదు, జాబ్స్ విషయంలో, స్కూల్స్, కాలేజెస్‌లో సీట్స్ విషయంలో కూడా యిప్పుడిస్తున్న మూడు శాతం నుండి ఐదు శాతానికి పెంచే ఆలోచన వుందా?
ఉ.9.00

శ్రీ ఎస్. రామలింగారెడ్డి (దొమ్మాట): అధ్యక్షా, వికలాంగుల సంక్షేమానికి సంబంధించి, వాస్తవంగా ఇప్పుడు ఇచ్చే పింఛన్లు, ట్రై సైకిల్సు స్వల్పంగా ఇస్తున్నారు. ఉద్యోగాలలో 50 శాతానికి పైగా బోగస్ సర్టిఫికెట్సుతో ఉన్నారు. కొంతమంది ఆర్థోపెడిక్ డాక్టర్సు ద్వారా నకిలీ సర్టిఫికెట్సు పొంది ఉద్యోగాలు చేస్తున్నారు. వికలాంగులకు ఇచ్చే సంక్షేమ నిధుల నుంచి రాయితీలు కూడా వాళ్లకు ఇస్తున్నారు. కాబట్టి వీటి మీద థరో ఎంక్వయిరీ చేయించి బోగస్ సర్టిఫికెట్సును తొలగించాలి.

శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, నేను ఇంతకు ముందు చెప్పాను. ఈ సంవత్సరం లక్ష పెన్షన్సు ఇచ్చాము. వాటిని పంపిణీ చేస్తున్నాము. ట్రై సెకిల్సు విషయంలో ఎంతమంది ఉన్నారో గుర్తించి, క్యాంపును నిర్వహించి ఇవ్వమన్నారు. ఆ కార్యక్రమం తప్పక చేస్తాము. అలాగే రిజర్వేషన్సు 3 శాతం నుంచి 5 శాతం పెంచుతారా అని అడిగేరు. ఇప్పుడు కేంద్రంలోను, ఇక్కడా కూడా 3 శాతమే ఉంది. అయినా వారు కోరినట్లు పరిశీలిస్తాము. అలాగే కాలేజీలలో కూడా పెంచాలని అన్నారు. ఇప్పుడు 3 శాతం ఉంది. దానిని కూడా పరిశీలిస్తాము. బోగస్ సర్టిఫికెట్సు గురించి స్పెసిఫిక్‌గా రాసి పంపిస్తే పరిశీలిస్తాము.

## కృత్రిమ గర్భధారణ

ప్రశ్న నెం. 22(1049)

శ్రీ కె. నాగేష్ (ఆలేర్) – గౌరవనీయులైన పశు సంవర్థన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

ఎ. పశువుల కృత్రిమ గర్భోత్పత్తి ఛార్జీలు అసాధారణంగా పెరిగిన విషయం వాస్తవమేనా?
బి. అయితే, అందుకు గల కారణాలు ఏమిటి?
సి. ఎం.ఎసి. సొసైటీలను సమాఖ్యా ఏకీకృతం చేసే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?
డి. అయితే, దానిని ఎప్పటిలోగా అమలు చేయడం జరుగుతుంది?

**పశు సంవర్థన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ జి. సూర్యారావు ) :**

ఎ. లేదండీ.

బి.  రైతుల యొక్క పొలాలలో గాని, ఇంటి వద్ద గాని వెళ్లి ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ ప్రక్రియ ద్వారా చేస్తున్నపుడు సుమారు రూ.35 వసూలు చేస్తున్నారు.  దీనిలో రూ.20 ప్రభుత్వానికి, రూ.15 అక్కడ ఉండే సిబ్బంది తీసుకునే ప్రొవిజన్ ఉంది.  అదే విధంగా రైతులు ప్రభుత్వ ఆసుపత్రికి పశువులను తీసుకువస్తే అక్కడ కేవలం రూ.20 మాత్రమే తీసుకుని ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ చేస్తున్న పరిస్థితి ఉంది.

సి.  అవునండీ.

డి.  ఆ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ కె. నాగేష్ :  అధ్యక్షా, మంత్రి గారు ఒకసారి 'నో' అన్నారు, తర్వాత 'ఎస్' అన్నారు.  నేను అనుకునేది, పండిట్ జవహర్లాల్ నెహ్రూ అన్నారు తూర్పు గోదావరి జిల్లా అందులో కోనసీమ వాళ్లు చాలాతెలివైన రాజకీయ చతురత కలిగిన వారు అని. మన ప్రభుత్వం ఛార్జీలు పెంచలేదని చెప్పి ఉంటే నేను సంతోషించి ఉండేవాడిని.  గత ప్రభుత్వం పెంచింది, ఈ ప్రభుత్వంలో మేము పాడి పరిశ్రమకు అన్యాయం చేయలేదని చెబితే సంతోషించి ఉండేవాడిని.  మన  భారతీయ సంస్కృతి  జీవన విధానంలో పాడిపంటలు మన జీవన విధానం అయింది.  ఇప్పుడున్న ప్రైవెటైజేషను, గ్లోబలైజేషను, లిబరలైజేషను విధానంలో పాలను ఒక పరిశ్రమగా గుర్తించి ఎక్స్‌పోర్టు చేయడానికి మనం చేస్తున్నాము.  పశువులు  కేవలం వ్యవసాయం కోసమే కాదు.  ఎందుకంటే భారతదేశంలో అత్యధికంగా ముఖ్యంగా మా ప్రాంతంలో డెయిరీకి మక్కా అంటే  భువనగిరి అంటారు.  ఇక్కడ ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ చేసే ఆవశ్యకత ఉంది. ఎందుకంటే మనకు డైట్‌లో ఇప్పుడు 10 గ్రాములు ప్రభుత్వం ఇస్తున్నది.  దానిని 20 గ్రాములకు పెంచాలని ఇండియన్ గవర్నమెంట్ విజన్ డాక్యుమెంటులో ఇచ్చారు.  20 గ్రాములు పెంచాలంటే 3 రెట్లు పాల ఉత్పత్తి పెంచాల్సిన  ఆవశ్యకత ఉంది.  ఇప్పుడు మనకు ఉన్న దేశవాళీ పశువులను పెంచలేకపోతున్నారు.  ఆర్టిఫిషియల్ బ్రీడింగ్ చేయాల్సిన అవసరం ఉంది. బ్రీడింగ్ చేసి, బయోటెక్నాలజీని ఎంబ్రియో ట్రాన్స్‌ఫర్ టెక్నాలజీ ద్వారా పెంచాల్సిన అవసరం ఉంది. పెంచాలంటే కంపల్సరీగా ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్‌కి పోవాల్సిన అవసరం ఉంది.  ఇప్పటి వరకూ చేపట్టిన కార్యక్రమాల ద్వారా యానిమల్ పాపులేషన్ 10 శాతం కూడా కవర్ కాలేదు.  90 శాతం యానిమల్స్ హైబ్రీడ్ ప్రొడక్షన్ చేయాల్సిన అవసరం ఉంది. ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్‌కి  రూ.150 ఖర్చు అవుతుంది. ఈ రూ.150లో రూ.110 సహకార సంఘాల యూనియన్లు భరిస్తున్నాయి.  ప్రభుత్వం భరించేది రూ.40.  దీనిలో రూ.20 సబ్సిడీ ఇచ్చి మిగతా రూ.20 తీసుకుంటున్నారు.  గవర్నమెంటు డిస్పెన్సరీకి వెడితే రూ.20 తీసుకుని ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ చేస్తే, మళ్లీ ప్రెగ్నెన్సీ ఫెయిల్ అయితే మళ్లీ రూ.20 కట్టాలి.  మన వద్ద ఎడ్యుకేటెడ్ లేరు.  70 శాతం రూరల్ పీపుల్ ఉన్నారు.  ల్యాండ్‌లెస్ మార్జినల్ ఫార్మర్స్ ఉన్నారు. దీనిలో 70 శాతం లేడీస్ ఇన్‌వాల్వు అయ్యారు.  కాబట్టి వీటిని పెంచడానికి ఖచ్చితంగా పల్సు పోలియోకి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్సు సపోర్టు తీసుకుని ఏ విధంగా ఫ్రీగా ఇస్తున్నారో అదే విధంగా దీనికి కూడా తీసుకోవలసిన అవసరం ఉంది. ఇది కేవలం మన రాష్ట్రానికే కాదు, యావద్భారత దేశానికి చెందిన అంశం.  అందువల్ల రిక్వెస్టు చేస్తున్నాను.

మాక్ సొసైటీల గురించి, గత ప్రభుత్వంలో ఈ ఫెడరేషన్ ప్రైవెటైజేషన్ చేయడం కోసం ప్రైవేట్ డెయిరీ వాళ్లకి 50 శాతం కరెంటు, ఫీడ్ విషయంలో, మిగతా అన్నింటిలో రాయితీ ఇచ్చి, ఇప్పుడు సేల్సుటాక్సు 4 శాతం పెంచి, 10 సంవత్సరాల రాయితీ తీసుకుని, పాడి పరిశ్రమ కుంటుపడటానికి కారకులయ్యారు.  మాక్సు సొసైటీలను రద్దు చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ జి. సూర్యారావు  : గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈనాడు పశు సంపద మీద యావత్ ఆంధ్ర రాష్ట్రం ఆధారపడి ఉన్నారు. దానిని గురించి ప్రభుత్వం ప్రత్యేకమైన అంశంగా ఈ పశు సంపద ప్రాధాన్యత గుర్తించి ఈ నాడు రాష్ట్రంలో ఇంచుమించు 4 సెంటర్సు విశాఖపట్నం, కరీంనగరు, నంద్యాల, బనవాసి లలో సుమారు సంవత్సరానికి రూ.40 లక్షల సెమన్ డోసులు తయారు

చేస్తున్నాము. ఈ ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ ద్వారా సుమారు సంవత్సరానికి 15 నుంచి 20 లక్షల పశువుల ఉత్పత్తి చేస్తున్నాము. ప్రభుత్వం కమిట్‌మెంటుతో ఈ వ్యవస్థను మెరుగు చేయాలని ఆలోచనలో ఉంది.

మాక్స్‌లో సమాఖ్య ద్వారా చేస్తున్నారా అని అడిగేరు, ఈనాడు మాక్స్ 95 కింద సుమారు మా డెయిరీ గాని, ఆంధ్రరాష్ట్రంలో కోఆపరేటివ్ సిస్టమ్సులో సొసైటీలు గాని, స్కూల్సు గాని 95 యాక్టు కింద ఉన్నాయి. దీనిలో డెయిరీ డెవలప్‌మెంటు విషయంలో మాక్ సొసైటీలు అన్నీ కూడా ప్రభుత్వానివే. ప్రైవేటు యాజమాన్యంలో ఉన్నవి మాతో ఒక అండర్‌స్టాండింగ్‌కు వచ్చి, ప్రభుత్వ ఆలోచనలతో తగినట్లు వ్యాపారం చేస్తామని, సహకరించమంటే, ఆలోచించి ఆ సొసైటీలకు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ప్రభుత్వపరంగా కూడా క్రియేట్ చేస్తాము.

డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ (వేపంజేరి): అధ్యక్షా, మంత్రి గారు కృత్రిమ గర్భోత్పత్తి చార్జీలను అసాధారణంగా పెంచారా అంటే లేదని చెప్పినట్లుంది. కాని సాధారణంగా పెంచినట్లు అర్థమవుతోంది. ఇక్కడ ఒక విషయం చెప్పాలి. రాజు గారూ, ఏడు చేపల కథ గుర్తుకు వస్తోంది. చేపా చేపా ఎందుకు ఎండలేదూ అంటే గడ్డిమోపు అడ్డం వచ్చిందని, ఆవు గడ్డి మేయ లేదని కథ చెప్పినట్లు రవాణా ఛార్జీలను భరించడానికి అవి ఎక్కువ ఉన్నందువల్ల కృత్రిమ గర్భోత్పత్తి ఛార్జీలను పెంచడం అయిందని ప్రభుత్వం ఒప్పుకున్నారు. దేశ సౌభాగ్యం గ్రామాల మీద ఆధారపడి ఉందన్నారు. గ్రామాల సౌభాగ్యం బాగుండాలంటే పశు సంపద బాగుండాలి. ఆ పశు సంపదకు సంబంధించిన పశువులను ఉత్పత్తి చేయాలంటే ఆర్టిఫిషియల్ ఇన్సెమినేషన్ జరగాలి.
ఉ. 9.10

అటువంటప్పుడు రు.10 నుండి రు.20 లు ప్రభుత్వ వైద్యశాలల నుండి తీసుకుంటామని అన్నారు . గోపాల మిత్ర పథకం పెట్టి వారికి ఉపాధి కల్పించుతూ రు 35 నుండి రు 50 తీసుకుంటామని అన్నారు కానీ అది వాస్తవం కాదు . నిర్ణయించిన మాట వాస్తవం కావచ్చు గానీ గ్రామాలలో రు 100 నుండి రు 150 వసూలు చేస్తున్నారు . ఇటీవల గాలికుంటు వ్యాధి టీకాల సందర్భంగా వారోత్సవాలు పైలెట్ ప్రాజెక్టు క్రింద జరిగాయి . అప్పుడు రైతులను స్వయంగా విచారించితే రు 100 నుండి రు 150 వసూలు చేసి ఒకసారి వేస్తున్నారు . ఫెయిల్యూర్ అయితే మళ్లీ రు 100 నుండి రు 150 కట్టవలసి వస్తున్నది అని తెలిసింది . ఒకసారి ప్రభుత్వం నిర్ణయించిన రేటు ప్రకారం చార్జి తీసుకున్న తరువాత ఫెయిల్ అయితే ఉచితంగా వేసేట్లుగా నిర్ణయం తీసుకోవాలి రైతులు మాకు అభ్యర్థన ఇచ్చారు . అది పరిశీలించి ఒకసారి ఇంజక్షన్ వేసిన తరువాత సక్సెస్ అయ్యే వరకు చార్జి తీసుకోకుండా వేయాలని ప్రభుత్వాన్ని తమద్వారా కోరుతున్నాను . మాక్స్ సొసైటీలను ఏకీకృతం చేస్తున్నామని చెబుతున్నారు . దీనివలన ప్రయోజనాలు చెప్పాలి . రాష్ట్రంలో పరిస్థితి ఎలాగున్నా చిత్తూరు జిల్లాలో పాడిపరిశ్రమ మూలపడి పోయింది . దీనిని తెరిచేదానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ? ఎప్పటిలోగా తెరుస్తారని మీద్వారా ప్రభుత్వాన్ని అడుగుతున్నాను .

శ్రీ జి సూర్యరావు : అధ్యక్షా, కేవలం ఒక్క సెమన్ డోస్‌కు రు 20, రు 25 వరకు ప్రభుత్వానికి ఖర్చవుతుంది . ప్రభుత్వం రు 20 లకు వీర్యాన్ని తమ పశు సంపద అభివృద్ధి చేసుకోవాలనే రైతులకు ఇవ్వడం జరుగుతోంది . డాక్టర్లు గ్రామాలకు వెళ్లేప్పుడు సైకిలు, స్కూటరు లేకపోతే బస్సుమీద వెళ్లాలి కాబట్టి చార్జీల నిమిత్తం రు 15 లు తీసుకునే అవకాశం అధికారులకు కల్పించారు . గోపాలమిత్ర వాలంటరీ ఆర్గనైజేషన్, వారు సేవాభావంతో పనిచేస్తున్నవారు . కేవలం ప్రభుత్వం వసూలుచేసే రు 20 తప్ప అతని మనుగడ కోసం స్వయం ఉపాధికోసం రు 30 లు వసూలు చేసుకునే అవకాశం అతనికి ఇవ్వడం జరిగింది . రు 25 సెమన్‌డోస్ తయారు చేయడానికి ఖర్చవుతుంది . దానిని మాత్రమే రైతుల నుండి వసూలు చేస్తున్నాము . ఇందులో బలవంతంగా తీసుకోవలసిన అవసరం లేదు . మ్యాక్స్ ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్న సొసైటీ .

ప్రైవేటు యాజమాన్యం మ్యాక్స్ సొసైటీ మా మిల్క్ డైరీలో లేదు . ప్రభుత్వ మెషినరీ వాడుకుంటున్నారు . ప్రభుత్వం ప్రొక్యూర్ చేస్తున్న మిల్క్ ద్వారా మ్యాక్స్ సొసైటీ రన్నింగ్‌లో వుంది తప్ప ప్రైవేటుతో టై అప్ చేసుకోలేదు . గవర్నమెంట్ యాజమాన్యంలో ఉన్న మ్యాక్స్ సొసైటీలను పకడ్‌బందీ చేయడానికి మొన్ననే ముఖ్యమంత్రిగారు సబ్ కమిటీ ఏర్పాటుచేశారని మీద్వారా మనవిచేస్తున్నాను . రాబోయే రోజులలో పశు సంపద ఉత్పత్తి, ఆరోగ్య పరిరక్షణ విషయంలో ప్రభుత్వం కొన్ని ప్రత్యేకమైన చర్యలు తీసుకుంది . తద్వారా ప్రతి రైతును ఆదుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని మనవిచేస్తున్నాను .

## స్కిమ్స్ కోసం జరిగిన కంప్యూటర్ల కొనుగోలులో అవకతవకలు

ప్రశ్న నెం . 23 (1630 )

Sri P.Janardhana Reddy(Khairathabad), Sri T.Jeevan Reddy (Jagityala) and Sri K.Rambhupal Reddy (Panyam) - Will the Chief Minister be pleased to state

a) The number of computers, printers, scanners purchased by the previous Government on the name of Secretariat Knowledge Information and Management Service (SKIMS);
b) Whether it is a fact that on the name of repairs to the computers, the officials have shifted them out of Secretariat and as such there is no account for the procured computers;
c) Whether it is also a fact that the Government has spent Rs.2.00 crores in the name of training to the officials; and
d) If so, the action taken by the Government in this regard?

**MINISTER FOR MAJOR IRRIGATION, ON BEHALF OF HON'BLE CHIEF MINISTER (SRI PONNALA LAXMAIAH):**

a) 2119 Nos. of PIII/PIV Systems, 595 Nos. of Printers and 90 Nos. Scanners were purchased at a cost of Rs.1244.64 lakhs for using CaringGov application within Secretariat.
b) No Sir. Approximately, 100 Nos. of Systems have been taken out of the Secretariat by Senior officers for their Camp office usage and not in the name of repairs, since the CaringGov applications are loaded in few systems and the remaining are using ISDN connections for Internet usage. There is a proper accounting at each department as well as stock registers are maintained centrally by the IT&C department.
c) No Sir, only an amount of Rs.76.25 lakhs was spent for training for officials.
d) All the systems are under the charge of various departments and whenever any official is transferred from the department, these computers and peripherals are returned to the department accordingly by the officials.

శ్రీ పి జనార్ధన రెడ్డి : అధ్యక్షా, సెక్రటేరియట్‌లో ఆన్‌లైన్ ఫైల్ సిస్టం చేయాలని సెక్షన్ ఆఫీసర్ నుండి ముఖ్యమంత్రిగారికి వరకు కాగితంతో పనిలేకుండా ఎలక్ట్రానిక్ సిస్టం ద్వారా ఫైల్స్ నడిపించాలని ఈ స్కీము గత ప్రభుత్వం ప్రవేశపెట్టారు . దీనిని స్క్రిమ్‌గా పేర్కొనడం జరిగింది . మంత్రిగారు రు 12 కోట్ల 44 లక్షల కంప్యూటర్స్, ప్రింటర్స్, స్కానర్స్ కొనడం జరిగిందని అన్నారు . కానీ రు 50 కోట్లు అని మా దృష్టికి వచ్చింది . దీంట్లో చాలా అవకతవకలు ఉన్నాయి . ప్రస్తుతం ఈ సిస్టంల ద్వారా ఎంటర్‌టైన్‌మెంట్ కొరకు గేమ్స్ ఆడడం జరుగుతోంది . ప్రభుత్వం దేని కొరకు ఈ విధానం ప్రారంభించారో అది అమలులోకి వచ్చిందా ? రాలేదా ? తెలియజేయాలని కోరుతున్నాను . ఫైల్ సిస్టం సెక్షన్ ఆఫీసర్ నుండి సిఎం వరకు ఆన్‌లైన్ పరిష్కరించాలని , కాగితాలు వాడకుండా ఎలక్ట్రానిక్ సిస్టం వాడాలని చేసిన ఈ పథకం అమలులోకి వచ్చిందా ? లేనప్పుడు క్యాంప్ ఆఫీసు అంటే ఏమిటి ? ఇండ్లలో సిస్టం పెట్టుకోవడమా ? ప్రభుత్వధనం వృధాచేసి తమకు కావలసిన కంపెనీల దగ్గర ఇవి కొనుగోలు చేయడం జరిగింది . ఈ లావాదేవీలలో చాలా ముడుపులు అందాయని మనవిచేస్తున్నాను . ట్రైనింగ్ ఇవ్వడానికి సాఫ్ట్‌వేర్ అధికారులు వచ్చి, ఇప్పుడు కూడా ఎలక్షన్స్ అయిన తరువాత పని లేకున్నా

కూడా అధికారులు అక్కడ వున్న మాట వాస్తవమా ? ట్రైనింగ్ ఇవ్వనప్పటికీ బయటి ఆఫీసులకు జీతాలు ఇవ్వడం వాస్తవమా ? ఎంత ఇస్తున్నారు ? ఎంత ఖర్చవుతున్నది ? దీనిమీద చాలా పెద్ద అవకతవకలు ఉన్నాయి . దీనిపై మంత్రిగారు జవాబు చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ పి లక్ష్మయ్య : అధ్యక్షా, ఈ స్కీమ్ సిస్టం 1 నవంబరు, 2002 లో లాంచ్ చేయబడింది . గతంలో నిర్ణయించిన మేరకు ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయడం జరిగింది . ఇందులో జూన్, 2002 లో 750 హెచ్‌సిఎల్‌పి మెషీన్లు రు 3 కోట్ల 78 లక్షల 98 వేలు, ఐ బిఎం నవంబరు 2002 లో 700 మెషీన్లు రు . 309 కోట్లతో , విప్రో నుండి డిసెంబరు , 2003 లో రు 29 లక్షల 33 వేలకు 104 పి ఐవిలు, ఏసర్ మెషీన్లు జనవరి, 2002 లో 15, కంప్యాక్ట్ మెషీన్లు 8, ఏసర్ వెరిటర్ మెషీన్లు 7, ఏసర్ మెషీన్లు ఫిబ్రవరి 2004 లో 35, హెచ్‌పి మెషీన్లు ఆగష్టు 2001లో 500 మొత్తం ఈ రకంగా కంప్యూటర్స్ తీసుకున్నారు . ప్రింటర్లు ఆగష్టు 2001 నుండి నవంబరు 2002 వరకు, స్కానర్లు ఈ రెండు కలిపి రు 12 కోట్ల 44 లక్షలు వున్నాయి . ఇప్పటివరకు స్విచెస్, నెట్‌వర్కింగ్, సర్వర్స్, యుపిఎస్, ఫైర్‌వాల్స్ మార్చి, 2004 వరకు అదనంగా రు 5 కోట్ల 44 లక్షలు వీటిమీద ఖర్చు చేయడం జరిగింది . ఇప్పటివరకు సుమారు సెన్సిటైజేషన్ చేయబడినవి 1 లక్ష 9 వేల 257 ఫైల్ కాగా అక్టోబరు 2002 నుండి ఇప్పటివరకు అంటే అక్టోబరు 2004 వరకు సుమారు 4,805 ఫైల్స్ ప్రాసెస్ చేయబడ్డాయి .
ఉ.9.20

Number of currents for this month 12,912; number of transactions for the month are 22,496 and the total loggings per month almost is 16,132. ఇవన్నీ కూడా త్వరితగతిన ఫైల్స్ క్లియర్ చేయడానికి కంప్యూటరైజేషన్ ఉపయోగపడుతుంది. వివిధ స్టేజెస్‌లో ట్రైనింగ్ కూడా ఇవ్వబడుతుంది. ఈ ట్రైనింగ్‌కు సంబంధించి సుమారు రు.76,25,382 ఖర్చు అయింది. ఇందులో ట్రైనింగ్ ఛార్జెస్, డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్స్ ట్రైనింగ్, సెక్రటేరియట్ ఎంప్లాయీస్ ట్రైనింగ్, రిఫ్రెషర్ వర్క్‌షాప్స్ – ఈ విధంగా ట్రైనింగ్ ఇవ్వబడింది. ట్రైనింగ్ ఇవ్వబడిన దాంట్లో, డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థకు రు.44 లక్షలు, ఐ.బి.ఎం. లిమిటెడ్‌కు రు.13 లక్షలు, ఎస్.టి.జి. లిమిటెడ్‌కు రు.2.07 లక్షలు, ఫిన్‌లైన్ లిమిటెడ్‌కు రు.1.34 లక్షలు, ఎన్.ఐ.ఐ.టి. అండ్ ఆప్‌టెక్ సంస్థకు రు.10.82 లక్షలు, సి.ఎం.సి. సంస్థకు 3 లక్షలు, ట్రైనింగ్ అలవెన్సెస్ క్రింద రు.66 లక్షలు, మొత్తం రు.76 లక్షలు మాత్రమే ఖర్చు చేయబడింది.

శ్రీ పి.జనార్ధన రెడ్డి : అధ్యక్షా, 'స్కిమ్స్' సిస్టమ్ క్రింద కంప్యూటర్లే కాకుండా, వీడియో కాన్ఫరెన్స్‌కు చాలా మెషినరీని గత ప్రభుత్వంలో కొనడం జరిగింది. వీడియో కాన్ఫరెన్స్‌కు ఎంత ఖర్చయింది ? 'స్కిమ్స్' పథకం క్రింద ఆన్‌లైన్ సదుపాయం కోసం కొన్న కంప్యూటర్లను 2002లో ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. ఫైల్స్‌ను కాగితాల మీద కాకుండా ఎలక్ట్రానిక్ సిస్టమ్ ద్వారా క్లియర్ చేయడానికి ఈ పద్ధతిని ప్రవేశపెట్టారు. అయితే దీనిని 2002లో ప్రవేశపెడితే సెక్రటేరియట్‌లో కొన్ని కోట్ల ఫైల్స్ వుండగా 4000 ఫైల్స్ మాత్రమే పరిష్కారమయ్యాయని మంత్రిగారు చెబుతున్నారు. కొన్ని కంపెనీలకు వీటిని ధారాదత్తం చేయాలనే ఉద్దేశ్యంతో, వారి దగ్గర ముడుపులు తీసుకుని కొన్నారా ?

అధికారుల క్యాంప్ ఆఫీసెస్‌లో కొన్ని వున్నాయని అంటున్నారు. ఆన్‌లైన్ సిస్టమ్ అమలే కాలేదు, అటువంటప్పుడు ఎందుకు కంప్యూటర్లు అధికారుల క్యాంప్ ఆఫీసెస్‌లో వుండాలి ? వారు వారి ఇళ్లల్లో వాడుకొంటున్నారా, ఎక్కడ వున్నాయి వారి క్యాంప్ ఆఫీసులు ? మరమ్మతుల కోసం వాటిని బయటకు తీసుకెళ్లగా, అవి మళ్లీ సెక్రటేరియట్ లోపలికి రాలేదు. వాటిని అమ్ముకోవడం జరిగింది. కంప్యూటర్లు అన్నీ దుమ్ముకొట్టుకు పోయి వున్నాయి. మీరు ఒకసారి సెక్రటేరియట్‌కు వెళితే

అర్థమవుతుంది. దీంట్లో చాలా అవకతవకలు వున్నాయి. గత ప్రభుత్వంలో కోట్లాది రూపాయల మేరకు ముడుపులు ముట్టాయి. ఒక హౌజ్ కమిటీని వేయాలని మీ ద్వారా నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ పి.లక్ష్మయ్య : ఇప్పటి వరకూ సెక్రటేరియట్ ఫైల్స్‌లో 30 నుంచి 35 శాతం మేరకు కంప్యూటరైజేషన్ ద్వారా క్లియర్ అవుతున్నాయి. అందువల్ల వాటిని ఇంకా విస్తృతంగా వాడుకోవలసిన అవసరం వుంది. దీనికి కావలసిన ట్రైనింగ్ కొత్త వారికి ఇవ్వబడుతుంది. కాని వారు పేర్కొంటున్నట్లుగా ఇక్కడైతే ఎటువంటి ఆధారాలూ లేవు. నా దగ్గర వున్న ఇన్‌ఫర్మేషన్ ప్రకారం వేరియస్ సందర్భాలలో కొన్న ఎక్విప్‌మెంట్‌కు రు.12.44 కోట్లు, ట్రైనింగ్ కొరకై దాదాపు రు.6 కోట్లు పై చిలుకు డా. మర్రి చెన్నారెడ్డి సంస్థ వారికి ఇవ్వడం జరిగింది, వివిధ విషయాల మీద రు.5 కోట్ల మేరకు ఖర్చయింది. దీనిని విస్తృత ప్రాతిపదిక మీద చేపట్టే విషయం ప్రభుత్వ ఆలోచనలో వుంది.

శ్రీ పి.జనార్ధన రెడ్డి : అధ్యక్షా, ఈ 'స్కిమ్స్' పథకం అమలు కాలేదు. మంత్రిగారి సమాధానంలో ఒకసారి 4000 ఫైల్స్ అంటారు, ఇంకొకసారి 30,000 ఫైల్స్ అంటారు. కంప్యూటర్లన్నీ దుమ్ము కొట్టుకొని పోయి వున్నాయి. గత ప్రభుత్వంలో, వారికి కావలసిన వారి దగ్గర కొనాలనే ఉద్దేశ్యంతోనే కంప్యూటర్లను కొనడం జరిగింది. వీటిని 2002 సంవత్సరంలో ఇంట్రడ్యూస్ చేస్తే, 2004వ సంవత్సరం వరకూ ఎందుకు అమలు చేయలేదు ? ముంబయి నుంచి, బెంగుళూరు నుంచి వాటిని కొనడం జరిగింది. ఈ వ్యవహారంలో కొన్ని కోట్ల రూపాయలు చేతులు మారాయి. ఇప్పటికీ కొంత మంది ఆఫీసర్స్ మన వారికి ట్రైనింగ్ ఇవ్వాలని వచ్చి జీతాలు తీసుకుంటున్నారు. మన ప్రభుత్వం ఇప్పటికీ డబ్బులు ఇవ్వడం జరుగుతోంది. మంత్రిగారు వారికి తెలియదని అంటున్నారు. ఆఫీసర్స్ ఇచ్చిన రిప్లయ్‌నే వారు చదివారు. నా దగ్గర ప్రూఫ్ వుంది, నేను నిరూపించగలుగుతాను. దీని మీద హౌజ్ కమిటీని వేయాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ కె.రాంభూపాల్ రెడ్డి : అధ్యక్షా, కేరింగ్ గవ్ అంటే ఏమిటి? ఒక్కొక్క కంప్యూటర్‌ను ఎంత రేటుతో కొన్నారు ? స్కానర్లు, ప్రింటర్లు ఎంత రేటుకు కొన్నారు, సాఫ్ట్‌వేర్‌ను ఏ కంపెనీ నుంచి కొన్నారు, అధికారుల క్యాంప్ ఆఫీసుకు తీసుకువెళ్లినవి ఎన్ని కంప్యూటర్లు వున్నాయి అనేవి చెప్పాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి.లక్ష్మయ్య : అధ్యక్షా, ఏ ఏ కంపెనీల నుంచి ఎప్పుడెప్పుడు, ఏ ఏ తేదీలలో తీసుకొచ్చారో నేను ఇంతకు ముందే చదివాను. ఎ.పి.టి.ఎస్. ప్రొక్యూర్‌మెంట్ ప్రొసీజర్స్ అన్నిటినీ, ఈ కంప్యూటర్స్ కొనుగోళ్ల విషయంలో పాటించడం జరిగింది, అన్ని నియమ నిబంధనలనూ పాటించడం జరిగింది.

జూన్ 2002లో 750 హెచ్.సి.ఎల్. పి.ఐ.వి. మెషిన్లు, కంప్యూటర్లను 3.78 కోట్లతో తీసుకున్నారు. ఐ.బి.ఎం. పి.ఐ.వి. మెషిన్లు నవంబరు 2002లో 700 కంప్యూటర్లు, రు.3.9 కోట్లతో తీసుకున్నారు. విప్రో సంస్థ నుంచి డిసెంబర్ 2003లో 104 మెషిన్లు రు.29 లక్షలతో తీసుకున్నారు. మిగతా మెషిన్లు వివిధ తేదీలతో జనవరి 2002, జనవరి 2003, ఫిబ్రవరి 04, ఆగస్ట్ 2001లో తీసుకున్నారు.

ప్రింటర్స్ మాత్రం ఆగస్ట్ 2001లో 200 తీసుకున్నారు. జనవరి 2002లో 12, మార్చి 2002లో 100, మార్చి 2002లో మరొక 50, మార్చి 2002లో మేక్ డి.జె.. ప్రింటర్లు 100 – ఈ విధంగా మొత్తం రు.12.44 కోట్లతో తీసుకున్నారు. పద్ధతులను అనుసరించే తీసుకోవడం జరిగింది. మీకు ఇండివిడ్యువల్ కాస్ట్ కావాలంటే, దీనిని డివైడ్ చేస్తే వస్తుంది. 378 లక్షలను 750 తో డివైడ్ చేస్తే మీకు ఒక్కొక్క మెషిన్ కాస్ట్ క్లియర్‌గా తెలిసిపోతుంది.

ప్రాసెసింగ్ విషయానికి సంబంధించి అక్టోబర్ 2002 నుంచి ఒక్కొక్క మంత్‌లో ప్రాసెస్ చేసిన ఫైల్స్‌ను చూస్తే, అక్టోబర్ 2002లో 1390, నవంబర్‌లో 2641, డిసెంబర్‌లో 1888, జనవరి 2003లో 2736, ఫిబ్రవరిలో 2510, మార్చిలో 3042, ఏప్రిల్‌లో 2725, మేలో 4483, జూన్‌లో 1767, జూలైలో 7004 – ఈ విధంగా డిసెంబర్ 2003లో 5126, జనవరి నుంచి చూస్తే, కొంచం ఇంక్రీజ్ అయ్యాయి. జనవరి 2004లో 5238, ఫిబ్రవరిలో 5019, మార్చిలో 4097, ఏప్రిల్‌లో 2807, మే లో 2428, జూన్‌లో 2205 ఫైల్స్ ప్రాసెస్ చేయబడ్డాయి. మళ్లీ జూలై నుంచి పుంజుకుంది. జూలైలో 5557, ఆగస్టలో 5265, సెప్టెంబర్‌లో 6758, ఏప్రిల్‌లో 4505, నవంబర్‌లో 4595 – ఈ విధంగా ఫైల్స్ ప్రాసెస్ అయ్యాయి.

SRI K. RAMULU (Metpalli): The Hon'ble Member's demand is for appointment of a House Committee. Whether you are appointing a House Committee or not, you tell us.

SRI P. LAXMAIAH: I do not see any reason to appoint a House Committee.

SRI K. RAMULU: The Hon'ble Member has made a specific demand.

MR.SPEAKER: You have asked for a House Committee. హౌజ్ కమిటీ అక్కరలేదని మంత్రిగారు చెబుతున్నారు కదా.

శ్రీ పి.జనార్ధన రెడ్డి : అధ్యక్షా, కొన్ని కంప్యూటర్లు కాని, ప్రింటర్లు కాని, స్కానర్లు కాని, పనికి రానివి, పని చేయనివి కొనడం జరిగింది. కొన్నయితే మూలన పడి వున్నాయి. మంత్రిగారి సమాధానంలో ఒక నెలలో పుంజుకుందని, ఒక నెలలో పుంజుకోలేదని అంటున్నారు. వర్క్ చేసే వారు ఏ విధంగా చేయాలో ఆ విధంగా, అదే స్పీడ్‌లో చేస్తారు. ఇంక పుంజుకోవడమేమిటండీ పుంజుకోవడం ? ఆ మాటలోనే అర్థమవుతోంది, కంప్యూటర్లు పనిచేయడం లేదని. అటువంటప్పుడు హౌజ్ కమిటీని వేయండి. శాసన సభ్యులకు అందరికీ కంప్యూటర్లు ఇచ్చారు. అందులోనూ అవకతవకలు జరిగాయి. తీసుకొచ్చిన రెండో రోజునే పాడైపోయాయి. కంప్యూటర్ల కంపెనీలకు కోట్లాది రూపాయలను ఇచ్చి వారి నుంచి ముడుపులు తీసుకున్నారు. దీని మీద హౌజ్ కమిటీని వేయమని చెప్పండి, మేము ప్రూవ్ చేస్తాము. నేను ఇంత క్లియర్‌కట్‌గా చెబుతున్నా మంత్రిగారు అర్థం చేసుకోవడం లేదు.

శ్రీ పి.లక్ష్మయ్య : అధ్యక్షా, శిక్షణ అన్ని రకాల స్థాయిలలో ఇవ్వడం జరుగుతుంది. దాదాపు 30 మంది మంత్రులకు శిక్షణను ఇవ్వడం జరిగింది. సీనియర్ ఆఫీసర్లు 47 మందికి, జూనియర్ ఆఫీసర్లు 213 మందికి, 2900 మంది సెక్రటేరియట్ సిబ్బందికి ట్రైనింగ్ ఇచ్చారు. ఇప్పటి వరకూ వున్న పరిస్థితులలో 30 నుంచి 35 శాతం మేరకు ఫైల్స్ క్లియర్ అవుతున్నాయి. 100 శాతం మేరకు క్లియర్ చేయడానికి అవసరమైన శిక్షణను ఇవ్వవలసిన అవసరం వుంది, దానిని ప్రోత్సహించవలసిన అవసరం వుంది. ఈ కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించవలసిన అవసరం వుంది.
ఉ.9.30

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: కానీ ఏమయితే కొనుగోలులో అవకతవకలు ఉన్నాయో, వాటికి హౌజ్ కమిటి అనేదానికి నేను ఏకీభవించడం లేదు. ఒక సీనియర్ ఆఫీసర్‌తో ఈ విషయం మీద ఎంక్వయిరీ చేయించమంటే చేయిస్తాను.

MR. SPEAKER: The Government has come forward. మంత్రిగారు చెప్పారు. If there is anything that will be looked into.

శ్రీ పి. జనార్ధనరెడ్డిః అధ్యక్షా, మేము హౌజ్ కమిటి అడిగాము. మా వద్ద ఆధారాలు ఉన్నాయి. డబ్బులు తిన్నారు. కాబట్టి హౌజ్ కమిటి వేయమనండి.

మిస్టర్ స్పీకర్ః మీరు అడిగిన దానికి వారు ఒప్పుకున్నారు. సీనియర్ అధికారితో ఎంక్వయిరీ చేయిస్తామన్నారు. ప్రభుత్వం స్పందించి, సీనియర్ అధికారి చేత ఎంక్వయిరీ చేయిస్తామని అనడం జరిగింది. He has come forward.

మీరు అడిగిన దానికి వారు స్పందించారు...

( అంతరాయం )

శ్రీ యం.ఏ. గఫూర్ః అధ్యక్షా, సీనియర్ అధికారితో వద్దు, అది బయటకు రాదు...

మిస్టర్ స్పీకర్ః వారు అడిగిన దానికి ప్రభుత్వం వారు ఒప్పుకున్నారు. సీనియర్ ఆఫీసర్‌తో ఎంక్వయిరీ చేయిస్తామన్నారు.

( శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి, శ్రీ ఎం.ఏ గఫూర్, శ్రీ పి. జనార్ధనరెడ్డి, శ్రీ పి. శశిధర్‌రెడ్డి తమ తమ స్థానాలలో నిలబడి సీనియర్ అధికారితో అవసరం లేదని అనసాగారు. )

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి (తుంగతుర్తి)ః అధ్యక్షా, అలా కాదు...

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః దామోదర్‌రెడ్డిగారూ మీరు కూర్చోండి................జనార్ధనరెడ్డిగారు అడిగారు. హౌజ్ కమిటి అవసరం లేదని సీనియర్ అధికారితో ఎంక్వయిరీ చేయిస్తామని అన్నారు.

శ్రీ ఎం.ఏ. గఫూర్ః ఇక్కడ అధికార పార్టీకి చెందిన గౌరవ సభ్యులు మా దగ్గర ఆధారాలు ఉన్నాయి, ఏ.పి.టి.ఎస్., నుండిఅని అంటున్నారు. బయట రు.40,000, రు.80,000లవి లక్షలలో ఛార్జ్ చేశారు. చాలా ఎక్కువ మోతాదులో ప్రభుత్వం నుండి డబ్బులు తీసుకుంటున్నారు. సబ్‌స్టాండర్డ్ కంప్యూటర్లు ఇస్తున్నారు. సదరు బిజినెస్‌కి సంబంధించి ఎంక్వయిరీ చేయించమనండి. హౌజ్ కమిటి అవసరం లేదు. ఏ.పి.టి.ఎస్ నుండి కొన్నారో, ఇతరత్రా సంబంధించిన వారి దగ్గర నుండి కొన్నారో, ఆ ఆధారాలు ఉన్నాయి. డబ్బులు తింటున్నారంటే సర్టిఫై చేసినట్లేకదా? కాబట్టి దీనిని విజిలెన్స్ వారికి ఇచ్చి ఎంక్వయిరీ చేయించమనండి.

MR. SPEAKER:The Government said that they would conduct enquiry with a senior officer. You want the enquiry to be conducted by Vigilance. That is your suggestion. Will the Government examine the request of the Member?

శ్రీ పి. శశిధర్ రెడ్డిః ఒక సీనియర్ అధికారిచేత విచారణ చేయిస్తే వాస్తవం రాదు. హౌజ్ కమిటిని వేయమనండి వాస్తవాలు వెలుగులోకి వస్తాయి...

మిస్టర్ స్పీకర్: సీనియర్ అధికారి చేత ఎంక్వయిరీ చేయిస్తామన్నారు. ఎంక్వయిరీ అయిన తరువాత You have got options.

శ్రీ ఎం.ఏ. గఫూర్: ప్రభుత్వం సరిగ్గా స్పందించలేదు.

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్: మీరు చెప్పారు. స్పందించడం జరిగింది. They have reacted positively.

శ్రీ ఆర్. దామోదర్ రెడ్డి: అలా అయితే వాస్తవాలు బయటకు రావు...

మిస్టర్ స్పీకర్: రియాక్టెడ్ పాజిటివ్‌లీ. It is not proper. The Government said that they would conduct enquiry with senior officer.

శ్రీ పి. శశిధర్‌రెడ్డి: సంతృప్తికరంగా సమాధానం లేదు. అలా అయితే వాస్తవాలు వెలుగులోకి రావు...

MR. SPEAKER: They said that enquiry would be conducted with senior officer. Please resume your seat. వారు స్పందించి సీనియర్ అధికారితో ఎంక్వయిరీ చేయిస్తామని అన్నారు. ఇది ఇంపార్టెంట్ కాదనడం లేదు. ప్రభుత్వం రియాక్ట్ అయింది. సీనియర్ అధికారితో ఎంక్వయిరీ చేయిస్తామన్నారు. ఇందులోవన్నీ అప్పుడు బయటకు వస్తాయి.

( అంతరాయం )

శ్రీ పి. శశిధర్‌రెడ్డి: సీనియర్ అధికారిచేత విచారణ చేయిస్తే వాస్తవాలు ఏ మాత్రమూ వెలికి తీయలేము. కాబట్టి హౌజ్ కమిటిని వేయవలసిందిగా ప్రభుత్వాన్ని తమ ద్వారా కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్: మీరు అడిగిన దానికి ప్రభుత్వం వారు ఒప్పుకున్నారు. సీనియర్ ఆఫీసర్‌తో ఎంక్వయిరీ చేయిస్తామన్నారు. మీ మీ సీట్లలో మీరు కూర్చోండి...

( అంతరాయం )

జనార్ధనరెడ్డిగారు హౌజ్ కమిటి కావాలని అన్నారు. ప్రభుత్వం స్పందించి ఎంక్వయిరీ చేయిస్తామన్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య: అధికార పక్షానికి సంబంధించిన శాసనసభ్యులు ఆధారాలు ఉన్నాయని చెబుతున్నారు. వారు హౌజ్ కమిటి అంటే ప్రభుత్వం సీనియర్ అధికారితో ఎంక్వయిరీ వేస్తామన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీనియర్ అధికారితో కాల పరిమితిని పెట్టి ఎంక్వయిరీ చేయించమనండి. ఒక వైపు ప్రజాధనం దుర్వినియోగమవుతూ ఉంటే ఎలా? ఇదేమిటి? ఇంత కాలం కంప్యూటర్ల కొనుగోలులో ఎన్ని కోట్లు పోయాయి, ఎన్ని రిటర్న్స్, ఎన్ని కిక్‌బాక్స్? ప్రజాధనం దుర్వినియోగం కావడానికి వీలు లేదు. కాబట్టి ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారితో మూడునెలల గడువు పెట్టి ఎంక్వయిరీ చేయించమనండి. తరువాత ఆ రిపోర్ట్ హౌజ్ ముందు పెట్టమనండి.

MR. SPEAKER: The Hon'ble Minister said that the enquiry would be conducted with a senior officer. You want enquiry by vigilance and enforcement.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య: ప్రశ్న వేసిన వారికన్నా ఎక్కువ మంది సభ్యులు ఆవేదనతో మాట్లాడుతున్నారు. నిన్నా, మొన్నా చూస్తే, అవినీతి అరికట్టాలని చాలా గొప్పలు మాట్లాడారు. అయితే ఈ రోజు ఈ విషయంలో అటు నుండి ( తెలుగు దేశం పార్టీ ) ఎవరూ మాట్లాడడం లేదు. నేను ఏమి అంటున్నానంటే, సీనియర్ అధికారితో ఎంక్వయిరీ చేయిస్తానని అంటున్నాను. 2002 నుండి 2004 వరకూ దాదాపు రు.18 కోట్ల కంప్యూటర్లు కొన్నారు. దీనిలో మా వద్ద ఆధారాలు ఉన్నాయని చెబుతున్నారు. సీనియర్ అధికారితో ఎంక్వయిరి చేయిస్తామంటే వారంతా హౌజ్ కమిటి అడుగుతున్నారు. దీనికి హౌజ్ కమిటి అవసరం లేదు. వారు అడిగినట్లుగా **విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌తో ఎంక్వయిరీ చేయిస్తాము.**

ఉ.9.40

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ :-అధ్యక్షా, హౌజ్ కమిటిని నిమిత్తం వారి సభ్యులు కూడా డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారితో యింక్వయిరీ జరిపించండి. There is an honest Officer. ఎంక్వైరీ నిమిత్తం గట్టిగా పట్టుపట్టండని మేము వారికి చెప్పాము. మేము కూడా రిక్వెస్ట్ చేస్తున్నానము హౌజ్ కమిటి కావాలంటే వేసి, ఒక టైమ్ బౌన్డ్ ప్రోగ్రామ్ పెట్టి చేయండి. But do not delay it further. వచ్చే సమావేశాల కల్లా ఎవరెవరిపై ఏ ఏ యాక్షన్ తీసుకొన్నారో ఖచ్చితంగా తెలియజేయాలి. ఇప్పుడు జరుగుతున్న పర్చేజస్ అన్నింటిపైన హౌజ్ కమిటి వేస్తారా, లేక విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ వారితో ఎంక్వయిరీ చేయిస్తారా, it is left to the Chair. I prefer House Committee. ఈ అంశంలో డిలే లేకుండా హౌజ్ కమిటి వేయండి. ఖచ్చితంగా దీనిపైన ఫరథర్ ఇన్ఫర్మేషన్ హౌజ్‌కి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ జి. కిషన్‌రెడ్డి :- అధ్యక్షా, ఈ కంప్యూటర్స్ కొనుగోళ్ల విషయంలో హౌజ్ కమిటీనీ గానీ, లేక న్యాయ విచారణను గాని జరిపించాల్సిందిగా భారతీయ జనతాపార్టీ తరపున కోరుతున్నాను.

శ్రీ కె. రాములు :- అధ్యక్షా....

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, ఆయన (శ్రీ కె. రాములు)ది ఏ పార్టీ....

శ్రీ కె. రాములు :-అధ్యక్షా, I will speak for five minutes. I come from Janatha Party. I am supporting the Government. I am supporting Dr.Y.S.Rajasekhar Reddy for various reasons. I firmly say that I support the Government. నేను అలయన్స్ పెట్టుకొని ఎన్నికల్లో పోటీ చేయలేదు. నేను సొంతంగా గెలిచి వాచ్చాను.

(అంతరాయం )

సీనియర్ అధికారితో యింక్వరీ అనీ, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారితో యింక్వయిరీ అని సమయం వృధా చేస్తున్నారు. గతంలో తిరుమల ఇంజనీరింగ్ కాలేజీపైన నాయని నర్సింహారెడ్డి గారు ఎ.సి.బి. వారితో ప్రోబ్ చేయిస్తామని చెప్పారు. ఆయన గారి మాట ఎవరు విన్నారు. ఎడ్యుకేషన్ శాఖలో డెప్యూటీ సెక్రెటరీ ఉన్నారు. కాలేజీ గురించి తీసుకు వచ్చామని, తీసుకురావాలని అంటారు. అది ఆగిపోతున్నది. We have no face. Let House Committee be appointed for this purpose.

శ్రీ చాడా వెంకటరెడ్డి :- అధ్యక్షా, కంప్యూటర్స్ కొనుగోలుపై అవకతవకలు జరిగినట్లు అందరూ తెలియజేస్తున్నారు. బయట రేట్లకు, ప్రభుత్వం కొనుగోలు చేసిన రేట్లకు వ్యత్యాసం కనిపిస్తోంది. కమీషన్ తీసుకొన్నట్లు మెంబర్స్ ఆరోపిస్తున్నారు. దీని విషయమై వాస్తవాలు బయటకు రావాలి. హౌజ్ కమిటిలో అన్ని పార్టీల వారు ఉంటారు. సీనియర్ ఐ.ఏ.ఎస్. అధికారి కంటే,

విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ ద్వారా విచారణ జరిపిస్తే వాస్తవాలు బయటకు వస్తాయి. ఒక టైమ్ బౌన్డ్ ప్రోగ్రామ్ పెట్టి మూడు మాసాల్లో యింక్వైరీ జరిగేట్లు చూడాలి. అప్పుడే వాస్తవాలు బయటకు వస్తాయని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, 2002లో కొన్న కంప్యూటర్ల విషయమే కాదు, మేము ఎమ్.ఎల్.ఏ.లు గా ఉన్నప్పుడు కంప్యూటర్‌ల ధర మార్కెట్‌లో రూ.30,000లు ఉంటే, మాదగ్గర రూ.80 వేల చొప్పున తీసుకొన్నారు. ఎ.పి.టి.ఎస్. ద్వారా ఎన్ని కంప్యూటర్లు కొన్నారు. వాటిని కూడా యింక్లూడ్ చేయాలి. అలాగే విడియో కాన్ఫరెన్స్‌ల నిమిత్తం గత ప్రభుత్వం ఏఏ పరికరాలు కొనుగోలు చేసిదో వాటిని కూడా ఇంక్లూడ్ చేయాలి. దేవేందర్‌గౌడ్ గారు కూడా హౌజ్ కమిటి గురించి అడుగుతున్నారు కాబట్టి మీరు హౌజ్ కమిటిని వేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య :- అధ్యక్షా, సభ్యులందరూ విచారణ కావాలని కోరుతున్నారు. దీంట్లో రెండో అభిప్రాయం లేదు. కంప్యూటర్ల కొనుగోళ్లలో లోపాలు జరిగాయని, వారి వద్ద సమాచారం ఉందని అంటున్నారు. ఇది టెక్నికల్ సబ్జక్ట్, కాబట్టి హౌజ్ కమిటి కంటే విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ సీనియర్ అధికారితో యింక్వైరీ చేయిద్దాము. మీ దగ్గర ఉన్న సమాచారాన్ని కూడా సమీక్షించి, చూసి, ఇంకా అవసరమనుకొంటే, మీ దగ్గర ఉన్న సమాచారాన్ని కూడా తీసుకొని.... ఇది టెక్నికల్ సబ్జక్ట్ కాబట్టి వారు ఎగ్జామిన్ చేసిన తరువాత, ఇది చాలదు ఇంకా ఫరథర్‌గా వెళ్లాల్సిన అవసరం ఉందంటే, Then we think of House Committee or some other enquiry వేయిద్దాము. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖ సీనియర్ అధికారితో ఈ మొత్తం విషయాన్ని ... కంప్యూటర్స్ బజారులో ఏ రేటు ఉంది, అదే క్వాలిటీ కంప్యూటర్‌లను ఎంత ఎక్కువ విలువకు కొనుగోలు చేశారు, ఏ ప్రొసీజరు అడాప్ట్ చేశారు అన్ని వారితో యింక్వైరీ చేయిద్దాము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి :- విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ యింక్వరీ నివేదిక మూడు మాసాలో, వచ్చేట్లు చూడాలి.

శ్రీ కె.రోశయ్య :- జనార్ధనరెడ్డి గారు అడిగిందీ సబబుగానే ఉంది. వారు మూడు మాసాలని అన్నారు. అక్కరలేదు రెండు మాసాల్లోనే రిపోర్టు తెప్పించి దానిని ఫరథర్‌గా ఎగ్జామిన్ చేద్దాము.

## కృష్ణాజిల్లాలోని పెదతుమ్మిడి, వాయివాక గ్రామాలలో భూదురాక్రమణ

ప్రశ్న నెం.24(1822)

సర్వ శ్రీ పాటూరి రామయ్య(నిడుమోలు), నోముల నరసింహయ్య, యం.ఎ. గఫూర్, సున్న రాజయ్య(భద్రాచలం), టి. వీరభద్రం(ఖమ్మం), కె.లక్ష్మణ మూర్తి(నాగూరు), జె. రంగారెడ్డి(మిర్యాలగుడ), కె. వెంకట నర్సయ్య (మధిర)- గౌరవనీయులైన రెవెన్యూ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ. కృష్ణా జిల్లా ముదినేపల్లి మండలం, వయవాక గ్రామం, బంటుమిల్లి మండలం పెద తుమ్మిడి గ్రామంలోని సుమారు 1350 ఎకరాల ప్రభుత్వ భూమి చట్ట విరుద్ధంగా దురాక్రమణకు గురైన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా ః

బి. అయితే, అక్రమ ఆక్రమణదారులను ఖాళీ చేయించి ఆ భూమిని భూమిలేని పేదలకు కేటాయంచడానికి తీసుకున్న చర్య ఏమిటి?

రెవెన్యూ శాఖ మంత్రి ( శ్రీ ధర్మాన ప్రసాదరావు ):

ఎ. అవునండి.

బి. ప్రస్తావనలోని పబ్లిక్/ప్రభుత్వ భూముల విషయంలో విచారణ, సర్వేని నిర్వహించడానికి ప్రభుత్వం 1977 పి.ఓ.టి. చట్టం క్రింద భూ ఆక్రమణదారులను ఖాళీ చేయించడానికి స్పెషల్ డెప్యూటీ కలక్టర్ ఆధ్వర్యంలో స్పెషల్ టీమ్‌ని ఏర్పాటు చేయడం జరిగింది.

శ్రీ పి. రామయ్య :- అధ్యక్షా, మంత్రి గారు సమాధానం చెపుతూ, అవునండి అన్నారు. కమిటిని వేశామని చెప్పారు. మంత్రి గారు వివరమైన సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. వేలాది ఎకరాల విలువైన భూమి ఆక్రమణలకు గురైంది. పేదలకు ఇచ్చిన భూమి దురాక్రమణలకు గురైంది. ఆక్రమించుకొన్న పెద్ద మనుషులెవరో మంత్రి గారు ఒక్క మాట కూడా చెప్పలేదు. కాబట్టి మంత్రి గారు సవివరమైన సమాధానం చెప్పాలి. పెదతుమ్మిడి గ్రామం, బంటుమిల్లి మండలంలో ప్రజాస్వామ్యం లేదు. రావణ రాజ్యం ఏలుతోంది. బొల్ల రవి, బొల్ల రాధాకృష్ణ అనే అన్నదమ్ములు ఆ ప్రాంతంలో ఉన్న దళితుల, పేద ఓ.సి.లకు ఇచ్చిన ప్రభుత్వ భూ ములను వారు కొట్టేశారు. పెద్ద పెద్ద చేపల చెరువులను వాటిలో త్రవ్వుకొన్నారు. వార్ని ఎవరూ ప్రశ్నించడానికి వీలు లేదు. ప్రశ్నిస్తే దాడులు జరుగుతున్నాయి. ఇది ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? లేదా? చెప్పాలి.

బోగస్ రాజకీయ బాధితులను సృష్టించి, వారు కొంత భూమిని పెట్టుకొన్నారు. బోగర్ రాజకీయ బాధితుల పేర్లతోనే సొసైటీలో రూ.50 లక్షలను అప్పుగా తీసుకొన్నారు. ఆ అప్పులను కట్టమని సెక్రెటరీ అడిగితే ఆయనను చెట్టుకి కట్టి కొట్టారు. ఇటువంటి అక్రమాలు అక్కడ జరుగుతున్నాయి. మీరు కమిటి వేశామని అన్నారు. సర్వే టీమ్ ఏదైనా మధ్యంతర నివేదికను ఇచ్చిందా? ఆ రిపోర్టు ప్రకారం వీరు ఎంత భూమిని ఆక్రమించుకొన్నారో చెప్పాలి. పేదలకు ఇచ్చిన అసైన్‌మెంట్ భూమి 9/77 యాక్టు ప్రకారం అన్యాక్రాంతం కావడానికి వీలు లేదు. ఈ యాక్టుని ప్రభుత్వం కట్టుదిట్టంగా అమలు చేస్తోందా? లేదా? అమలు చేయాల్సిన అవసరం ఉంది. ఈ రాజకీయ బాధితులకు అన్యాక్రాంత చేయడానికి వీలు లేదు. అన్యాక్రాంతం చేయదలచుకొంటే కలక్టర్ అనుమతితో అమ్ముకోవాల్సి ఉంటుంది.

ఉ.9.50

ఆ విధంగా అక్కడ వాళ్లు బోగస్ రాజకీయ బాధితులు ఏమి చేశారంటే , అక్కడ కలెక్టర్స్ అనుమతితో కాకుండా ఆనాటి అక్కడి ఆర్.డి.ఓ , ఎమ్.ఆర్.ఓ సంతకాలతో , వాళ్లు అనుమతించినట్లు పెట్టుకుని అమ్ముకున్నారు. ఆ భూములను నేను ఇంతకు ముందు చెప్పినట్లు బోళ్ల రవి, రాధాకృష్ణ అనే వారు అనుభవిస్తున్నారు. ఇది కూడా ప్రత్యక్షంగా కనపడుతున్నది.

ఇంకొక విషయం అధ్యక్షా, ఎస్.సి, ఎస్.టి లకు ఇచ్చిన భూమిని వారు కొట్టేశారు. అక్కడ ఒక్క నైన్ ఆఫ్ 77 యాక్ట్ కాకుండా ఎస్.సి, ఎస్.టి యాక్టును కూడా వర్తింపజేయవలసిన అవసరం ఉంది. ఆ విధంగా ఆ భూముల వివరాలను అతను బయట పెట్టారని చెప్పి , ఆఖరుకు వాళ్లు అధికారులకు ఆ విషయం వారు చెప్పుకుంటారన్న ఉద్దేశ్యంతో వారికి రక్షణ లేని పరిస్థితులు నేడు అక్కడ నెలకొని ఉన్నాయి. దళితులకు రక్షణ లేని పరిస్థితులు ఉన్నాయి. ఎస్.సి, ఎస్.టి యాక్టు కింద వారిని అరెస్టు చేసి మొన్ననే విడుదల చేయడం జరిగింది. వారు విడుదలై బయటకు వచ్చారు. అందుచేత వాళ్లు అక్కడి వారిని బెదిరిస్తున్నారు, చంపుతామంటున్నారు. అలాగే వారి తరఫున పని చేసే కార్యకర్తలను, వారు ఊళ్లోకి రానీయకుండా ఉన్నారు. ఊర్లో కనిపిస్తే చంపిస్తామంటున్నారు. అందువల్ల వారికి ఎస్.సి, ఎస్.టిలకు పేదలకు, కార్యకర్తలకు రక్షణ ఏర్పాటు చేయమని

కోరుతున్నాను. ఆ ఇద్దరూ బయట ఉంటే వాళ్లకు రక్షణ సాధ్యం కాదు. అందువల్ల ఎస్.టి , ఎస్.సి యాక్టులో ఉండే సెక్షన్ 10, సెక్షన్ 17 ద్వారా చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది . అక్కడ వాళ్లంతా భయకంపితులు అవుతున్నారు. ఎందుకంటే 1997లో ' వైవాక గ్రామంలో ' ఇదేవిధంగా 30 ఎకరాలు ఉన్నటువంటి దానిని ఆనాడు జాయింట్ కలెక్టరు రాజశేఖర్ గారు బయటకు తీసి పేదలకు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తే , ఆనాడు ఆయనను ఆ నాటి ప్రభుత్వం ఉన్న పళంగా బదిలీ చేయించింది. తర్వాత అక్కడ వాళ్లు ఆ భూమి తీసుకున్నారు. వారే ఆ భూమి మీద ఉన్నారు. అదే పరిస్థితి మళ్లీ పునరావృత్తం అవుతుందేమోనని పేదలు భయకంపితులు అవుతున్నారు. ఆందోళన చెందుతున్నారు. దానికి ప్రభుత్వం ఏమి హామీ ఇస్తుందో చెప్పవలసిన అవసరం ఉంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : స్పీకర్ సార్, సభ్యులు అడిగినటువంటి ప్రశ్నలో ఎవరు ఆక్యుపై చేశారన్నది అడగలేదు. అడిగిన ప్రశ్న కృష్ణా జిల్లా ' బంటుమిల్లి మండలంలో , పెదతుమ్మిడి గ్రామం, ముదినేపల్లి మండలంలోని ' వైవాక గ్రామంలో' 1350 ఎకరాల భూమి చట్ట వ్యతిరేకంగా దురాక్రమణకు గురి అయిన విషయం ప్రభుత్వానికి విదితమా అని అంటే నేను యస్ అన్నాను. కాకపోతే నాకు పేర్లు చెప్పడానికి అభ్యంతరం లేదు. తర్వాత ఈ అసైండ్ ల్యాండ్స్ రెజ్యూమ్ చేయడంలో పేర్లతో ప్రమేయం లేదు. ఎవరైనా, ఎంత పెద్ద వారు అయినా సరే భూమిని రెజ్యూమ్ చేయడానికి ఫర్మ్ డెసిషన్‌తో ప్రభుత్వం ఉంది. ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇవ్వడం కూడా జరిగింది.

ఈ పర్టిక్యులర్ విలేజ్‌లలో కూడా ' పెద్ద తుమ్మిడి గ్రామంలో ' సర్వే నెం . 788,792 లలో 32 ఎకరాల 41 సెంట్ల భూమి గాంధీరాజు స్వాధీనంలో ఉంది. ఇప్పటికే కమిటీ దానిని ఐడింటిఫై చేసింది. అలాగే ' రామవరపుమండా ' గ్రామంలో సర్వే నెం . 276 నుంచి 282 సర్వే నెంబర్‌లో 40 ఎకరాల భూమి వీరకనక రావు కింద స్వాధీనంలో ఉన్నట్లు ఉంది. అలాగే సర్వే నెం 161,164,169,172,177,179,189,290,292 సర్వే నెంబర్స్‌లో 64 ఎకరాల 59 సెంట్ల భూమి బి. రాధా కృష్ణ అధీనంలో ఉన్నట్లు ఇప్పటికే ఎస్టాబ్లిష్ అయింది. అలాగే ' పెదతుమ్మిడి ' సర్వే నెం . 727 నుంచి 795 వరకు మరి 796 సర్వే నెంబర్ గల దానిలో 11 ఎకరాల 50 సెంట్లు మరియు ' వైవా గ్రామంలో ' సర్వే నెం . 825,826,827 మరియు 828 లలో 45 ఎకరాల భూమి దీని కింద ఉంది. బోళ్ల రావీంద్రనాధ్ గారి అధీనంలో సుమారు 14 ఎకరాల 60 సెంట్ల భూమి ఉన్నట్లు, వేరే వేరే సర్వే నెంబర్స్ ఎస్టాబ్లిష్ అయింది. అలాగే కోడూరు వీరాస్వామి ఇతరులకు పంపిణీ చేసిన భూమి, ఇది కూడా ఆక్రమణకు గురయింది. శ్రీ రామారావు ఇతరులు కలసి బోగస్ పట్టాలు సృష్టించి రాజకీయ బాధితులు దీనిని ఆక్యుపై చేశారని దీనిని గుర్తించడం జరిగింది. ఈ విధంగా గుర్తించిన భూమి సుమారు 236 ఎకరాలు. దానిని ఇప్పటికే గుర్తించారు. దానిని చేపల చెరువులుగా దీనిని కన్వర్ట్ చేశారు. ఇది చట్టపరంగా వ్యతిరేకమయింది. అందుచేత దానిని ఇప్పటికే కలెక్టరు గారు ఒక డెప్యూటీ కలెక్టరును అక్కడికి పంపించి సర్వే చేయిస్తున్నారు. ఆ సర్వే నడుస్తున్నది.

రెండు విషయాలు సభ్యులు చెప్పారు. దానిలో నాకు అర్థమయింది ఏమంటే, అక్కడ భూమి పంపిణీ చేసినది పేదవారికి. వారు పేద వారు కనుక, బలహీనులు కనుక వారిపైన దౌర్జన్యంగా చర్యలు తీసుకునే అవకాశం ఉంది. దానిని నివారిస్తారా లేదాని వారు అడుగుతున్నారు. నేననేది నైన్ ఆఫ్ 77 పకడ్బందీగా యాక్ట్ ఉంది. దీనిలో అన్యాయం చేసిన వ్యక్తుల మీద చర్యలు తీసుకొనడానికి అవసరమైన సెక్షన్స్ ఉన్నాయి. దాని ప్రకారం చర్యలు తీసుకొని వారికి మేము ప్రొటెక్షన్ ఇస్తాం . కాబట్టి మీరు వారికి భయపడవలసిన అవసరం లేదని చెప్పండి. భూమిని మళ్లీ రెజ్యూమ్ చేసుకుంటాము. పేదలకు భూమి ఇచ్చే కార్యక్రమం రాష్ట్రంలో ఒక కృష్ణా జిల్లాలోనే కాదు, రాష్ట్రం అంతటా ఉన్నది. ఆ కార్యక్రమం ఇప్పుడు జరుగుతున్నది. ఎక్కడయితే గతంలో అసైన్ చేసిన ల్యాండ్ అనర్హుల చేతులలోకి వెళ్లిందో దానిని తిరిగి రెజ్యూమ్ చేసుకోవలసిందిగా ( తీసుకోవలసిందిగా ) మేము చెబుతున్నాము. పర్టిక్యులర్ కేసులపై ఇప్పటికే రీ షెడ్యూల్ చేశాము. దౌర్జన్యం జరగకుండా రక్షణ కల్పించే కార్యక్రమం చేస్తాం . తీసుకున్న భూమిని తిరిగి పేదలకు పంపిణీ చేసి కార్యక్రమం చేస్తాము. అది త్వరితగతిన

జరుగుతుంది. దానిపై ఎలాంటి డౌట్ అవసరం లేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. మీరు అనేటువంటి ల్యాండు కంటే ఎక్కువ ల్యాండే ఉండే అవకాశం ఇప్పుడు ఇక్కడ ఉంది.

మీరు 1300 ఎకరాల చిల్లర భూమి అని అన్నారు. నాకు వచ్చిన ప్రాథమిక సమాచారం ప్రకారం సర్వే చేయడంలో 236 ఎకరాల భూమి ఎస్టాబ్లిష్ అయింది. ఇంకా సర్వే చేయాలి. అది చేసి సర్వే చేస్తే, అసైన్డ్ ల్యాండు ఇతరులకు వెళ్లిందని ఎస్టాబ్లిష్ అయింది . దానిని అంతటినీ మేము తీసుకుంటాము. మళ్లీ ఆ భూములను నిరుపేదలకు పంపిణీ చేసే కార్యక్రమం ఈ రాష్ట్రంలో చాలా ఫాస్ట్‌గా జరుగుతున్నది. అందులో భాగంగా ఈ భూమిని మళ్లీ అర్హులైన వారికి నిరుపేదలకు పంపిణీ చేస్తాము. ఇందులో అనుమానం అక్కరలేదు. పోలీసు అసిస్టెన్స్ కూడా ఇస్తాము. వాళ్లను ప్రొటెక్టు చేస్తాము. భయపడవలసిన అవసరం లేదు.

శ్రీ పి. రామయ్య : గతంలో కూడా ఇటువంటి హామీలు ఇవ్వడాన్ని మేము చూశాము. మేము అడిగేది ఎప్పటిలోగా ఈ పని చేస్తారో ఒక మాట మంత్రి గారు చెప్పాలి. మంత్రి గారికి సదుద్దేశ్యం ఉండవచ్చు . ప్రభుత్వానికి సదుద్దేశ్యం ఉండవచ్చు . ఆ విధంగా చేయవచ్చు . కానీ అక్కడున్న వాళ్లు తక్కువైన వాళ్లు కాదు. బాగా ఆర్థికంగా బలిసిన వాళ్లు, కండబలం ఉన్న వాళ్లు వాళ్లు. వాళ్ల తాలూకు భూములను వారు ఈ విధంగా ఊరికే వదలు కుంటారని మేము అనుకోవడం లేదు.

అధ్యక్షా, వాళ్లు ఇప్పటికే నాలుగు రిట్ పిటిషన్స్‌ను కూడా హైకోర్టులో వేశారు. ప్రొసీజర్స్‌ను ఆపడానికి వాళ్లు ప్రయత్నం చేస్తున్నారు. వాటిని ఆపడానికి వాళ్లు కోర్టు ద్వారా చేస్తున్న ప్రయత్నం మీద మీరు ఏ విధంగా అధిగమిస్తారో మంత్రి గారు చెప్పాలి. మా సూచన ఏమిటంటే అడ్వకేట్ జనరల్ స్థాయిలో ఒక కమిట్‌మెంట్ ఉన్న అడ్వకేట్‌ను వాళ్ల తరఫున పెట్టి ఏ విధంగా అధిగమించడానికి ప్రయత్నం చేస్తార్న విషయమై చెప్పవలసిందిగా మంత్రి గారిని నేను కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద్ రావు : ఈ భూముల ఆక్రమణకు సంబంధించి ప్రభుత్వానికి మంచి ఉద్దేశ్యం ఉందని అంగీకరించారు. డెఫినెట్‌గా మంచి ఉద్దేశ్యం ఉంది. ఈ విషయాన్ని గత పది సంవత్సరాలుగా వారు పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ యాక్ట్ ఇనిషియేట్ చేయడం జరిగింది. రెండు హైకోర్టుకు వెళ్లడం జరిగింది. హైకోర్టు చట్టపరంగా చర్యలు తీసుకోమని , చట్టపరంగా యాక్ట్ చేయమని చెప్పడం జరిగింది. చట్టం కూడా చాలా పకడ్బందీగా ఉంది. రెజ్యూమ్ చేసుకోవలసిన అవకాశం ఉంది. రెండవ విషయం , అవసరం అయితే బలహీనుల తరఫున అడ్వకేట్ ఎలాంటి లెవల్ అడ్వకేట్‌ను అయినా మేము ఉపయోగించుకుంటాము. అంటే సీనియర్ అడ్వకేట్ అవసరమయితే అతనిని గానీ , లేకపోతే అడ్వకేట్ జనరల్‌ను గానీ ఉపయోగించినట్లయితే బాగుంటుంది అనుకుంటే అలాంటి వారియొక్క ఉపయోగం అవసరం అయితే మేము తీసుకుంటాము. గవర్నమెంట్ ఇన్‌ట్రెస్టును , పేదల ఇన్‌ట్రెస్టును , యాక్టు ప్రొటెక్టు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

**S.N.Q.No.1471.**

MR.SPEAKER: Question No.1471 is postponed at the request of the member.

SRI G.S.S.SIVAJI: Will it come again in this session, Sir?

MR.SPEAKER: Postponed questions will be listed. It will come up in this session.

**మెదక్ చర్చి అభివృద్ధి**

ప్రశ్న నెం.26(971)

శ్రీ పి.శశిధర్ రెడ్డి ,శ్రీఎస్. రామలింగా రెడ్డి – గౌరవనీయులైన పర్యాటక, చక్కెర శాఖా మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా ః

ఎ) మెదక్ చర్చి దక్షిణ ఆసియాలోని చర్చిలలో కెల్లా అతి పెద్దదనే విషయం వాస్తవమేనా?
బి) దీనిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచడానికి, ఈ ప్రపంచ ప్రఖ్యాత చర్చిని సందర్శించే స్వదేశీ, విదేశీ పర్యాటకుల కోసం అతిథి గృహాలను నిర్మించడానికి ఏదేని ప్రతిపాదన ఉందా?
సి) అయితే, వీటిని ఎప్పటిలోగా ఏర్పాటు చేస్తారు?

**పర్యాటక, చక్కెర శాఖా మంత్రి గారు ( శ్రీమతి జె. గీతా రెడ్డి )ః**

ఎ) అవునండీ . ఈ చర్చిని 1914 వ ఇసంవత్సరంలో 173 అడుగుల ఎత్తుతో నిర్మించడమైంది. ఈ చర్చి దక్షిణాసియాలోని చర్చిలలోకెల్లా అతి పెద్దది/ ఎత్తయినది.
బి) అవునండీ . చర్చి కాంపౌండులోని ఒక మూలలో వంటగది సౌకర్యాలు, క్యాథెడ్రల్ మ్యూజియంతో ఒక టూరిస్టు హోం నిర్మాణం పని తుది దశలో ఉంది ఫ్లడ్ లైట్స్, క్యాథెడ్రంల్ మ్యూజియంను పూర్తి చేయడం, టూరిస్టు కాటేజీలకు డలక్ట్రికల్, నీటి పనులు వంటి వాటికి ప్రొవిజను కోసం కలెక్టరు ఇటీవల ఒక ప్రతిపాదనను సమర్పించారు.

మెదక్ చర్చి ప్రయివేటు ఆస్తి. అందువల్ల, పర్యాటకులకు వివిధ సౌకర్యాలను అభివృద్ధి పరచడానికి కావలసిన, భూమిని సేకరించడానికి కృషి చేయడం జరుగుతున్నది. తదుపరి అభివృద్ధి కోసం చర్చి అధికారులతో చర్చించడం జరుగుతున్నది.
సి) చర్చి అధికారుల నుండి భూమి సేకరించిన తర్వాత ఈ సౌకర్యాలను అభివృద్ధి పరచడానికి ఆరు నెలల సమయం పడుతుంది.

ఉ.10.00

శ్రీ సి.శశిధర్‌రెడ్డి: అధ్యక్షా, మన పర్యాటక శాఖ మంత్రిగారియొక్క జవాబువల్ల పూర్తిగా సంతృప్తి వ్యక్తం చేసినప్పటికి ఇందులో దేవాలయశాఖ, ఆర్క్యాలజి, పర్యాటక శాఖలకు సంబంధించిన అంశాలు ఉన్నాయి. మంత్రిగారు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయం . మెదక్‌లో ఉన్న చర్చి దక్షిణ భారతదేశంలోనే అతి పెద్ద రెండవ చర్చి. ఈ చర్చి పర్యాటకులకు, భక్తులకు సదుపాయలు, క్యాథెడ్రల్ మ్యూజియం, చర్చి కాంపౌండ్ విషయంలో చర్చి యొక్క అధికారులతో గతంలో చర్చించాము. ఈ చర్చిను డెవలప్‌చేయడానికి ప్రయివేటు ఆస్థిని ప్రభుత్వానికి ఇవ్వడానికి సంసిద్ధతను వ్యక్తం చేసే అవకాశాలు లేకపోలేదు. ఈ రాష్ట్రం నుంచే కాకుండా దేశం నుంచి విదేశాల నుంచి ఎక్కువగా పర్యాటకులు వచ్చే అవకాశాలు ఉన్నాయి . రాష్ట్రానికి ఆదాయం, దేశానికి విదేశీమారక ద్రవ్యం సమకూర్చే అవకాశం వుంది. ఈ చర్చి ఆవరణలో పర్యాటకుల కోసం 5 డార్మిటరీలు కట్టించే అవకాశం ఏమైనా వుందా అని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మెదక్ నియోజకవర్గంలో మెదక్ ఖిల్లా , ఏడుపాయల దుర్గాభవానీ దేవస్థానం, మెదక్ చర్చి, ఈ మూడు ఒక దానికి ఒకటి అనుసంధానంగా ఉన్నాయి.

డా.జె.గీతారెడ్డి: అధ్యక్షా, అక్కడ ప్రభుత్వం ఏమి చేస్తున్నది చెప్పడం జరిగింది. డార్మిటరీస్ గురించి వారు ఇప్పుడు అడుగుతున్నారు. తప్పనిసరిగా ప్రతిపాదన పంపిస్తే పరిశీలిస్తాము. మెదక్ చర్చి ప్రాముఖ్యత గురించి అందరికి తెలిసిందే. దానిని తీర్చిదిద్దాలనే విధంగా నిశ్చయంతో మా ప్రభుత్వం ఉన్నది. కలెక్టర్ పంపించిన మాస్టర్ ప్లాన్‌లో మెదక్ చర్చి, 7 పాయల జాతర ఉన్నది. తప్పనిసరిగా పర్యాటకులను ఆకర్షించే విధంగా సౌకర్యాలు కల్పించే ప్రాతిపదికగా మేము వెళుతున్నాము. ఇంకా అవసరం ఏమైనా వుంటే తప్పనిసరిగా ఎస్టిమేట్సుతో సహా రాసి పంపించండి.

## బి.సి. ఆవాస పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా స్థాయి పెంపుదల చేయుట

ప్రశ్న నెం .27 (1145)

శ్రీ వై. కిష్టారెడ్డి(కల్వకుర్తి), శ్రీ గాదె వెంకటరెడ్డి(బాపట్ల), శ్రీ ఎం మహీధర్‌రెడ్డి(కందుకూరు), శ్రీమతి ఎం .పద్మాదేవేందర్‌రెడ్డి(రామాయంపేట), శ్రీ పి.నీరన్న (మహబూబ్‌నగర్), శ్రీ ఎం . వెంకటేశ్వరరావు (దెందులూరు)- గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) వెనుక బడిన తరగతుల నైవాసిక పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు ప్రభుత్వం వద్ద ఏదైని ప్రతిపాదన ఉందా?

బి) అయితే, వాటిని ఎప్పటిలోగా అప్‌గ్రేడు చేస్తారు?

**వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి (కెప్టెన్ వి. లక్ష్మీకాంతారావు):**

ఎ) లేదండీ

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ వై. కిష్టారెడ్డి: అధ్యక్షా, అత్యధికసంఖ్యలో ఉన్న వెనుకబడిన తరగతుల బాలబాలికలు విద్యాభివృద్ధికి సంబంధించిన సమస్య. ఈ నాడు రాష్ట్రంలో వెనుకబడిన తరగతుల వారికి 30 ఆశ్రమ పాఠశాలలు ఉన్నాయి. 10వ శాసన సభలో సభ్యునిగా అప్పుడు చాలా మంది శాసన సభ్యులు, ప్రజలు , వెనుకబడిన తరగతుల ఆశ్రమ పాఠశాలలను జూనియర్ కళాశాలలగా కొనసాగించాలని పదే పదే అడిగినప్పటికి అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ నాడు రాష్ట్రంలో బి.సి. జనాభా ఎక్కువ వుంటే 30 అశ్రమ పాఠశాలలు ఉన్నాయి. ఎస్.టి.లకు 74 ఆశ్రమ పాఠశాలలు వుంటే అందులో 33 జూనియర్ కళాశాలలుగా కొనసాగుతున్నాయి. ఎస్.సి.లకు 294 ఆశ్రమ పాఠశాలలు వుంటే అందులో 121 జూనియల్ కళాశాలలుగా కొనసాగుతున్నాయి. కల్వకుర్తిలో 20 ఎకరాల భూమిలో వెనుకబడిన తరగతుల బాలికల ఆశ్రమ పాఠశాల ఉన్నది . ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఆశ్రమ పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా ఏర్పాటు చేయడానికి ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారికి సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

కెప్టెన్ వి.లక్ష్మీకాంతారావు:అధ్యక్షా, అవకాశం లేదని చెప్పడం లేదు. ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా అంటే లేదు అన్నాను. అవకాశం లేదని చెప్పడం లేదు. వారు ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నారు. తప్పకుండా ఎస్.సి., ఎస్.టి.లకు ఏ విధంగా వున్నదో అదే విధంగా ప్రత్యేక శ్రద్ధ వహించి అదే మొదలు పెడతాము వారికి మనవిచేస్తున్నాను.

## విజయవాడ – హైదరాబాద్‌ల మధ్య కాంట్రాక్టు క్యారేజీలు

ప్రశ్న నెం .29 (1044)

శ్రీ పి.వెంకట రామయ్య (బందరు), శ్రీ ఎం .వెంకట ప్రతాప్ అప్పారావు(నూజివీడు) – గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) కాంట్రాక్టు క్యారియర్లుగా అనుమతి పొంది విజయవాడ, హైద్రాబాదుల నుండి స్టేజి క్యా రియర్లుగా అనేక బస్సులను నడుపుతున్నందున ఎ.పి.ఎస్.ఆర్.టి.సికి అధిక నష్టాలు వస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా.,
బి) అయితే, అట్టి అక్రమ రవాణాను నిలిపి వేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**రవాణా శాఖ మంత్రి (శ్రీ ఎస్.సంతోష్‌రెడ్డి):**

ఎ) లేదండీ.
బి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ పి. వెంకటరామయ్య: అధ్యక్షా, మంత్రిగారి నుంచి వచ్చిన సమాధానికి నిజంగా చింతిస్తున్నాము. గత 9 సంవత్సరాలుగా ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు అప్పటి ప్రభుత్వం ఇచ్చిన మత్తుమందు నేటికి వదలకుండా ఆ ప్రభావం ఇప్పటికి కొనసాగడం చాలా దురదృష్టకరం . మన కళ్ల ముందు ఇంత పచ్చిగా ప్రయివేటు బస్సులు అన్నీ కాంట్రాక్టు క్యారేజిల పేరుతో డబ్బులు ఇచ్చి స్టేజీ క్యారేజిలుగా తిరుగుతూ ఆర్‌టిసిని దోచుకుంటున్నాయి. అధికారులు ఇచ్చిన సమాధానం మంత్రిగారు చెప్పడం సముచితం కాదు . ఈ రోజు విజయవాడ నుంచి హైద్రాబాదు సుమారుగా 200 బస్సులు తిరుగుతున్నాయి. దాని మీద లేదని చెప్పడం కూడ కరెక్టు కాదు అని నేను భావిస్తున్నాను. రాష్ట్రం మొత్తం మీద 400, 500 బస్సులు ఈ రకంగా తిరగడం , ఒకే నెంబరుతో 2,3 బస్సులు ఆపరేటు చేస్తున్నారని పేపర్లో కదానికలు వచ్చాయి . దాని మీద కూడా ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు స్పందన లేదు. అంతేకాదు లక్డీకాపూల్ సెంటర్లో చూస్తున్నాము ఎన్నో రకాలుగా బుకింగ్ కౌంటర్సు ఉన్నాయి. ఆ విధంగా బుకింగ్ కౌంటర్సు తెరవవచ్చా అనేది ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు, వాళ్లను ప్రశ్నించే అవసరం లేదా? కాంట్రాక్టు క్యారేజిలో బుకింగ్ చేసుకొనే వాళ్లు సంబంధిత ఆర్‌టిఒ అధికారిని పోలీస్ స్టేషన్‌లో ఒక రోజు ముందే ఎవరెవరు బస్సులో ప్రయాణిస్తున్నారో వారి లిస్టు సబ్‌మిట్ చేయవలసిన అవసరం వున్నది. ఆ లిస్టు ఎక్కడ సబ్‌మిట్ చేస్తున్నారు , ట్రాన్సుపోర్టు డిపార్టుమెంటు నిద్రపోతుందా అనేది ఆలోచించవలసిన అవసరం వున్నది. 1 1/2సంవత్సరాల క్రింతం లారీలు సమ్మె చేసినప్పుడు స్పెషల్ డ్రైవ్ చేసినప్పుడు ఆర్‌టిసికి బాగా ఆదాయం పెరిగింది ఆక్యుపెన్సీ రేటు కూడా బాగా పెరిగింది. ఆర్‌టిసి ప్రయివేటు పరం చేయడానికి 10 సంవత్సరాలుగా ఎన్నో కార్యక్రమాలు జరిగాయి. దానిని పరిరక్షించేందుకు సిపిఐ, సిపిఎం . మిత్రులతో కలసి ఆర్‌టిసి ప్రయివేటుకరణను ఆపగల్గాము. ఈ రోజు మనం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాము. కాబట్టి ఆర్‌టిసిని పరిరక్షించాల్సిన అవసరం వుందని నేను భావిస్తూ మంత్రిగారిని 2,3 ప్రశ్నలు అడుగుతున్నాను.
ఉ.10.10

ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ అలసత్వ వైఖరి మూలంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్.టి.సి. రోజు రూ.13 లక్షలనుండి రూ.15 లక్షలవరకు నష్టపోతున్న మాట వాస్తవమేనా? ప్రైవేట్ కాంట్రాక్ట్ క్యారేజ్ బస్ ఆపరేటర్స్ ఎక్కడపడితే అక్కడ బుకింగ్ కౌంటర్స్ ఏర్పాటుచేసుకోవటం చట్టప్రకారం సమ్మతమేనా? రాష్ట్ర నడిబొడ్డులో ప్రైవేటువారు బుకింగ్ కౌంటర్స్ ఓపెన్ చేసి కార్యకలాపాలు

సాగిస్తున్నప్పటికీ అధికారులు ఎప్పుడైనా తనిఖీ చేశారా? బస్సులలో సరుకులను కూడా రవాణా చేస్తూన్నందువల్ల కమర్షియల్ టాక్సెస్ డిపార్ట్‌మెంట్ కూడా పెద్దయెత్తున నష్టపోతున్న విషయం వాస్తవమా, కాదా?

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: అధ్యక్షా, ఈ ప్రశ్న చాలా ఇంపార్టెంట్. మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

MR. SPEAKER: Minister for Transport.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి: అధ్యక్షా, ఈ ప్రశ్న చాలా ముఖ్యమైనది. మేము ఆర్.టి.సి.ని పరిరక్షించటానికి ఎన్నో పోరాటాలు చేశాము. సమయం సరిపోనట్లయితే దీనిని పోస్ట్‌పోన్ చేయండి.

శ్రీ నోముల నర్సింహయ్య: ఈ విషయంలో జైలుకు కూడా వెళ్లాము సర్. మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: మీరందరూ మాట్లాడాలంటే వేరే ఫామ్‌లో రండి. ముందు మినిస్టర్‌ను రిప్లై చెప్పనీయండి.

(అంతరాయం)

శ్రీ ఆర్. దామెదరరెడ్డి(తుంగతుర్తి): అధ్యక్షా, ...........(అంతరాయం)

శ్రీ పి. జనార్దనరెడ్డి: అధ్యక్షా, ...............(అంతరాయం)

శ్రీ సిహెచ్. వెంకటరెడ్డి: ప్రభుత్వరంగసంస్థలను సక్రమంగా నడపటానికి అవసరమైన సూచనలు చేస్తాం.

MR. SPEAKER: It is not proper. సభ్యులు ప్రశ్న వేసినప్పుడు ప్రభుత్వం జవాబు చెబుతుంది. Let the Minister complete his reply.

(అంతరాయం)

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి: అధ్యక్షా, దీనిని షార్ట్ డిస్కషన్‌లో చర్చించటానికి నేను రెడీగా ఉన్నాను. గౌరవసభ్యుల సూచనలు చాలా సబబుగా ఉన్నాయి. నేను కూడా షార్ట్ డిస్కషన్ కావాలనే అభిప్రాయంతోనే ఉన్నాను.

శ్రీ ఎమ్.ఎ. గఫూర్: షార్ట్ డిస్కషన్‌కు ఒప్పుకుని మరలా రిప్లై ఏమిటి సర్?

శ్రీ ఎస్. సంతోష్‌రెడ్డి: నాకు అర్థంకావటంలేదు, వారికి మంచి మాటలు చెప్పినా వినే ఓపిక లేదా? మేమేమి చేస్తున్నామో అది కూడా చెప్పాలి కదా? ఆమాత్రం ఓపికలేకుండా ఉంటే ఎట్లా? రెండు మాటలే చెప్పదలచుకున్నాను. షార్ట్ డిస్కషన్ అయిన తరువాత శాసనసభ ఏకగ్రీవంగా మమ్మల్ని అభినందిస్తుంది. మీరెప్పుడు డిస్కషన్ పెడితే అప్పుడు సమాధానం చెప్పటానికి మేము రెడీగా ఉన్నాము. ఇది చాలా తీవ్రమైన సమస్య. మాకు ఉన్న సమాచారం ప్రకారం నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారు.

MR. SPEAKER: Minister for Legislative Affairs, they wanted Short Discussion on the subject. Do you want to add anything to this?

శ్రీ కె. రోశయ్య: మెంబర్స్ అందరూ కోరారు కాబట్టి సమస్య తీవ్రతనుబట్టి మినిస్టర్‌గారు అంగీకరించారు. తమరు బి.ఎ.సి.లో టైమ్ ఫిక్స్‌చేస్తే we can discuss it.

## తక్కువరేట్లకు మెగా ప్రాజెక్టులకు విద్యుచ్ఛక్తి సరఫరా

ప్రశ్న నెం.28 (1487)

శ్రీ పై. రామకృష్ణుడు (తుని)– గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారాః

అ) మెగా ప్రాజెక్ట్‌లకు తక్కువ వడ్డీరేట్లపై విద్యుత్‌ను సరఫరాచేయాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వంవద్ద ఉన్నదా?
ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

**ఆర్థికశాఖామంత్రి (ముఖ్యమంత్రి తరపున)(శ్రీ కె. రోశయ్య):**

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. సుబ్బరాయుడు(నరసపూర్): అధ్యక్షా, గౌరవ మంత్రివర్యుల సమాధానంలో 'లేదు, ఉత్పన్నం కాదు' అని చెప్పారు. ఎన్నోసార్లు గౌరవ ముఖ్యమంత్రిగారు అప్రూవల్ ఇవ్వటం జరిగింది. ఈమధ్య కాలంలో ముఖ్యమంత్రిగారు వెళ్లినటువంటి సి.ఐ.ఐ. సమావేశంలో కానీయండి, మన ఇండస్ట్రీస్ సెమినార్‌లో కానీయండి చాలా క్లియర్‌గా రాజశేఖరరెడ్డిగారు చెప్పారు. ఇండస్ట్రీస్‌కు చీప్‌గా పవర్ సప్లైచేయటానికి ప్రభుత్వం తరపున నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఆవిధంగా సప్లై చేస్తామని మీటింగ్స్‌లో ఖచ్చితంగా చెప్పటం జరిగింది. ప్రభుత్వపరంగా ఇచ్చిన టారిఫ్ ఆర్డర్‌లో, మొన్న ట్రాన్స్‌కో సబ్‌మిట్ చేసిన టారిఫ్‌లో ఇండస్ట్రీస్‌కు సబ్సిడి కంటిన్యూ చేశారు. కాని ఇక్కడ మంత్రిగారు తమ సమాధానంలో సభను తప్పుదోవ పట్టించేవిధంగా ఇండస్ట్రీస్‌కు ఎటువంటి సబ్సిడి ఇచ్చే ఆలోచన లేదని చెబుతున్నారు. ఇది సరైన సమాధానం కాదు కాబట్టి ఖచ్చితమైన సమాధానం చెప్పాలి. ఎస్.సి., ఎస్.టి. సర్వీస్‌లన్నీ డిస్‌కనెక్ట్ చేశారు. ఈనాడు దానిని కూడా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాము. ఆనాడు అందరికీ అవకాశం కల్పించటం జరిగింది. ఎస్.సి., ఎస్.టి. సర్వీసులేవీ కూడా డిస్‌కనెక్ట్ చేయకూడదని ప్రభుత్వాన్ని కోరుతున్నాము. చీఫ్ మినిస్టర్‌గారు గత సమావేశాల్లో చెప్పారు, ఎన్నికల్లో కూడా వాగ్దానం చేశారు. డొమెస్టిక్ వాడకందార్లకు రాయితీలు కల్పిస్తామని చెప్పారు. ఎ.పి.ఇ.ఆర్.సి.కి ప్రతిపాదనలుపెట్టి వచ్చే ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ నెరవేర్చుకుంటుందని చెప్పారు. ట్రాన్స్‌కో, డిస్కంలు ఎ.పి.ఇ.ఆర్.సి.కి సమర్పించిన ప్రతిపాదనల్లో డొమెస్టిక్ సర్వీస్‌కు క్రొత్తగా సబ్సిడి ఇచ్చిన దాఖలాలు కన్పించలేదు.

సర్‌ఛార్జ్ భవిష్యత్తులో ఉండదని ఎన్నికలముందు చెప్పారు. కాని ఈనాడు సర్‌ఛార్జ్ వేశారు. రైతులకు ఇచ్చే ఫ్రీ పవర్ విషయంలో ఇప్పుడు ఆలోచన చేస్తున్నారు. గతంలో చిన్నా, పెద్దా రైతులనే తేడా లేదని చెప్పారు. ఎవరైనా వ్యవసాయమే చేస్తున్నారు కాబట్టి రైతులందరూ ఒక్కటే అని చెప్పారు. ఈ విషయాలన్నింటిపైనా ముఖ్యమంత్రిగారు ఖచ్చితంగా చెప్పారు. ఈ మాటలు ముఖ్యమంత్రిగారు సభలో చెప్పిన విషయం అవాస్తవమా లేదా వాటిని ముఖ్యమంత్రిగారు విరమించుకున్నారా? ఖచ్చితంగా సమాధానం చెప్పండి.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మిత్రులు సుబ్బరాయుడుగారు మరలా అవకాశం వస్తుందో, రాదో అన్న అనుమానంతో అన్ని ప్రశ్నలను ఒక్కసారిగా కలిపి వేద్దామనుకున్నారేమో. ఏదిఏమైనప్పటికీ గౌరవనీయులైన సభ్యులు అడిగిన ప్రశ్న ఒక్కసారి చదవండి. '' మెగా ప్రాజెక్ట్లకు తక్కువ వడ్డీరేట్లపై విద్యుత్‌ను సరఫరాచేయాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వంవద్ద ఉన్నదా'' అనేది ప్రశ్న. దానికి ''లేదండి'' అని సమాధానం చెప్పాము. వారు విద్యుత్‌శాఖామంత్రిగా పనిచేశారు. తెలుగుదేశం ప్రభుత్వం పరిపాలన చేస్తున్న కాలంలో 14-06-2000 నాడు జి.ఓ.ఎమ్.ఎస్.నెం.44, ఫైనాన్స్ అండ్ ప్లానింగ్‌నుండి జారీచేయబడింది. ఇందులో "Government have decided to undertake mega infrastructure projects in the State to attract industrialists and tourists and for overall development of the State. All steps are to be taken to accelerate the pace of sanction in the execution of projects providing transparency at each stage." అధ్యక్షా, మెగాప్రాజెక్ట్‌లు అంటే, ఉదాహరణకు International Convention Centre, International Golf Courts at Hyderabad and Visakhapatnam, Hardware Park, development and modernisation of Bunkingham Canal, Trade Fare Centre , ఇవన్నీ మేము కాదు, మీరు ఇచ్చినవి. అధ్యక్షా, మెగాప్రాజెక్ట్‌లకు కన్‌సెషన్ ఇవ్వటం కాదు. మెగాప్రాజెక్ట్‌లకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుచేసి, పవర్ కనెక్షన్ అక్కడవరకు తీసుకెళ్లి వారికి సరఫరాచేయటమే ప్రధాన ఉద్దేశ్యం. రాజశేఖరరెడ్డిగారు పదేపదే చెబుతుంది ఏమంటే ఇండస్ట్రీస్‌పై ఎక్కువ పెట్టుబడులు పెట్టటానికి ఇండస్ట్రియలిస్ట్స్ ముందుకురావాలని కోరారు. అదేవిధంగా ఇండస్ట్రియల్ సెక్టార్ ఛార్జెస్ కూడా కొంత తగ్గించే ప్రయత్నం చేస్తామని చెప్పారు.

ఉ. 10.20

అధ్యక్షా, వారికి కూడా తెలుసు ట్రాన్స్‌కో కాని, ప్రభుత్వం కాని ఏదైనా ప్రతిపాదనను APERC ముందు ప్రెజెంట్ చేస్తే వారు విని ఫైనల్‌గా అంగీకరిస్తామని చెప్పిన తరువాతనే అది జిఒ అవుతుంది తప్ప నేను చెబితేనో లేక గతంలో ఆ శాఖ మంత్రిగా పని చేసిన ఆయన చెబితేనోవెంటనే అది జి ఒ కాదు. అందువల్ల ప్రభుత్వ ఉద్దేశం ఇండస్ట్రీస్‌కు ఇస్తున్న పవర్ టారిఫ్‌ను కొంతవరకు తగ్గించాలని. అందుకే 4.1 శాతం వరకు పవర్ టారిఫ్‌ను తగ్గించాలనే ప్రతిపాదనను మొన్న ట్రాన్స్‌కో వారు ARRరిపోర్టులో APERC ముందు పెట్టారు.వారు ఫైనల్‌గా ఆర్డర్ ఇవ్వాలి. మార్చి లోపల ప్రభుత్వం కూడా తన ఆలోచనను వినిపిస్తుంది. దరిమిలా ప్రభుత్వ ఇంటెన్షన్ మాత్రం పరిశ్రమలను ఈ రాష్ట్రంలోకొత్తగా నడుపుకనేందుకు, వున్న పరిశ్రమలు మూత వేసుకొని బయటికి వెళ్లే వాతావరణానికి అడ్డుకట్ట వేయడానికి ప్రయత్నం చేస్తున్నాము.దానికీ ఈ మెగా ప్రాజెక్టులకు సంబంధం లేదు. రాష్ట్రంలో ఫార్మా సిటీ డెవలప్ చేస్తున్నాము.వాటర్ ఇస్తున్నాము.బ్రహ్మాండంగా డెవలప్ చేస్తున్నాము. ఇండస్ట్రీస్ రావడానికి ఇబ్బందులు లేకుండా చేయడం కోసం ఇండస్ట్రియల్ నీడ్స్ కోసం ఒక సెంటర్‌నుప్రొవైడ్ చేస్తున్నాము. అంతేకాకుండా లేటెస్ట్‌గా మేము తీసుకున్న ఆలోచన ఈ మెగా ప్రాజెక్టులో ఎవరైనా ఇండస్ట్రీస్ పెట్టడానికి ముందుకొస్తే వారికి కావలసిన పవర్ వారి డోర్‌స్టెప్ వరకు తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నాము. దీనికి కావలసిన యుటిలిటీగురించి, కావలసిన ఖర్చుల గురించిట్రాన్స్‌కో వారినే లోన్స్ రెయిజ్ చేసుకొమ్మనిచెప్పాము. పరిశ్రమలు నెలకొల్పుకున్న వారు బిల్లు పే చేసే సమయం వచ్చేవరకు ఈ జెస్టేషన్ పీరియడ్‌లో ప్రభుత్వం ఆలోన్స్‌పై ఇంటరెస్ట్‌ను భరిస్తుందని చెప్పడం జరిగింది. అయితే ప్రభుత్వం రాష్ట్రంలో ఎక్కువ మంది కొత్తగా పరిశ్రమలునెలకొల్పే విధంగా పారిశ్రామిక వాతావరణాన్ని బాగా పటిష్టపరచడానికి, ఎక్కువ ఇండస్ట్రీస్ రావడానికి కావలసిన ఆలోచనలు అనేకం చేస్తున్నాము. దానిలోభాగంగానే పవర్ టారిఫ్‌ను 4.1 శాతం వరకు తగ్గించే ప్రతిపాదన ట్రాన్స్‌కో వారికి వుంది. దానిపైఈ ప్రభుత్వం వారి రిపోర్టుకు సహాయపడుతుందని చెప్పడం జరిగింది.

శ్రీ కె. సుబ్బరాయుడు: అధ్యక్షా, గౌ.సభ్యులు యనమల రామకృష్ణుడు గారు స్ట్రెయిట్ క్వశ్చన్ అడిగారు. మెగా ప్రాజక్టులకు తక్కువ రేట్లపై విద్యుత్‌ను సరఫరా చేసే ప్రతిపాదన ఏదైనా వుందా, వుంటే ఆ వివరాలేమిటని చాలా క్లియర్‌గా అడిగారు.కాని గౌరవ మంత్రి రోశయ్య గారు సమాధానం చెప్పడంలో ట్విస్ట్ చేయడం కరెక్ట్ కాదు. ట్రాన్స్‌కో సీ ఎం డి రేచల్ ఛటర్జీ గారు ఇటీవల ఒక ప్రెస్ స్టేట్‌మెంట్ ఇవ్వడం జరిగింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో భారి పరిశ్రమలకు ఇచ్చే పవర్ టారిఫ్‌ను 4

శాతానికి తగ్గించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.ఇప్పటికే ట్రాన్స్‌కోకు కాని డిస్కంలకు కాని ప్రస్తుతం ఇస్తున్న సబ్సిడీల వల్ల  పూర్తి స్థాయిలో ఆదాయం రావడం లేదు. అవి లాసెస్‌లోనే మెయిన్‌టెయిన్ అవుతున్నాయి.

ఇటువంటి పరిస్థితులలో టారిఫ్‌ను తగ్గిస్తామని కాని అధనంగా సబ్సిడీలు ఇస్తామని చెప్పడం కాని కరెక్ట్ కాదని మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

అదే విధంగా సి.యం.డి గారు నాలుగు శాతం తగ్గిస్తామని ఏ.పి.ఆర్.ఎ.సికి  రికమండ్ చేసినట్లు చెబుతుండగామంత్రి గారు ఈ సభలో అటువంటి ఆలోచన లేదని  చెప్పడం సరియైనది కాదు.

గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా చాలా క్లియర్‌గాచెబుతున్నారు. వాటర్, ల్యాండ్ తదితర విషయాలతో పాటుగా పవర్ విషయంలో కూడా ఖచ్చితంగా ఇండస్ట్రీస్‌కు తగ్గిస్తామని చాలా క్లియర్‌గా  అనేక సమిట్స్‌లో చెప్పడం జరిగింది.  అదే విధంగా ఇప్పుడు ఎస్.సి, ఎస్.టిహేబిటేషన్స్‌కు ఇస్తున్న పవర్‌కన్‌జంప్షన్‌నుకూడా  తీసివేయడం జరిగింది.  (మైక్ కట్ అయింది)

శ్రీ కె. రోశయ్య:  అధ్యక్షా, గౌరవ సభ్యులు సుబ్బారాయుడు గారు  నేను చెప్పింది అర్థం చేసుకోకుండా మాట్లాడుతున్నారు.  మీరు జారీ చేసిన జి.ఒను పంపిస్తాను మేరే  ఒకసారి చదువుకోండి.  మెగా ప్రాజెక్టులంటే ఏమిటో దాని డెఫినెషన్ ఒకసారి చూసుకోమనండి.మెగా ప్రాజెక్టులకు సంబంధించి పవర్ ఇచ్చే ప్రశ్నే లేదు.  మెగా ప్రాజెక్టులు అనేవి వారి కాలంలోనే ఇచ్చారు. మేము  కొత్తగా ఇండస్ట్రీస్ వచ్చేందుకు, వున్న పరిశ్రమలు మూతపడకుండా వుండేందుకు గాను పవర్ టారీఫ్‌ని 4.1 శాతం వరకు తగ్గించడానికి  ప్రయత్నిస్తున్నామని చెప్పాను. మొన్న 30వ తేదీనాడు ట్రాన్స్‌కో పవర్ టారిఫ్‌ను 4.1 శాతానికి తగ్గించడానికి నిర్ణయం తీసుకుని ARR  రిపోర్టును APERCకి ప్రతిపాదనలు పంపినట్లు చెప్పాను. మీరు వేసిన ప్రశ్న మెగా ప్రాజెక్టులకు సంబంధించినది. మెగా ప్రాజెక్టులు మీరు ఇచ్చిన దానినే నేను చదివి వినిపించాను. కొత్తగా నేను దానినేమీ మార్చలా. మీరు చేసిన వాటినే పూర్తిగా కొనసాగిస్తున్నాము తప్ప కొత్తగా దానిని మేము మార్చలేదు.

## అనుసూచిత ప్రాంతాల జాబితాలో గిరిజన గ్రామాలను చేర్చుట

ప్రశ్న నెం. 20( 1581)

శ్రీ జి.ఎస్.ఎస్. శివాజీ (సోంపేట)- గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

అ. అధికా శాతం గిరిజనులు నివసిస్తున్న గ్రామాలను షెడ్యూలు ప్రాంతాల జాబితాలో చేర్చలేదనే మాట వాస్తవమేనా ?

ఆ. సవివరమైన సర్వేను నిర్వహించిన తరువాత షెడ్యూలు ప్రాంతాల జాబితాలో వాటిని చేర్చవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి ఒక సిఫారసు చేసిన మాట వాస్తవమేనా?

ఇ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**ముఖ్యమంత్రి గారి తరఫున సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు (శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్):**

అ. అవునండీ.

ఆ. అవునండీ.

ఇ. ఈ విషయం కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉంది.

శ్రీ జి.ఎస్.ఎస్. శివాజి: అధ్యక్షా, మంత్రి గారు రెండెంటికి సమాధానమిస్తూ అవునండీ అని, ఈ విషయం కేంద్ర ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పారు. అయితే ఏయే గ్రామాలు షెడ్యూల్డ్ ప్రాంతాల జాబితాలో చేర్చారో, ఏ గైడ్‌లైన్స్ ప్రకారం వాటిని సిఫారసు చేశారో ఆ వివరాలు శాసనసభ్యులందరికీ ఇచ్చినట్లయితే శాసనసభ్యులు వాటిలో కవర్ కాని అంశాలను పరిశీలించి మళ్లీ సిఫారసు చేయడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి ఆ వివరాలను జిల్లాల వారీగా, మండలాల వారీగా తెలియజేస్తారా అని అడుగుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ అధ్యక్షా, రాష్ట్రంలో 1983లో 805 గ్రామాలను షెడ్యూల్డ్ గ్రామాలుగా ప్రకటించాలని గవర్నమెంట్ అఫ్ ఇండియాకు పంపించడం జరిగింది. అయితే, 1985లో అమలులో ఉన్న తాలుకాల పరిధిని మార్చి మండలాలుగా చేయడం వల్ల ఆ ప్రపోజల్ రిటర్న్ వచ్చింది. మళ్లీ వాటిని మండలాల ప్రాతిపదికన తయారు చేసి 1990లో గవర్నమెంట్ అఫ్ ఇండియాకి పంపించడం జరిగింది.

మళ్లీ వాటిపై చాలా వివరాలు కావాలని అడగడంతో వాటిని నివృత్తి చేయడం జరిగింది. అది ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం వద్ద పెండెంగ్‌లో ఉంది.

పోతే, వారు అడిగిన వాటిలో జిల్లాల వారీగా నా దగ్గర సమాచారం ఉంది. ఏయే గ్రామాలను షెడ్యూల్డ్ గ్రామాలుగా ప్రకటించారన్న సమాచారం నా దగ్గర ఉంది. వాటిని గౌరవసభ్యులకు పంపించడం జరుగుతుంది.

## స్వల్పవ్యవధి ప్రశ్నలు

## విద్యావాలంటీర్ల భర్తీ

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 30-బి(1867 హెచ్)

శ్రీ కొమ్మూరి ప్రతాప రెడ్డి (చేర్యాల)- గౌరవనీయులైన పాఠశాల విద్యాశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ. విద్యార్థుల సంఖ్యను బట్టి కాకుండా తరగతులు, సబ్జెక్టుల సంఖ్య ఆధారంగా పాఠశాలల్లో విద్యావాలంటీర్లను నియమించుకోవాలనే ప్రతిపాదన ఏదైనా ఉందా;

ఆ. అయితే, ఇది ఎప్పటిలోగా అమలులోకి వస్తుంది?

**పాఠశాల విద్యాశాఖా మంత్రి (శ్రీమతి ఎస్. రాజ్యలక్ష్మి):**

అ. లేదండీ, గతంలో మాదిరిగా, విద్యార్థుల సంఖ్య, సబ్జెక్టు అవసరాల ఆధారంగా విద్యావాలంటీర్లను కాంట్రాక్టు పద్ధతిపై నియమించుకోవడమవుతున్నది.

ఆ. ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ కె. ప్రతాప రెడ్డి: అధ్యక్షా, దాదాపు ప్రైమరీ మరియు హైస్కూళ్లలోని ప్రభుత్వ టీచర్ల పోస్టులను ఫిలప్ చేయకుండా విద్యా వాలంటీర్ల వ్యవస్థను ఇంప్లిమెంట్ చేయడంజరుగుతున్నది. ఈ విద్యా వాలంటీర్లను కూడా మిడిల్ ఆఫ్ ది ఇయర్‌లో అమలు చేయడం వల్ల విద్యార్థుల చదువు పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. అందువల్ల వాళ్లను ఫ్రం ది బిగినింగ్ కొనసాగించవలసిన అవసరముంది. పైగా, పైగా ఎక్కువ విద్యార్హతలున్న విద్యావాలంటీర్లకు కేవలం నెలకు వెయ్యి రూపాయలను మాత్రమే చెల్లిస్తున్నారు. ఈనాడు ఏ మాత్రం విద్యార్హతలు లేని లేబర్ నెలకు రెండు వేల రూపాయలను సంపాదించే పరిస్థితి ఉంది. కాబట్టి ఈ విద్యా వాలంటీర్లకు నెలకు వెయ్యి రూపాయలకన్నా ఎక్కువ చెల్లించవలసిన అవసరముంది.
ఉ 10.30

ఇక మూడవ విషయమేమంటే – ఒక స్కూల్‌లో దాదాపు ఐదవ తరగతి వరకుంటే , ఆ స్కూల్ స్ట్రెంగ్త్‌ను ఆధారంగా చేసుకుని విద్యా వాలంటీర్లను ఇస్తున్నారు గాని క్లాస్‌లను ఆధారంగా చేసుకుని ఇవ్వడం లేదు. ఉదాహరణకు ఒక్కొక్క క్లాసులో పది మంది చొప్పున ఐదవ క్లాసు వరకు యాభై మంది విద్యార్థులుంటే కేవలం ఒక్క విద్యా వాలంటీర్‌ను మాత్రమే ఇస్తున్నారు. దాని వల్ల అటు విద్యార్థులకు పాఠాలు అర్థం కాకపోవడం, ఇటు విద్యా వాలంటీర్లకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కాబట్టి total strength of the School ను దృష్టిలో పెట్టుకుని కాకుండా, క్లాసును ఒక యూనిట్‌గా తీసుకుని classwise గా విద్యా వాలంటీర్లను ఎపాయింట్ చేయాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను బట్టి విద్యా వాలంటీర్ల నియామకం జరపడం ఆనవాయితీగా జరుగుతోంది. 2004-2005 సంవత్సరంలో విద్యా వాలంటీర్లను నియమించేందుకు జిల్లా విద్యాశాఖాధికారులకు ఆగస్ట్,2004 లో ఆదేశాలు జారీ చేయడం జరిగింది. గౌరవ సభ్యులు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల కొరత ఎక్కువగా వుంది, అందువల్ల విద్యా వాలంటీర్లను ఇస్తున్నారని అన్నారు. కోర్టులో కేసుల పెండింగ్, రిక్రూట్‌మెంటుపై నిషేధం తదితర కారణాల వల్ల టీచర్ల నియామకం జరపలేని ఇబ్బందికర పరిస్థితుల్లో, పిల్లలకు అసౌకర్యం కలుగకూడదనే ఆలోచనతో విద్యా వాలంటీర్లను నియమించమని మనం ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

అదే విధంగా స్కూల్ స్ట్రెంగ్త్‌ను బట్టి కాకుండా క్లాస్ స్ట్రెంగ్త్‌ను బట్టి విద్యా వాలంటీర్లను ఇవ్వాలని గౌరవ సభ్యులు సూచించారు. విద్యా వాలంటీర్ల నియామకానికి సంబంధించి మనం కొన్ని నార్మ్స్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ప్రాథమిక పాఠశాలలో 99 వరకు విద్యార్థులుంటే రెగ్యులర్ టీచర్ ఎవ్వరూ లేకపోతే ఇరువురు విద్యావాలంటీర్లను నియమించుకోవచ్చని మనం చెప్పడం జరిగింది. అదే విధంగా 99 విద్యార్థుల లోపుంటే ఒక రెగ్యులర్ టీచర్ ఉంటే ఆ టీచర్‌తోబాటు ఒక విద్యా వాలంటీర్‌ను నియమించుకోవచ్చని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అలాగే నార్మ్స్ ప్రకారం నూరు నుంచి నూట ముప్పై తొమ్మిది మంది విద్యార్థుల లోపుంటే రెగ్యులర్ టీచర్‌తోబాటు ముగ్గురు విద్యా వాలంటీర్లను నియమించుకోవచ్చని ఆదేశాలు ఇచ్చాం . కావాలంటే గౌరవ సభ్యులకు ఆ వివరాలు అందజేస్తాను .

మిస్టర్ స్పీకర్ : మీరు సర్క్యులేట్ చేయండి.

శ్రీమతి ఎన్. రాజ్యలక్ష్మి : క్లాసులను బట్టే కాకుండా సబ్జెక్టులను బట్టి కూడా విద్యా వాలంటీర్ల నియామకం జరుపుతున్నాం ఇప్పుడు . అదే విధంగా అప్పర్ ప్రైమరీ స్కూల్స్‌లో విద్యార్థుల సంఖ్య, రెగ్యులర్ టీచర్ల అందుబాటును దృష్టిలో ఉంచుకుని విద్యా వాలంటీర్ల నియామకం చేపట్టడం జరుగుతుంది. విద్యా వాలంటీర్లకు వెయ్యి రూపాయలు మాత్రమే ఇస్తున్నారు, దాన్ని పెంచే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి వుందా అని గౌరవ సభ్యులు అడిగారు . అదేవిధంగా స్కూల్ ఓపెన్ చేసిన నాటి నుంచి వారికి జీతాలు ఇవ్వడం లేదనే విషయాన్ని గౌరవ సభ్యులు మా దృష్టికి తీసుకొచ్చారు. విద్యా సంవత్సరం మొదలైన

తర్వాత పిల్లల సంఖ్య ఎలా వుంటుంది, పిల్లల హాజరు ఎలా వుంటుంది, టీచర్స్ అవసరమా లేదా అన్న విషయాన్ని చూసి, రెండు నెలల తర్వాత ఈ విద్యా వాలంటీర్లను నియామకం చేయడం జరుగుతుంది. ఒక విద్యా సంవత్సరంలో దాదాపు పది నెలలు మాత్రమే వారిని తీసుకోవడం జరుగుతుంది. ఇక వారి జీతాలను పెంచే విషయం మన పరిధిలో లేదు, ఆ నార్మ్స్ మనవి కావు. వారి జీతాలను డిపిఇపి, ఎస్ఎస్ఐ ఫండ్స్ నుంచి బేర్ చేస్తున్నాం . వాళ్లు ఒప్పుకుంటే కొంచె పెంచే విషయాన్ని పరిశీలిస్తాం . మన వైపునుంచి మాత్రం ప్రపోజల్స్ పంపిస్తున్నాం .

## ఆంధ్రప్రదేశ్ రైట్ టు హియరింగ్ సొసైటీ స్థాపన

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం . **30-ఎ(1867-ఆర్)**

**సర్వశ్రీ ఎస్. కిరణ్‌కుమార్ రెడ్డి(వాయల్పాడు), ఎస్ . మనోహర్(తెనాలి), పి . సత్యనారాయణ (పెనుగొండ)- గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః**

అ) జనాభాలో 5శాతం మంది వినికిడి లోపం, మాట్లాడ లేకపోయే సమస్యలతో బాధపడుతున్నారన్న మాట వాస్తవమేనా?

ఆ) పాఠశాలలకు వెళ్లే పిల్లలలో 10 నుండి 15 శాతం మంది వినికిడి లోపం, మాట్లాడలేక పోయే సమస్యలతో బాధ పడుతున్నందున మధ్యలో చదువులు మానివేస్తున్న మాట కూడా వాస్తవమేనా?

ఇ) అయితే, ఆంధ్రప్రదేశ్ రైట్ టు సైట్ సొసైటీ మాదిరిగానే వినికిడి సమస్య గల వారి కోసం ఏ.పి. రైట్ టు హియరింగ్ సొసైటీ ని ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు ఏమైనా ప్రభుత్వం వద్ద వున్నాయా?

**ఆర్థిక శాఖామాత్యులు (ముఖ్యమంత్రిగారి తరపున)(శ్రీ కె. రోశయ్య)ః**

అ) అవునండీ

ఆ) అవునండీ

ఇ) వినికిడి సమస్య గల వారికి సేవ చేయడానికి ఏ.పి. రైట్ టు హియరింగ్ సొసైటీ ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వుంది.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిః అధ్యక్షా, చెవిటి వారి సమస్యను తొందరగా ఐడెంటిఫై చేస్తే 78 శాతం వరకు దాన్ని రెక్టిఫై చేయడానికి ఆస్కారం వుంది. ఏవిధంగానైతే అంధులకు సంబంధించి ఏ.పి. రైట్ టు సైట్ సొసైటీ వుందో అదే మాదిరిగా చెవిటి వారికి కూడా ఏ.పి. రైట్ టు హియరింగ్ సొసైటీ కావాలన్న విషయం ప్రభుత్వం దగ్గర చాలా రోజుల నుంచి పెండింగులో వుంది. 1999 లో డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ప్రపోజల్స్ పంపించినా అది ప్రభుత్వం దగ్గర పెండింగులో వుందని చెప్పడం జరిగింది. ఈ చెవిటితనం వల్లే స్కూల్ పిల్లల్లో ఎక్కువ మంది డ్రాపవుట్స్ వున్నారని స్టాటిస్టిక్స్ చెబుతున్నాయి కాబట్టి ప్రభుత్వం తక్షణమే ఈ విషయంపై చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఈ చెవిటితనం సమస్యను గత తెలుగుదేశం ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోలేదు. ఏ.పి. రైట్ టు హియరింగ్ సొసైటీని ఏర్పాటు చేసినట్లయితే చెవిటితనం సమస్యను పరిష్కరించేందుకు

అవసరమైన నిధులను సెంట్రల్ గవర్నమెంటు నుంచి, అదే విధంగా ఇంటర్నేషనల్ ఫండ్స్‌ను మొబలైజ్ చేయడానికి ఆస్కారం వుంది. కావున ఎంత త్వరగా ఈ సొసైటీని మీరు ఏర్పాటు చేయగలుగుతారో స్పష్టంగా చెప్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన ప్రతి మాటతో నేను ఏకీభవిస్తున్నాను. దీనిపై ప్రభుత్వం తరపున సత్వరమే ఒక నిర్ణయం తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాం . మన రాష్ట్రంలో రైట్ టు సైట్ సొసైటీ ఏ తరహాలోనైతో ఏర్పాటు చేయబడిందో, అదే లైన్స్‌లో రైట్ టు హియరింగ్ సొసైటీని కూడా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. దీనిపై ప్రభుత్వం ఫైనల్ డెసిషన్ త్వరలో తీసుకుంటుంది.

శ్రీ పి. సత్యనారాయణ : అధ్యక్షా, హియరింగ్ సమస్య స్కూల్ పిల్లలలో ఎక్కువగా వుంది. ప్రతి మూడు నెలలకొకసారి బడి పిల్లలకు సంబంధించి మెడికల్ చెకప్స్, టెస్ట్‌లు చేయాలని మన విద్యా విధానంలో వుంది. కాని అటువంటి పరీక్షలు ఎక్కడా జరగడం లేదు. బడి పిల్లలకు హియరింగ్ సమస్య వుంటే దాన్ని చెక్ చేసి సరిచేయవలసిన బాధ్యత మన మీద వుంది. ప్రతి మూడు నెలలకు తప్పకుండా బడి పిల్లలకు మెడికల్ చెకప్స్, టెస్టులు చేస్తే వారికేమైన హియరింగ్, సైట్ తదితర సమస్యలుంటే బయటపడతాయి, అప్పుడు వాటిని సరిచేయడానికి అవకాశం వుంటుంది. ఆవిధంగా చేస్తే బాగుంటుందని నా ఆలోచన. హియరింగ్ సమస్యకు సంబంధించి రాష్ట్రంలో ఒక సొసైటీని తప్పకుండా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, పీరియాడికల్‌గా పాఠశాలల్లోని బాలబాలికలకు మెడికల్ చెకప్స్ జరగాలని నిబంధనలలో వుంది. ఈ నిబంధన అమలు కాని చోట అమలు జరపడానికి ప్రభుత్వం తరపున ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. SPEAKER : Now, let us get into Zero Hour.

## జీరో అవర్

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (నందిగామ): అధ్యక్షా, కృష్ణా డెల్టాకు గత రెండు సంవత్సరాలుగా శ్రీశైలం రిజర్వాయర్ నుంచి అతి తక్కువ నీరు రావడం వల్ల, 224 టిఎంసిలలో 150 టిఎంసిలు మాత్రమే రావడం వల్ల దాళ్వా పంటలు వేసుకోలేక పోయాం . ఈ సంవత్సరం శ్రీశైలం రిజర్వాయర్‌కు 500 టిఎంసిల నీరు వచ్చినప్పటికీ సాళ్వా పంటకు సంబంధించి 162 టిఎంసి లలో 71 టిఎంసిలు మాత్రమే వాడుకోవడం జరిగింది. ఈరోజు దాళ్వా పంటకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయకపోవడం వల్ల తీర ప్రాంతాలైన అవనిగడ్డ, ముదినేపల్లి, కైకలూరు, బంటుమిల్లి, బందర్ తదితర ప్రాంతాలలోని రైతాంగం అంతా కూడా అయోమయంలో వున్నారు. 156 టిఎంసిల నీరు వచ్చినప్పటికీ ఈ ప్రభుత్వం రెండవ పంట దాళ్వాకు ఎందుకు నీరు ఇవ్వడం లేదు? ఇది గుడ్డి ప్రభుత్వం, మూగ ప్రభుత్వం, చెవిటి ప్రభుత్వం . రాజశేఖర్‌రెడ్డి గారు అవనిగడ్డ నుంచి విజయవాడ వరకు .............

(అధికార పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. శ్రీశైలం దగ్గర పోతిరెడ్డి రెగ్యులేటర్ ద్వారా 53 టిఎంల నీరు తీసుకెళ్లారు. ఈవిధంగా తీసుకెళ్లి ఆ ప్రాంతంలో మీరు ఏ మేరకు ఆయకట్టు డెవలప్ చేసి నీరు ఇచ్చారు? ఈరోజు 162 టిఎంసి లలో మేము వాడుకుంది 71 టిఎంసిలు మాత్రమే . దాళ్వా పంటకు సంబంధించి ప్రభుత్వం ఎందుకు స్పష్టమైన ప్రకటన చేయడం లేదు?

రెండు పంటలకు నీరిస్తాం, రెండు ఓట్లు వేయండని మాప్రాంతంలో ఆనాడు చెప్పారు. మాప్రాంతంలో డెల్టా పరిరక్షణ నాయకులు, పదిహేను మంది శాసనసభ్యులు కూడా గత సంవత్సరం శ్రీశైలం డ్యాములో అతి తక్కువ నీరున్నప్పటికీ ప్రకాశం బ్యారేజీ మీద పోరాటాలు చేశాం . కాని ఈనాడు తమ పదవుల పరిరక్షణ కోసం, ముఖ్యమంత్రి మెప్పు కోసం వాళ్లేమీ మాట్లాడడం లేదు.

ఉ.10.40

అధ్యక్షా, ............/మాట్లాడుతూ మధ్యలో సభలో ప్లేకార్డు ప్రదర్శించారు./

/అంతరాయం/

మిస్టర్ స్పీకర్ః మీ ప్లీ ఏమిటో చెప్పండి. మీరు మాట్లాడుతూ ప్లేకార్డ్ పట్టుకోవడం బాగాలేదు. దిసీజ్ బాడ్ ప్రాక్టీస్.

శ్రీ డి. ఉమా మహేశ్వరరావుః అధ్యక్షా, మొన్న కృష్ణా డెల్టాలో వరి సాగు తప్ప వేరే సాగుకు అవకాశం లేదు. మొన్న ముఖ్యమంత్రిగారు విజయవాడ వచ్చినప్పుడు డెల్టాకు, దాళవాకు నీళ్లు ఇస్తామని చెప్పారు. .................

/అంతరాయం/

MR. SPEAKER: What is your question? You are not supposed to raise placards. This is a bad practice. You have made your point. Now, take your seat.

శ్రీ పి. లక్ష్మయ్యః గౌరవ సభ్యులు ప్రస్తావన చేయకుండా ఆరోపణ చేస్తున్నారు. ఏదేమైనా గతంలో ప్రభుత్వం దీని గురించి స్టేట్‌మెంట్ కూడా ఇచ్చింది. వారి ప్రస్థావనను మరోసారి పరిశీలిస్తాము.

/వరి వేసుకుంటే ఉరి, రెండు పంటలకు నీరు ఇస్తామన్న వాగ్ధానాలు నిలుపుకోవాలి, దాళ్వా సాగుకు నీరు ఇవ్వాలి అనే ప్లేకార్డులను తెలుగుదేశం సభ్యులు సభలో ప్రదర్శిస్తూ వెల్‌లోకి వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు. /

/శ్రీ అచ్చన్నాయుడు, శ్రీ డి.ఉమా మహేశ్వరరావు, శ్రీ బంజ్ దేవ్, శ్రీ బలరామ్ తదితరులు వెల్‌లోకి వచ్చి అంతరాయం కలిగించసాగారు./

మిస్టర్ స్పీకర్ః మీరు చెప్పారు కదా. I am sorry, this will not be allowed. This is not a right procedure. మీకు అవకాశం ఇచ్చాను. మీరు చెప్పారు. ఇదేమి సాంప్రదాయం? What is this? మీరు జీరో అవర్‌లో రెయిజ్ చేశారు. The Government has reacted to it. మీరు ప్రొటెస్ట్ తెలిపే విధానం ఇది కాదు. You cannot take away the right of other Members. I request the senior Members to advise the Member. This is a bad practice. జీరో అవర్‌లో ఇటువంటి పద్ధతులుండవండీ. జవాబు చెప్పారు. ప్లీజ్ గో టు యువర్ సీట్స్. మీరు మీ మీ సీట్లకు వెళ్లి కూర్చోండి. మీరు వెళ్లి కూర్చోండి నేను చెబుతాను. (Addressing the T.D.P. Members) I request one of the senior Members to please advise the Members. జీరో అవర్‌కు ఒక సాంప్రదాయం ఉంది. మీరు సబ్జెక్ట్ రెయిజ్ చేశారు. జీరో అవర్‌లో సబ్జెక్ట్ రెయిజ్ చేసిన తరువాత the Minister concerned will make a note of it. This is a practice, which has been carrying on. I request all the Members to cooperate with me.

శ్రీ ఎమ్.ఎ.గఫూర్: అధ్యక్షా, వాళ్లకు సభ మీద ఇంట్రస్ట్ లేదు. అల్లరి చేయడం కోసం వచ్చినట్లున్నారు. మాకు సమస్యలున్నాయి. చెప్పనివ్వకుంటే ఎలా? మా నోరు నొక్కితే ఎలా? ఏమి పద్ధతి సర్?

శ్రీ ఎన్.నర్సింహయ్య: అధ్యక్షా..........

/అంతరాయం/

శ్రీ ఎమ్.ఎ.గఫూర్: అధ్యక్షా.........

MR. SPEAKER: I request all the Floor Leaders or some senior Members of each party to be present in zero hour to regulate the proceedings. This is not the way because zero hour is very clear. జీరో అవర్‌లో మీరు లేవనెత్తిన అంశంపై ప్రభుత్వం స్పందిస్తుంది. దాని పైన they will make a note and get back to the Member. ఇంత కంటే ఎక్కువ రెయిజ్ చేయాలంటే you have to give notice.

/తెలుగు దేశం సభ్యులు వారి వారి సీట్లకు వెళ్లి కూర్చున్నారు./

శ్రీ ఎమ్.ఎ.గఫూర్: అధ్యక్షా, ఇది హయ్యర్ ఎడ్యుకేషన్ మినిస్టర్ గారికి సంబంధించిన సమస్య. ఈ రాష్ట్రంలో ఎయిడెడ్ కాలేజీలలో ఉండే అన్‌ఎయిడెడ్ లెక్చరర్స్ పదిహేను, ఇరవై సంవత్సరాల నుండి పనిచేస్తున్నారు. ఎయిడెడ్ కాలేజీలలో సుమారు పదిహేను వందలు రిటైర్డ్ వేకెన్సీలున్నాయి. ఎయిడెడ్ టీచింగ్ పోస్టులలో ఉన్న వారు రిటైర్ అవుతున్నారు. వారి స్థానంలో మరల ఎయిడ్ ఇవ్వడం లేదు. దాని వల్ల అన్‌ఎయిడెడ్ లెక్చరర్లు పెరిగిపోతున్నారు. విద్యా విధానాన్ని అభివృద్ధి చేయడం కోసం చాలా స్వచ్ఛంద సంస్థలు ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్సును పెట్టారు. గవర్నమెంట్ ఇంతకు ముందు కొన్ని సమస్యలు చూసిన తరువాత ఎయిడ్ అడ్మిట్ చేసే ఒక పద్ధతి ఉంది. అన్ ఎయిడెడ్ పోస్టులలో ఉండే లెక్చరర్స్ సఫర్ అవుతున్నారు. గత ప్రభుత్వ అమానుషంగా వ్యవహరించింది. వారిని రెగ్యులరైజ్ చేయలేదు. గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇవ్వడం లేదు. ఆ రోజులలో చాలా యాజిటేషన్సు జరిగాయి. కొత్త ప్రభుత్వం మీద ఆశతో ఉన్నారు. ఎమ్.ఎ., ఎమ్.ఫిల్ చదివిన వారు ఇందిరా పార్కు దగ్గర నిన్న వీదులు ఊడ్చి తమ బాధను ప్రభుత్వానికి చెబుతున్నారు. ఈ రోజు వారు బూట్‌పాలిష్ చేసి వారి నిరసనను వ్యక్తం చేస్తున్నారు. వారి యొక్క నిరసనను ప్రభుత్వం పట్టించుకోకుండా ముందుకు పోతే నాలెడ్జ్ సొసైటీ ఎక్కడ ఏర్పడుతుంది? ఎమ్.ఎ., ఎమ్.ఫిల్. చదివిన వారు వీదులు ఊడ్చి తమ బాదలు చెప్పుకుంటున్నారు. ఎయిడెడ్ కాలేజీలలో ఉండే అన్ ఎయిడెడ్ పోస్టులను రెగ్యులరైజ్ చేయండి. వారు ఇరవై సంవత్సరాల నుండి రు.1500లకే పని చేస్తున్నారు. ఇది మానవత్వ సమస్య. కేవలం టెక్నికల్ ఇష్యూ కాదు. వారు ఆందోళన చేసిన తరువాత గత ప్రభుత్వం చేస్తామని అంగీకరించింది. కాని సంతకాలు చేయకుండా ఇళ్లకు వెళ్లారు. ఇప్పుడు కొత్త ప్రభుత్వం వచ్చింది. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో ఒక పాలసీ డెసెషన్ తీసుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటేశ్వరరావు: గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము. తప్పకుండా పరిశీలిస్తాము.

/అంతరాయం/

శ్రీ ఎమ్.ఎ.గఫూర్: గవర్నమెంట్‌ను స్పందించమనండి. ఒక మీటింగ్ పెట్టమనండి.

MR. SPEAKER: I will ensure that the reply comes to you.

శ్రీ సి. వెంకట రెడ్డిః అధ్యక్షా, జీరో అవర్‌కు సంబంధించిన గతంలో చేసిన డిమాండ్సుకు ఇప్పటి వరకు ఆన్సర్స్ రాలేదు. ఆ ఆన్సర్స్ ఇప్పించండి. ఇది వరకు దీనికి సంబంధించి మీకు ఒక రిప్రజంటేషన్ ఇచ్చాను. ఇప్పుడు మున్సిపల్ శాఖకు, పంచాయితీ శాఖకు సంబంధించిన రెండు కేసులు.

ఉ.10.50

అధ్యక్షా, మన రాష్ట్రంలోని మునిసిపాలిటీలలో పనిచేసే పారిశుధ్య సిబ్బంది గత ఆరు మాసాలుగా జీతాలు లేకుండా అనేక ఇబ్బందుల పాలౌతున్నారు. మునిసిపాలిటీలలో పనిచేసే ఉద్యోగులు మాత్రం ప్రతి నెలా ఫస్ట్, సెకండ్‌కి రెగ్యులర్‌గా జీతాలు తీసుకుంటున్నారు కాని పారిశుద్ధ్య సిబ్బందికి మాత్రం వేతనాలు ఇవ్వనటువంటి పరిస్థితి వుంది. అంతేగాకుండా ఈ రోజున మునిసిపల్ పరిపాలనా సంస్కరణల సహాయ పథకం ఒకటి ఈ నెలలో నలభై రెండు మునిసిపాలిటీలలో ప్రారంభించారు. ఈ పథకం శానిటేషన్, ఆరోగ్యం, లైటింగ్ నిర్వహణ తదితర అనేక అంశాలలో రెగ్యులర్ ఉద్యోగులను తొలగించి ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణ చేసేందుకు ఉద్దేశింపబడిన సంస్కరణలు. ఇవి ఆమోదయోగ్యం కావు. కార్మికుల, ఉద్యోగుల పొట్టగొట్టి కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకు ఉద్దేశింపబడినది. దయచేసి దీనిని సమీక్షించండి, నిరాకరించండి. గత ప్రభుత్వం కాంట్రాక్టీకరణ ప్రవేశ పెట్టింది కాబట్టి మీరు కూడా దానిని కొనసాగించడం సరైంది కాదు. అందువల్ల వున్నటువంటి ఉద్యోగులకు ప్రతి నెలా జీతాలు ఇవ్వండి. వారి భద్రతను కొనసాగించండి. కాంట్రాక్ట్ విధానం కాకుండా ప్రభుత్వ రంగ సంస్థలలో ఈ మునిసిపాలిటీ ఉద్యోగులను కొనసాగించాలనేది తమ ద్వారా ప్రభుత్వాన్ని, మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు ః అధ్యక్షా, నోట్ చేసుకున్నాను.

SRI AKBARUDDIN OWAISI(Chandrayanagutta): Speaker Sir, the twin cities of Hyderabad and Secunderabad are facing acute and severe shortage of drinking water. Water is being supplied from Himayatsagar, Osman Sagar, Singur and Krishna. The total demand of the twin cities is 230 MGD. The Metropolitan Water Supply Department is claiming that they are drawing water 120 MGD, 15 MGD and 45 MGD from Singur, Osmansagar and Krishna respectively whereas the actual drawal of water is 100 MGD, 7 MGD and 30 MGD respectively. Himayatsagar has alredy dried. When the Water Supply Department was claiming 180 MGD, it was actually supplying 137 MGD every day. There is a shortfall of 93 MGD. So, the old city is facing a lot of problem and the areas so facing are Khadipura, Shalibanda, Ganganagar, Yakutpura, Ahmednagar, Chandrayana Gutta, Talabkatta, Riyasatnagar, Khairtabad, Musheerabad and Himayatnagar. It is a problem of twin cities. It is a very serious problem. Himayatsagar has already dried and the Water Supply Department says that water available in Osmansagar is only for 15 days and after 15 days it will go dried. There is a plan for second and third phases of Krishna water.

I request the Hon'ble Minister for Munjicipal Administration through you to call for a meeting with all the MLAs of twin cities.

SRI KONERU RANGA RAO: Noted. I will convene a meeting.

SRI AKBARUDDIN OWAISI: Let him convene during the period of this Session itself.

SRI KONERU RANGA RAO: I will hold a meeting during this Session.

శ్రీ నారాయణరావు పటేల్ ః అధ్యక్షా, మీ ద్వారా భారీ, నీటి పారుదల శాఖా మాత్యులను కోరేదేమిటంటే మా సుద్దవాగు ప్రాజెక్టు దాదాపుగా పూర్తయింది కాని నష్టపరిహారం ఇంకా గ్రామాలకు చెల్లించలేదు. ఆగస్ట్ మాసంలోని రాజీవ్ పల్లెబాటలో

సర్వస్వం కోల్పోయిన వారిని తక్షణమే ఆదుకోవాలని ముఖ్యమంత్రి గారు ఆదేశాలు జారీ చేశారు కాని అధికారుల అలసత్వం కారణంగా ఇంతవరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు. కావున దయచేసి త్వరలోనే భూములు సర్వస్వం కోల్పోయిన వారికి నష్టపరిహారం తొందరలో ఇప్పించాలని కోరుతున్నాము.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య ః గౌరవసభ్యుల సూచన నోట్ చేసుకొని, త్వరలో దానిమీద యాక్షన్ తీసుకుంటాము.

శ్రీ జి. కిషన్ రెడ్డి ః అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జస్టిస్ పి. రామచంద్ర రాజ్ కమీషన్ ఆధారంగా అధ్యయనం చేసి యస్.సి.లకు సంబంధించినటువంటి ఉద్యోగ నియామకాలలో ఏబిసిడి వర్గీకరణ చేసి, మనం చట్టం చేయడం జరిగింది. 1990వ సంవత్సరం ఏప్రియల్‌లో ఇదే శాసనసభలో విస్తృతంగా చర్చ జరిపి అన్ని రాజకీయపార్టీలు ఏకగ్రీవంతో ఆరోజున తీర్మానమును ఆమోదించడం జరిగింది. అదే విధంగా 2000 సంవత్సరం ఏప్రియల్‌లో ఏబిసిడి లుగా వర్గీకరణ ఇస్తూ ఇదే అసెంబ్లీలో చట్టం చేయడం జరిగింది. 1999వ సంవత్సరం నవంబరు 30వ తేదీన ఏదైతే మనం చట్టం చేయబోతున్నామో దానికి రాష్ట్రపతి గారి అనుమతి తీసుకోవడం జరిగింది. కాబట్టి ఏబిసిడి వర్గీకరణ ఎవరికీ వ్యతిరేకం కాదు. ఎవరి జనాభా ఎంత వుందో ఆ జనాభాకు అనుకూలంగా వారికి అధికారాలు, హక్కులు చేయవలసినటువంటి అవసరం వుందని చెప్పి ఆ రోజున మనందరమూ ఏకాభిప్రాయంనకు వచ్చాము. కాని దురదృష్టం ఏమిటంటే నవంబరు 5,2004 నాడు సుప్రీం కోర్టు ఈ విషయంలో పార్లమెంట్‌కు మాత్రమే అధికారముంది, అసెంబ్లీకి లేదని చెప్పి తీర్పు ఇవ్వడం జరిగింది. కాబట్టి తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చడం కోసం తమిళనాడు లాగా 86వ రాజ్యాంగ సవరణ ద్వారా తక్షణమే స్పందించి ఏబిసిడి వర్గీకరణ కోసం తమిళనాడు యాక్ట్ లాగా పార్లమెంట్‌లో చట్టం చేయడం కోసం మనం ప్రయత్నం చేయవలసిన అవసరముంది. దయచేసి ఏకగ్రీవంగా అసెంబ్లీలో తీర్మానం చేసి ఏబిసిడి వర్గీకరణ కోసం పార్లమెంట్‌లో చట్టం చేయవలసిందిగా మనం కేంద్ర ప్రభుత్వానికి పంపవలసిన అవసరముంది. యస్‌సి., యస్‌టిల ప్రమోషన్ కోసం సుప్రీంకోర్టు తీర్పు ఇస్తే యన్‌డిఏ., ప్రభుత్వం ఆ తీర్పును కాదని చెప్పి చెప్పడం జరిగింది. అదే విధంగా షాబాను కేసులో సుప్రీం కోర్టు తీర్పు ఇస్తే మనం కాదని చెప్పి చెప్పడం జరిగింది.

శ్రీ యన్. రఘువీరారెడ్డి ః గౌరవసభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను.

శ్రీమతి కొండా సురేఖ (శ్యాంపేట)ః అధ్యక్షా, నేను ప్రస్తావించే ఇస్యూ మునిసిపల్ శాఖామాత్యులకు సంబంధించిన విషయం. వరంగల్ నగరం నడిబొడ్డున మూడు కోట్ల రూపాయలు విలువ చేసే ఎక్సైజ్ కాలనీలోని భూములు స్వాహాయత్నం చేసిన విషయం ఈ రోజున సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ రోజున ఆ యొక్క భూములను స్వాహా చేయడానికి అధికారులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కుమ్మక్కై ఆ భూములను స్వాహా చేసిన సంఘటన ఈ సందర్భముగా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. సాక్షాత్తు అప్పటి ముఖ్యమంత్రి పేషీలోని ఉద్యోగులు, అక్కడ పాతుకుపోయిన దళారులు ఈ స్వాహాయత్నాన్ని తమ కనుసన్నల్లో ముందుకు నడిపించారని రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం నిగ్గు తేల్చడం జరిగింది. రాష్ట్ర ఉత్తర్వులను ఫోర్జరీ చేయడంతోబాటు వాటి ఆధారంగా ఉన్నత న్యాయస్థానాన్ని సైతం తప్పుదోవ పట్టించడం జరిగింది. ఈ విషయాన్ని పత్రికలలో కూడా ప్రముఖంగా ప్రచురించడం జరిగింది.

హనుమకొండ సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో ప్రస్తుతం గజం విలువ నాలుగు వేల రూపాయలుగా వుంది. ఇక్కడ స్థలాల విలువలు అనూహ్యంగా పెరగడంతో రామయ్య అనే వ్యక్తి వాటిపై కన్ను వేయడం జరిగింది. వాస్తవంగా రామయ్య గారే గతంలో ఆ సొసైటీకి భూమిని సమీకరించి పెట్టడం జరిగింది. రామయ్య, హనుమకొండ యంఆర్ఓ.,గా పనిచేసిన దామోదర్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు. ఎక్సైజ్ కాలనీలోని మిగులు స్థలాలను స్వాహా చేయాలన్న రామయ్య అభిలాషకు అనుగుణంగా అప్పటి యంఆర్ఓ., దామోదర్ రెడ్డి తమకు పరిచయం వున్న మధ్యవర్తి అచ్చు శ్రీనివాసరావును పరిచయం చేయడం జరిగింది. ఒంగోలుకు చెందిన

ఇతనికి హైదరాబాదులోని కమలాపురం కాలనీలో ఇల్లు వుంది. ఇతను అప్పటి ముఖ్యమంత్రి గారి పేషీలో మంచి పలుకుబడి వున్న వ్యక్తి. ఆ తరువాత భూముల స్వాహాకు ఒక ప్రణాళికను పకడ్బందీగా రూపొందించడం జరిగింది. ఆ మిగులు భూములను తమకు అప్పగించాలని రామయ్య సి.యం., పేషీకి ఒక పిటీషన్‌ను పెట్టడం జరిగింది. శ్రీనివాసరావు దానిని మేనేజ్ చేయడం జరిగింది. శ్రీనివాసరావుకి ఒక లక్ష రూపాయలు లంచముగా ఇవ్వడం జరిగింది. ఆ తరువాత ఫైల్స్ అన్నీ కూడా ఆఘమేఘాల మీద కుడాకు రావడం జరిగింది. కుడా, కలెక్టరు గారి నుంచి ఒక నివేదిక పంపించమని కోరగా అప్పుడు వున్న తెలుగుదేశం నాయకులు, కుడా ఛైర్మన్ గారు ఆ యొక్క భూముల విషయంలో ఒక రిపోర్టు తొందరగా సి.యం., పేషీకి పంపించడం జరిగింది.

ఉ. 11.00

ఇది ఒక్కటే కాదు. ఇటువంటి ల్యాండ్స్ చాలా ఉన్నాయి. కాబట్టి ఈ ఇష్యూని తేలికగా తీసుకోవద్దని మనవి చేస్తున్నాను. ప్రతి జిల్లాలో ఉన్నటువంటి గవర్నమెంట్ ల్యాండ్స్‌ని కూడా అప్పటి తెలుగుదేశం నాయకులు, అధికారులతో కుమ్మక్కై, పేదలకు చెందవలసినటువంటి ల్యాండ్స్‌ని అమ్ముకొని కోట్లాది రూపాయలు గడించారు. దీని మీద పూర్తి విచారణ జరిపించాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాద రావు: మున్సిపాలిటీలలో ఆక్రమణ జరిగిందని మా ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీని మీద చర్యలు తీసుకుంటాము.

శ్రీ కె. కళా వెంకట్రావు(వునుకూరు): అధ్యక్షా, అమె రిటన్‌గా తీసుకొని వచ్చి పొలిటికల్ పార్టీస్ మీద అలిగేషన్స్ చేస్తుంటే మీరు ఎట్లా అలవ్ చెస్తున్నారు?

మిస్టర్ స్పీకర్: నేను నిన్ననే చెప్పాను. Allegations without proper notice will not be taken in to record.

శ్రీ పి. జనార్థన రెడ్డి: అధ్యక్షా, నిన్న మధ్యాహ్నం 3.15 నిమిషాలకు సుమారు 150-200 మంది కార్మికులు అక్కడ పనిచేస్తున్నారు. ఆనంద నిలయం, టూరిజం హోటల్ వాళ్లు Three Star హోటల్ నిర్మాణాన్ని చేయిస్తున్నారు. నలభై ఫీట్ల పైన రూఫ్ అక్కడ వేయడం జరుగుతుంది. పైన, క్రింద కార్మికులు పనిచేస్తున్నారు, భోజన సమయం కనుక మధ్యాహ్నం 2.30 నిమిషాలకి, ఆ కార్మికులు అక్కడ నుండి వెళ్లిపోయారు. లేనిచో, 150 మంది ప్రాణాలు కోల్పోయేవారు. కొన్ని వందల కోట్ల రూపాయలతో ఆ కార్యక్రమాన్ని చేయడం జరుగుతుంది. ప్రైవేట్ వాళ్లకైతే మున్సిపల్ పర్మిషన్ తీసుకోవాలని చెబుతారు, గవర్నమెంట్ వారు అన్ - ఆథరైజ్డ్‌గా ఈ కన్స్ట్రక్షన్‌ని చేయడం జరిగింది. మూడు సంవత్సరాల నుండి ఆ పనిని చేయిస్తున్నారు, తెలుగు దేశం ప్రభుత్వం ఉన్నప్పటి నుండి ఆ కార్యక్రమాన్ని చేయడం జరుగుతుంది. మున్సిపల్ పర్మిషన్ లేకుండా పనులు మొదలుపెట్టారు. నిన్న జరిగిన ప్రమాదంలో పదకొండు మందికి తీవ్ర గాయాలు అయ్యాయి. నిన్న మధ్యాహ్నం 3.15 నిమిషాలకు పూర్తి రూఫ్ కూలి, ఇద్దరు మనుష్యుల మీద పడితే, రాత్రి 8.00 గంటల వరకు ఆ రెండు శవాల్ని తీయలేకపోయారు. డిప్యూటి కమీషనర్ గారి రిపోర్ట్ ప్రకారం కాంట్రాక్టర్స్, ఆర్కిటెక్ట్స్ మీద కేసు పెట్టడం జరిగింది. నేను మనవి చేసేదేమిటంటే, హైద్రాబాద్, బేగంపేట ఏరియాలోని మున్సిపల్ అధికారులు ఏ విధంగా ఊరుకున్నారని అడుగుతున్నాను. ఏ విధంగా టూరిజం డిపార్ట్‌మెంట్ వాళ్లు వితవుట్ పర్మిషన్, కన్స్ట్రక్షన్ చేస్తున్నారు? గవర్నమెంట్ పర్మిషన్ లేకుండా పనులు చేయవచ్చా? కాంట్రాక్టర్స్, ఆర్కిటెక్ట్స్ ఎవరైతే ఆ పని చేశారో వారిని సస్పెండ్ చేయాలి. దీని మీద న్యాయ విచారణ జరిపించాలి, జుడీషియల్ ఎంక్వయిరీ వేయించండి, గాయాలు అయిన వారు మహబూబ్ నగర్‌కి చెందిన వారు, వాళ్లకు నిమ్స్ ఆస్పత్రిలో ట్రీట్‌మెంట్ ఇప్పించమనండి, ఎవరైతే బాధ్యులున్నారో, వారిని సస్పెండ్ చేయించండి.

డా.జె. గీతా రెడ్డి :  అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. వారికి ఎంత ఆవేదన ఉందో, అంత సివియర్‌గా మా ప్రభుత్వం స్పందించి, ఇన్‌ఫర్మేషన్ తెప్పించుకొని వారికి పాస్ ఆన్ చేస్తాను.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :  అధ్యక్షా, అధ్యక్షా, ...

మిస్టర్ స్పీకర్ :  మీరు చెప్పారు, వారు నోట్ చేసుకున్నారు. Action will be taken. ప్లీజ్ కూర్చోండి.  I will come back to you tomorrow.

## సంతాప ప్రతిపాదనలు

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యురాలు శ్రీమతి బొడ్డు కళావతి గారి మృతి పట్ల

' ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యురాలు శ్రీమతి బొడ్డు కళావతి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రాగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది '

శ్రీమతి  బొడ్డు కళావతి గారు విశాఖపట్నం జిల్లా మాడుగుల శాసనసభ నియోజక వర్గానికి 1972 - 78 సంవత్సరాలలో శాసన సభా సభ్యురాలిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు విశాఖపట్నంలో జన్మించి ఆంధ్ర మెడికల్ కాలేజీలో ఎం.బి.బి.ఎస్ పూరి చేశారు. వీరు 1968 నుండి 1972 వరకు విజయనగరంలోని మహారాజా ఆస్పత్రిలో మహిళా విభాగానికి అసిస్టెంట్  సర్జన్‌గా పనిచేశారు. వీరు 1991 - 97 సంవత్సరాలలో ఎఐసిసి సభ్యురాలిగా మరియు 1975 - 83 సంవత్సరాలలో డిసిసి ఉపాధ్యక్షురాలిగా పనిచేశారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు. వీరు 2004 సంవత్సరము జూలై 28వ తేదీన మరణించారు. వీరి వయస్సు 64 సంవత్సరాలు.

### ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎమ్. కృష్ణా రెడ్డి గారి మృతి పట్ల

'ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎమ్. కృష్ణా రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది . '

శ్రీ ఎమ్. కృష్ణా రెడ్డి గారు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల  నియోజక వర్గానికి 1983 - 85 మరియు 1985 - 89 సంవత్సరాలలో శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు రాష్ట్ర టెక్స్‌టైల్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా కూడా పని చేశారు. వీరు 1981 - 83 సంవత్సరాలలో పంచాయితీ సమితి అధ్యక్షునిగా పనిచేశారు.  వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2004 సంవత్సరము ఆగష్టు 22వ తేదీన మరణించారు. వీరి వయస్సు 64 సంవత్సరాలు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కె. సుదర్శన్ రెడ్డి గారి మృతి పట్ల

' ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కె. సుదర్శన్ రెడ్డి గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది '

శ్రీ కె. సుదర్శన్ రెడ్డి గారు 1967 - 72 సంవత్సరాలలో వరంగల్ జిల్లా నర్సంపేట నియోజక వర్గానికి శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చెశారు.

వీరు 2004 సంవత్సరము ఆగస్టు 22వ తేదీన మరణించారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కంగల బుచ్చయ్య గారి మృతి పట్ల

' ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కంగల బుచ్చయ్య గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది '

శ్రీ కంగాల బుచ్చయ్య గారు ఖమ్మం జిల్లా బూర్గంపాడు శాసన సభ నియోజక వర్గానికి 1962 - 67 సంవత్సరాలలో శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు వ్యవసాయ కార్మిక సంఘం కొత్తగూడెం డివిజన్ అధ్యక్షుడిగా పనిచేశారు. ఆ సమయంలో భూపోరాటాలు, కూలీరేట్ల పెంపు ఉద్యమాల్లో కీలక పాత్ర వహించారు. వీరు 1967లో విశాఖ ఉక్కు - ఆంధ్ర హక్కు ఉద్యమానికి సంఘీభావంగా శాసన సభ్యత్వానికి రాజీనామా చేశారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు అస్వస్థులుగా ఉంటూ 2004 సంవత్సరము సెప్టెంబరు 7వ తేదీన మరణించారు. వీరి వయస్సు 80 సంవత్సరాలు.

ఉ. 11.10

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ తోకల లక్ష్మారెడ్డిగారి మృతి పట్ల

మిస్టర్ స్పీకర్ః ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ తోకల లక్ష్మారెడ్డిగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది.

శ్రీ తోకల లక్ష్మారెడ్డి గారు వరంగల్ జిల్లా స్టేషన్ ఘనపూర్ శాసన సభ నియోజక వర్గానికి 1967–72 సంవత్సరాలలో శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు పౌర హక్కుల సంఘం అధ్యక్షునిగా, న్యాయవాదుల సంఘం కార్యదర్శిగా పేరు ప్రతిష్టలు పొందారు. వీరు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసి మంచి నాయకునిగా పేరు పొందారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2004 సంవత్సరం అక్టోబర్ 6వ తేదీన మరణించారు. వీరి వయస్సు 75 సంవత్సరములు.

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కె. రాజారత్నం గారి మృతి పట్ల

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కె. రాజారత్నం గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియ చేస్తున్నది.

శ్రీ కె. రాజారత్నం గారు శ్రీకాకుళం జిల్లా పాలకొండ శాసన సభ నియోజక వర్గానికి 1978-83 సంవత్సరాలలో శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2004 సంవత్సరం అక్టోబర్ 26వ తేదీన మరణించారు. వీరి వయస్సు 53 సంవత్సరములు.

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎ. మదన్‌మోహన్ గారి మృతి పట్ల

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎ. మదన్‌మోహన్ గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది.

శ్రీ ఎ. మదన్ మోహన్ గారు మెదక్ జిల్లా సిద్ధిపేట శాసన సభ నియోజక వర్గానికి 1972-78, 1978-83, 1983-85 సంవత్సరాలలో శాసన సభ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు 1969 సంవత్సరంలో వరంగల్ తెలంగాణ పట్టభద్రుల సంఘం అధ్యక్షుడిగా పని చేశారు. వీరు పి.వి. నర్సింహా రావు, డా. చెన్నారెడ్డి, అంజయ్య, కోట్ల విజయ భాస్కర రెడ్డి, భవనం వెంకటరామ్ మంత్రి వర్గాలలో సాంకేతిక విద్య, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ మంత్రిగా పని చేశారు. వీరు 1983-85 సంవత్సరములలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండగా కొంత కాలం ఎ.పి.ఐ.డి.సి ఛైర్మన్‌గా పని చేశారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2004 సంవత్సరము నవంబరు 1వ తేదీన మరణించారు. వీరి వయస్సు 72 సంవత్సరములు.

## ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్. సుబ్బరాజు గారి మృతి పట్ల

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్. సుబ్బరాజు గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తున్నది.

శ్రీ ఎం.వి.ఎస్. సుబ్బరాజు గారు తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట శాసన సభ నియోజక వర్గానికి 1959-62, 1962-67 మరియు 1978-83 సంవత్సరాలలో శాసన సభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నారు. ఉప్పు తయారు చేసి ఇంటింటికీ తిరిగి ఉప్పు పొట్లాలు అమ్మి, ఆ డబ్బును సత్యాగ్రహ నిధికి జమ చేశారు. విదేశీ వస్త్ర బహిష్కరణ ఉద్యమంలోను, క్విట్ ఇండియా ఉద్యమంలోను పాల్గొని జైలు శిక్ష అనుభవించారు. వీరు ప్రభుత్వ చీఫ్ విప్‌గా, డ్రైనేజ్ బోర్డ్ ఛైర్మన్‌గా పని చేశారు.

వీరు 2004 సంవత్సరము నవంబరు, 7 వ తేదీన మరణించారు. వీరి వయస్సు 78 సంవత్సరాలు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటిద్దాము.

( సభ రెండు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది.)

## సభా సమక్షములో ఉంచిన పత్రములు

1. A copy of the 20th Annual Report of Andhra Preadesh State Housing Corporation Ltd. for the year 1998-99 in compliancce with Section 619-A (3) of the Companies Act, 1956.

11. A copy of the 28th Annual Report of Andhra Pradesh Forest Development Corporation Ltd. for the year 2002-03 in compliance with Section 619-A (2) of the Companies Act, 1956.

## ప్రభుత్వ బిల్లు

### 2004, ఆంధ్రప్రదేశ్ వేతనాలు, పింఛను చెల్లింపు, అనర్హతల తొలగింపు (సవరణ) బిల్లు

(ప్రవేశపెట్టబడినది)

SRI K. ROSAIAH: Mr. Speaker, Sir, on behalf of the Hon'ble Chief Minister, I beg to move for leave to introduce

"the Andhra Pradesh Payment of Salaries and Pensions and Removal and Disqualifications (Amendment) Bill, 2004"

MR.SPEAKER: Motion moved. The question is:

"that the Andhra Pradesh Payment of Salaries and Pensions and Removal and Disqualifications (Amendment) Bill, 2004 be introduced"

(PAUSE)

Motion was carried and the Bill was introduced.

Now the House is adjourned for tea break for ten minutes

(The House then adjourned for tea break for ten minutes at 11.15 a.m.)

*(సభ టీ విరామం అనంతరం తిరిగి ఉదయం **11.52** గంటలకు ప్రారంభం అయినది)*

*(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)*

**లఘు చర్చ**

**రాష్ట్రంలోని నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తి చేయడం గురించి**

**(కొనసాగింపు)**

***Short discussion on completion of Irrigation Projects including Tenders in the State – Continued***

శ్రీ ఎమ్.ఎ. గఫూర్:– అధ్యక్షా, ఉదయం ఎమ్.పి.ఇ.ఓల మీద స్టేట్‌మెంట్ ఇప్పిస్తాము అన్నారు.

MR.SPEAKER: They will come back to the House. We are going into the short discussion and all the matters listed under Rule 304 for today are postponed. We get into short discussion.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి( మైదుకూరు):– అధ్యక్షా, ఈ రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల గురించి గత 20 సంవత్సరాలుగా ఈ శాసన సభలో చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో శాసన సభలో ఈ పెండింగ్ ప్రాజెక్టులు అనే అజెండా ఉండకూడదు అని ఈ ప్రాజెక్టులు అన్నిటిని ఈ 5 సంవత్సరాల కాలంలో పూర్తి చేసి, రాష్ట్ర ప్రజానీకానికి సాగునీరు, తాగునీరు ఇవ్వాలని ఒక మహోన్నత ఆశయంతో వారు జల యజ్ఞం చేపట్టారు. దానిని ప్రతిపక్షం, మరీ ముఖ్యంగా ప్రతిపక్ష నాయకుడు చిలవలు, పలవలు చేసి సత్యదూరమైన ఆరోపణలు చేశారు.

అధ్యక్షా, తెలుగు దేశం పార్టీ మొన్నటి ఎన్నికలలో పరాజయం పొందిన తరువాత ఆత్మసోధన చేసుకుంది. ఏ కారణాల వల్ల మన పార్టీ ఓడిపోయింది అని ఆత్మశోధన చేసుకున్నప్పుడు ----

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:– తెలుగు దేశం పార్టీ పేరు తీసుకున్నారు.

(అంతరాయం)

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి:– పనికి ఆహారం పథకంలో టిడిపి కార్యకర్తలు బాగా సంపాదించారనే ప్రచారం, రెండవది వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యం చేశారనే విమర్శలు, తాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం జరిగింది.

డా. ఎన్. జనార్ధన్ రెడ్డి:– అధ్యక్షా, మా పార్టీ పేరు తీసుకున్నారు.

(అంతరాయం)

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి:– వారు ఆత్మశోధన చేసుకున్న తరువాత అయినా వారి పార్టీ మీటింగ్‌లో వారి మహానాడులో ఆత్మశోధన చేసుక్ను తరువాత అయినా వారి తీరు మార్చుకుని ఈ రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి వారి వంతు సహకారం అందిస్తారని ఆశించాను. వారికి ఎన్నికలలో మొట్టికాయలు పడినా, ప్రజలు ఛీ కొట్టినా వారు మారలేదు. వారికి కావలసిన హైటెక్ ప్రభుత్వం పబ్లిసిటీ తప్పితే ఈ రాష్ట్రంలో సామాన్య మానవులు, రైతులు, రైతు కూలీల పరిస్థితి ఏ విధంగా ఉందీ అన్న ఆలోచన వారి నాయకత్వంలో వారికి ఎప్పుడూ గుర్తుకు రాలేదు.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి చప్పట్లు)

వారు 9 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశారు. గతంలో వారు ప్రతిపక్షంలో 5 సంవత్సరాలు ఉన్నారు. ఈ 5 సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కానీ, 9 సంవత్సరాలు ముఖ్యమంత్రి పదవిలో ఉన్నప్పుడు కాని నాకు ఆశ్చర్యం వేస్తుంది. He has been acclaimed as the best administrator, best C.E.O by the Time Magazine. అన్నిట్లో వచ్చారు. నిన్న వారి ప్రసంగం విన్న తరువాత అనిపించింది. ఆ చంద్రబాబు నాయుడేనా ఈ చంద్రబాబు నాయుడు అని.

(తెలుగు దేశం పార్టీ శాసన సభ్యుల నుంచి అంతరాయం)

వినండి. ఇంకా చెబుతాను.

మిస్టర్ స్పీకర్:- రవీంద్రా రెడ్డి గారూ, ప్లీజ్ కంటిన్యూ చేయండి.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి:- వారు మాట్లాడిన మాటలలో, వారి ప్రసంగంలో వారు చెప్పారు. క్యాటగిరీ -1 టెండర్స్‌కి ఎస్టిమేట్స్ లేవని చెప్పారు. క్యాటగిరీ-2 ఎట్లా వచ్చింది? ఇ.పి.సి టెండర్స్ దానిని, దీనినీ కంపేర్ చేసి మైనస్ 30 అని చెప్పడం ఎకనమిక్సా, మ్యాథ్యా వారి సబ్జెక్ట్ ఏమిటో నాకు అర్థం కావడం లేదు. ఏది తీసుకున్నా ఈ కార్యక్రమం మీద బురద చల్లడానికి తప్ప రాష్ట్రాన్ని బాగు చేయాలనే ఆలోచన లేదని అనిపిస్తున్నది.

(అంతరాయం)

చంద్రబాబు నాయుడు గారు గత సమావేశాలలో 16-7-2004 న శుక్రవారం ఒక నాన్ అఫిషియల్ బిల్ పెట్టారు. Sri N.Chandrababu Naidu, Leader of the Opposition. This House recommends to the Government to brifng in this Session, a legislation for implementation of right to information.ఆయన 9 సంవత్సరాలలో మర్చిపోయారు. రైట్ టు ఇన్‌ఫర్మేషన్ అన్నది మర్చిపోయారు. అప్పుడు మేము డిమాండ్ చేసినా పెట్టలేదు. ఎటువంటి వ్యక్తిత్వం గల రాజకీయ నాయకుడో చంద్రబాబు నాయుడు దయచేసి ఈ రాష్ట్ర ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మ.12.00

16.7.2004 నాడు యిదే హౌస్‌లో చంద్రబాబునాయుడు గారు నాన్‌అఫిషియల్ బిల్ మూవ్ చేశారు. వారు మాట్లాడిన మాటలు చూస్తూ వుంటే ఒక పిట్టకథ జ్ఞాపకం వస్తోంది.

దొంగల్లో చాలారకాల మంది వుంటారు. జేబులు కొట్టేవారు, సూట్‌కేస్ దొంగలు, చైన్ స్నాచర్స్ మొదలైన వారు వుంటారు. ఒక చైన్ స్నాచర్ పెళ్లిచేసుకుంటున్న సందర్భంలో పురోహితుడు అతనికి మంగళసూత్రం అందిస్తాడు. ఆయనకు గుర్తు వచ్చింది ' నేను చైన్ స్నాచర్‌ను కదా. మంగళ సూత్రం ఎలా కట్టాలి' అని. అటువంటి వ్యక్తిత్వం వారిది అని సవినయంగా మనవి చేస్తున్నాను. మెడికల్ సైక్రియాట్రీలో ఒక టెరమ్ ' మెగలో మేనియాక్' అని వుంది. ఆయన తానే సర్వస్వం అనుకొని పాపం పక్కన వున్న దేవేందర్ గౌడ్‌ను, వెనుక వున్న వారిని గత తొమ్మిదేళ్లుగా విస్మరించారు. ఆయనకు మనసులో మెగలో మేనియాక్ కావాలని వుందో లేదో తెలియదు గాని వారు మాత్రం ఆవిధంగా చేశారు.

( ఇంటరప్షన్స్ )

మెగలో మేనియాక్‌గా వారున్న పరిస్థితుల్లో పరిస్థితులను అర్థం చేసుకోలేక తనకు తానే లైఫ్ సైజ్ యిమేజ్‌ని ఊహించుకొని తాను చెప్పిందే వేదంగా భావించారు. ఈరోజు కూడా వారు చెప్పిందే మేము చేయాలనే విధంగా ,వారు చెప్పిన పద్ధతుల్లో ప్రభుత్వం నడవాలని అనుకోవడం మంచిది కాదు. నేను అనుకున్నాను, నిన్న వారికున్న అపార అనుభవంతో మంచి సలహాలు యిస్తారని. మంచి పనులు చేయడానికి ఈ ప్రభుత్వానికి అవకాశం యిస్తారని అనుకున్నాను. నిన్న వారు మాట్లాడిన తీరు చూస్తే ఈ రాష్ట్రంలో అసలు ప్రాజెక్టులు రాకూడదనే ఉద్దేశం తప్ప వేరే ఆలోచన వున్నట్లుగా కనబడదు.

( అధికార పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు )

వారు తమ ఉపన్యాసంలో చెప్పకనే చెప్పారు, బచావత్ ట్రిబ్యునల్‌ను చూపించారు. మాకు తెలుసు. వారు ఒక్క ఉద్యమం చేయలేదు. పెండింగ్ ప్రాజెక్టుల కోసం ఫైట్ చేయలేదు. మేము, రాజశేఖరరెడ్డిగారు, అందరం పెండింగ్ ప్రాజెక్టుల కోసం వీధులు పట్టి, పెండింగ్ ప్రాజెక్టుల కోసం కాలినడకల పాదయాత్రలు చేశాము. బచావత్ ట్రిబ్యునల్‌లో ఏమి చెప్పారో మాకు తెలుసు. గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం చేస్తే బచావత్ ట్రిబ్యునల్ ద్వారా కృష్ణా నదిలో 35 టియంసి కోతపడుతుందని వారు చెప్పారు. నేను అడుగుతున్నాను, మీకు చిత్తశుద్ధి వుందా? గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం కావాలని నిజంగా మీరు అనుకుంటున్నారా? మీరు చెప్పకనే చెప్పారు కృష్ణా, గోదావరి నదుల అనుసంధానం వద్దని . మీరు చెప్పిందే నేను చెబుతున్నాను.

( ఇంటరప్షన్స్ )

ఇట్ ఈజ్ ఆన్ రికార్డ్ సర్. రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. రాజశేఖరరెడ్డి గారు పాదయాత్రల ద్వారా అయితేనేమి, జైత్రయాత్రల ద్వారా అయితేనేమి , రాయలసీమ ప్రాంతంలో పాదయాత్రల ద్వారా అయితేనేమి .......

## సభా కార్యక్రమము

( ఇంటరప్షన్స్ )

శ్రీ యన్. చంద్రబాబునాయుడు(కుప్పం): అధ్యక్షా, అవకాశం యివ్వండి. అధ్యక్షా, నిన్న ఈ హౌస్‌లో అందరూ వున్నారు. నిన్న నేను చాలా స్పష్టంగా చెప్పాను. ఈరోజు మనం నిద్రపోయినా అవతలివారు నిద్రపోరు. బచావత్ ట్రిబ్యునల్, గోదావరి వాటర్ ట్రిబ్యునల్ రెండూ వున్నాయి. ఈ రెండూ వున్నప్పుడు మీరు యివన్నీ ఆలోచించే చేస్తున్నారా? కర్నాటకలో మీ పార్టీ గవర్నమెంటే వుంది. మహరాష్ట్రలో, కేంద్రంలో మీ గవర్నమెంటే వుంది. వారితో ముందుగా మాట్లాడారా? ఆ రకంగా మాట్లాడి మన హక్కులను కాపాడతారా? లేకపోతే శాశ్వతంగా వొదులుకుంటారా? రాజశేఖరరెడ్డి గారికి ఒక పేరు వుంది. దుర్యోధనుడు మయసభకు వెళ్లి గోడ ఏదో, దారి ఏదో తెలియకుండా భంగపడడం జరిగింది. ఆ దారిలో రాజశేఖరరెడ్డి పోతున్నారా? నేను చెప్పడం కాదు, మీ ఎంపి గిరీష్ సంఘీ ఆ మధ్య సభలో మాట్లాడుతూ దుర్యోధనుడి లాగా తయారవుతారని చెప్పారు. నేను పదేపదే స్పష్టంగా చెబుతున్నాను. ఈ రాష్ట్రంలో ప్రాజెక్టులు రావాలి. ప్రాజెక్టుల ముసుగులో మీరు చేసే దోపిడీ ఆగాలని చాలా స్పష్టంగా చెబుతున్నాము.

MR.SPEAKER: You have made your point. When there is a clarification, you have to stick to clarification.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: స్పీకర్ సర్, వేరేవాళ్లు ఎవరైనా ఈ యిస్యూపైన మాట్లాడితే ఫరవాలేదు కాని డి.యల్. రవీంద్రారెడ్డిగారు మాట్లాడితే ఎలా? ఆయనే రింగ్ లీడర్. అటువంటి వారు ఈ సబ్జెక్ట్‌పై మాట్లాడడం ఏమిటి? వుయ్ ఆర్ వెరీ క్లియర్. ఈ ప్రాజెక్టులు రావాలి.

MR.SPEAKER: I cannot allow interruptions to this extent. You have clarified your point Naidu garu. Please take your seat. You are a responsible leader.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: నేను కూర్చోనండీ. నిన్న ఇదే హౌస్‌లో నేను మాట్లాడుతూ వుంటే ఎన్నోసార్లు ఎనిమిది, పది మంది పదే పదే అడ్డుకోవడం జరిగింది.

డాక్టర్ యన్. జనార్ధనరెడ్డి: మా నాయకుడిని కన్‌క్లూడ్ చేయనీయండి

MR.SPEAKER: I am sorry. This is not proper Janardhana Reddy Garu. Please take your seat. I have given ample time for you to seek clarifications. You have made your point. You please stop that. Let him complete. A Member who wants to make allegations has to give notice. Please take your seat. One minute Ravindra Reddy Garu. I want to clarify a point. Take your seats.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: వినండి సర్. మీరు వినాలి.

(INTERRUPTIONS)

శ్రీ యన్. చంద్రబాబునాయుడు: మీరు వినకపోతే ఎవరికి చెబుతాము? వినాలండీ.

MR.SPEAKER:I want to make one point clear. Any allegation which is to be made, a notice has to be given and if a Member seeks clarification, the clarification has to be limited to the point raised. Otherwise, the subject is getting deviated and we are losing the valuable time of the House. Every Member will be allocated time and within the specificed time, they have to complete their presentation.

The ruling has been very clear. While clarifying also, you have to facilitate. I gave you time. Please clarify your point. I have called Chandrababu Naidu garu. Please clarify.

(INTERRUPTIONS FROM THE MEMBERS BELONGING TO THE TELUGU DESAM PARTY)

MR.SPEAKER: Whenever you have raised, I have given you opportunity. This is not proper. You have to listen. I want to clarify. Please take your seats. I want to set the records straight. Whenever you have asked, I have permitted. When you want to clarify a point, I have given you opportunity. Please come to the point. Please clarify your point.

మ.12.10

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER: Please take your seat. What is your point? Please clarify your point. Do not deviate from the subject. Clarify your point. Debate has just begun.

(అంతరాయం)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, నిన్న మీరు చూశారు, నేను మాట్లాడిన తరువాత ఎనిమిది, పది మంది అడుగడుగున ఇంటర్‌ఫియర్ అయ్యారు. రికార్డుల్లో ఇంటరప్షన్స్ అని కూడా చూపించారు. మీరు నాకు టైమ్ ఇచ్చారు. నిన్న నేను మాట్లాడిన తరువాత ఒక్కొక్కరు పది, ఇరవై నిమిషాలు మాట్లాడారు. నేను సబ్జెక్టు మాట్లాడితే, అందరూ వ్యక్తిగతంగా దూషించారు. నన్ను మీరు ప్రొటెక్టు చేయలేదు. కావాలంటే మీరు రికార్డు చూడండి. వాళ్లు వ్యక్తిగతంగా, ఇష్ట ప్రకారం మాట్లాడినా, మా కుటుంబ సభ్యుల గురించి ఈ హౌజ్‌లో తీసుకుని వచ్చినా, కనీసం మీరు ఒక మాట కూడా చెప్పలేదు. మీరేమి వారిని అనలేదు.....

MR. SPEAKER: I have expunged such things from the record. I am sorry.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : నో ....నో..... డైరక్టుగా అంతా లైవ్‌లో వెళ్లిపోయిన తరువాత ఎక్స్‌పంజ్ చేస్తున్నాను అంటే ఎట్లా?

MR. SPEAKER: Let me clarify. When once the mike is given. మీ వైపు నుండి కాని, అటు వైపు నుండి కాని మైక్ ఇచ్చినపుడు, నోటీసు లేనిదే ఆరోపణలు చేయవద్దన్నాను. నోటీసు ఇవ్వకుండా ఆరోపణలు చేస్తే, The only facility available with me is to expunge from the record. You have to restrain yourself. Otherwise, I have to cut the mike. This is the procedure available here. Please clarify your point. I am sorry. You cannot go on like that.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : మీరు మమ్మల్ని ప్రొటెక్టు చేయాలి....

మిస్టర్ స్పీకర్ : తప్పకుండా...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : మా హక్కుల్ని కూడా కాపాడాలి. నిన్న జరిగిన దానిని గురించి మీరు ఒకసారి రికార్డులు చూడండి. మమ్మల్ని చూస్తేనే కోప్పడుతున్నారు. ఇటు వైపు చూస్తేనే ఎందుకు కోపడతారు? ...

MR. SPEAKER: You clarify your point.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : ఒక్క విషయం మీరు గుర్తు పెట్టుకోండి. ఈ ప్లేస్‌లో మీరే కనుక కూర్చొంటే మీరు ఏ విధంగా ఉంటారో ఆలోచించుకోండి. నిన్న కూడా నేను బాధ పడింది ఎక్కడంటే, రాజశేఖర్‌రెడ్డి గురించి మాట్లాడుతుంటే, నోటీసు ఇవ్వకుండా మాట్లాడానని మీరు ఎక్స్‌పంజ్ చేస్తూ రూలింగ్ ఇచ్చారు. అదే రోశయ్యగారు నా దగ్గరకు పరుగెత్తుకొని వచ్చి, బుక్ ఇస్తే, మీరేమి మాట్లాడలేదు.....

MR. SPEAKER: I have directed the Minister.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : ఎప్పుడు ఇచ్చారు? నేను అడిగిన తరువాత. నిన్న అంత మంది మాట్లాడినపుడు మీరు మైక్ కట్ చేశారా? మా మైకుల్ని ఎన్నిసార్లు కట్ చేశారండీ? నేను ఒక ప్రతిపక్ష నాయకుడిగా ....

మిస్టర్ స్పీకర్ : మీ క్లారిఫికేషన్ ఏమిటో చెప్పండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : మీరు ఆ విధంగా చేసినపుడు మా ఆత్మవిశ్వాసం దెబ్బతీస్తున్నారు, మా కాన్ఫిడెన్స్ దెబ్బ తీస్తున్నప్పుడు మేము కూడా మనుష్యులమే కదా, అర్థం చేసుకోవాలి కదా !

MR. SPEAKER: Yes. DL Ravindra Reddy garu.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : స్పీకర్ సార్ ఒక్క నిమిషం ........

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : సభా సాంప్రదాయాలను చూస్తే, ఈ హౌజ్‌లో నేను తొమ్మిది సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా ఉన్నాను, ఎప్పుడైనా లీడర్ ఆఫ్ ది హౌజ్ కాని, లీడర్ ఆఫ్ ది అపోజిషన్ కాని మాట్లాడుతున్నప్పుడు, మీరు ఆ కన్సిడరేషన్‌లో ఉండాలి. మీరు ఎప్పుడైనా లీడర్ ఆఫ్ ది హౌజ్ మైక్ కట్ చేశారా? మీరు ఎప్పుడూ కట్ చేయలేదు. అటువంటప్పుడు మా మైక్ ఎందుకు కట్ చేస్తారు? ...

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER: I take your suggestion. You have given your suggestion. Please resume your seat.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : మీ ఇష్టం సార్, మాట్లాడమంటే మాట్లాడుతాను .....

MR. SPEAKER: Lot of time is taken.

డా.వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, ఏదేమైనా, ఇంతకు ముందు ప్రతిపక్ష నాయకులుగారు మాట్లాడుతూ, మీరు వినాలి అంటూ మిమ్మల్ని బెదిరించడం చాలా గర్హనీయము. ఎందుకో గాని, చంద్రబాబునాయుడుగారూ, Why are you getting so frustrated? ఏమైంది మీకు? పది సంవత్సరాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్నారు కదా, ఆరు మాసాలు అయినా ఓపిక లేకుండా పోయింది మీకు . Why are you getting so exposed? పది సంవత్సరాలపాటు ముఖ్యమంత్రిగా ఉండి ఇంత అన్యాయంగా ఎక్స్‌పోజ్ కావద్దండీ. This is not good in democracy.

(అంతరాయం )

ఛైర్‌లో ఉన్న స్పీకరును ఇంత అన్యాయంగా, You admonish the Speaker. మీరు వినాలి అంటూ స్పీకర్‌ను డైరక్టు చేయడం పద్ధతిగా లేదు అధ్యక్షా. In the best interests of democracy I would request the Leader of the Opposition to first apologize to the Chair and then whatever clarifications you want you seek. If you do not aplogize and if you go on it reflects bad on you and not the House.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు చప్పట్లు చరిచారు)

మిస్టర్ స్పీకర్ : ఎస్....చంద్రబాబునాయుడు గారూ.....

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం )

I called Chandrababu Naidu……

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు : అధ్యక్షా, చాలా బాధాకరం. కొత్తగా ఆయన సభా నాయకుడి అయి ఉండి ఉంటే అప్రిసియేట్ చేసి ఉండేవాడిని, కాని ఆయన గతంలో లీడర్ ఆఫ్ ది అపోజిషన్‌గా ఈ హౌజ్‌లో ఉన్నవారే. ఆయన అప్పుడు స్పీకర్‌ను ఉద్దేశించి, అమ్మో, ఓ అమ్మో, పో అమ్మో అని మాట్లాడిన విషయాలు మరచిపోతున్నారు. ఒకసారి రికార్డులు చూడండి. మీకు జ్ఞాపకం వస్తుంది. రాజశేఖర్‌రెడ్డిగారూ మీరు హుందాగా ఉండవలసిన అవసరం ఉంది. మీరు హుందాగా ఉండటమే కాకుండా, మీ మెంబర్స్ కూడా ఉండవలసిన అవసరం ఉంది....

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అభ్యంతరం మరియు అంతరాయం. గౌరవ సభాపతికి అపాలజీ చెప్పాలని డిమాండ్ చేయసాగారు )

నేను ఎవరికీ చెప్పవలసిన పనిలేదు. మీరు ఎంత కంట్రవర్సీ తెచ్చినా నేను ఒక్కటే చెప్పదలచుకున్నాను. మీరు డిసైడ్ చేయండి. మేము ఒక్కటే కోరుతున్నాను. ఈ హౌజ్‌లో వివక్షత చూపకుండా, మాకు అవకాశాలు ఇవ్వండి. అంతవరకే మాట్లాడాము తప్ప, మేము బెదిరించామని చెప్పడం కరెక్టు కాదు. ఎవరు బాగా మాట్లాడతున్నదీ, ఎవరు ఎట్లా మాట్లాడుతున్నదీ, ఎవరు బెదిరిస్తూ మాట్లాడుతున్నదీ అందరూ చూస్తూనే ఉన్నారు.....

మిస్టర్ స్పీకర్ : ఎస్ ...రవీంద్రారెడ్డిగారూ ....

(ప్రతిపక్షనాయకులు గౌ.సభాపతికి క్షమాపణలు చెప్పాలంటూ కాంగ్రెస్‌కు చెందిన గౌ.సభ్యులు నినాదాలు ఇవ్వసాగారు)

Please take your seats. All of you take your seats. D.L. Ravindra Reddy garu. All of you take your seats.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : సార్, పాయింటాఫ్ ఆర్డర్ ....

MR. SPEAKER: What is your Point of Order?

డా.ఎన్. జనార్ధన రెడ్డి : అండర్ వాట్ రూల్?

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : కౌల్ అండ్ షక్దర్ బుక్‌లోని 120వ పేజీ. మీ (తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి) దగ్గర ఉందో లేదో, తెప్పించుకొని చూడండి. The Speaker's ruling, as already stated, cannot be questioned except on a substantive motion. A Member who protests against the ruling of the Speaker commits contempt of the House and the Speaker's decision is equally binding whether given in the House or on a departmental file. I request the Leader of the Opposition not to question the Speaker's decision. Whatever it may be the terms you are using కావాలంటే, సభను వాయిదా వేసి, మీరు రికార్డులు చూడండి. లేకపోతే మీ దగ్గర టేప్ వేసుకొని చూడండి, ఛైర్‌ను బెదిరిస్తూ, ఎంత దౌర్జన్యంగా మాట్లాడారో ...

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం )

సభలో మాట్లాడటం నేర్చుకోండి. You do not have that much commonsense?

MR. SPEAKER: Everybody has to sit down. Please take your seats. Let us not get deviated too long. Please take your seats. We will get back to the discussion.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

డా.ఎన్. జనార్ధన రెడ్డి : నీళ్లు మమ్మల్ని భయపెట్టిస్తారా అధ్యక్షా?

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యుల నుండి అంతరాయం )

MR. SPEAKER: Let us not deviate from the subject.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి :సార్, పాయింటాఫ్ ఆర్డర్ ...

MR. SPEAKER: Yes. Raghuveera Reddy

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : సార్, ఆ ఛైర్‌లో ఎవరు కూర్చొన్నా, మేమందరం కూడా ఆ స్థానాన్ని గౌరవించవలసిన బాధ్యత మా మీద ఉంది....

(తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు అహ, ఒహో అని అన్నారు)

ఆ ఛైర్‌ను గౌరవించకుండా పోతే, ఈ సభకే అపప్రథ సార్.
మ.12.20

ప్రత్యక్షంగా గాని, పరోక్షంగా గాని స్పీకరు గారి మీద ఏ విధమైన అపవాదులు వేయడానికీ సభ్యుడికి హక్కు లేదు. పొరబాటున ఏదైనా చేసినప్పటికీ వెంటనే విచారం వ్యక్తం చేయడమో, క్షమాపణ చెప్పడమో చేసి, దానిని రెక్టిఫై చేసుకోవడం సంప్రదాయం.

సార్, పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి ఈ రోజు అపోజిషన్ లీడరుగా ఉన్నారు వారు. పేపర్లలో వచ్చింది. బహుశా వాళ్లు గొప్పలు చెప్పుకోడానికి చేశారో, ఎందుకో అర్థం కాదు గానీ, స్పీకరు గారిని నేరుగా మీరు కాంగ్రెసు పార్టీ వారు కాబట్టి, మీరు మళ్లీ వచ్చే ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ మీద పోటీ చేయాలి కాబట్టి, కాంగ్రెసు టికెట్టు కావాలి కాబట్టి వాళ్ల మాట వింటారని మాట్లాడేరు. దయచేసి వినండి. స్పీకరు గారి యొక్క గౌరవం నిలబెట్టడం మా బాధ్యత. ఎవరైనా విరుద్ధంగా ప్రవర్తిస్తే దానికి మేము లేవవలసిన అవసరం ఉంది. సభలో నిన్న వారికి సబ్జెక్టు లేకుండా పోయింది. ఏదో బ్రహ్మాండంగా చేసేద్దామనుకుంటే అది కాస్తా తుస్సు మంది. ఏమీ లేదని తేలిపోయింది. It does not hold any water in their argument. అని తెలిసిపోయింది. ఇద్దరు ముగ్గురు మంత్రుల పేర్లు తీసి, వారిని బెదిరించారు. ఎమ్మెల్యేలను బెదిరించడానికి మీ అందరి జాతకాలు నా వద్ద ఉన్నాయని అన్నారు. It is nothing but black-mailing. It is nothing less than black-mailing. ఇది ఏమిటి సార్? అపోజిషన్ లీడర్ ఇలా బ్లాక్ మెయిల్ చేసి నోళ్లు మూయించడానికి ప్రయత్నం చేస్తారా? పదే పదే బయటా, లోపలా కూడా స్పీకరు గారి అథారిటీని గాని, రూలింగ్సుని గాని, వారి గౌరవాన్ని గాని తగ్గించే విధంగా ప్రవర్తించడం సరైనది కాదు. నేను ప్రతిపక్ష నాయకుడిని కోరుతున్నాను. నిన్న పేపర్లో వచ్చింది. దానికి క్షమాపణ చెప్పి, వివరణ ఇస్తారా? మీకు ఏం జరిగినా మీరు ముసి ముసి నవ్వులు నవ్వితే కాదు సార్. వారు వివరణ ఖచ్చితంగా ఇవ్వాలి. ఏ సందర్భంలో మీ మీద పార్టీ ని రుద్దడానికి

ప్రయత్నం చేశారు? బ్లాక్ మెయిల్ చేయడానికి ప్రయత్నం చేశారు . It is not correct Sir. Let him clarify and let him apologize to the House, Sir. అప్పుడే మిగిలిన ప్రొసీడింగ్స్ కు పోవడం న్యాయంగా ఉంటుంది. దయచేసి, దీని వల్ల ఇంకా అంతో ఇంతో గౌరవంగా ఉన్న ప్రతిపక్ష నాయకుడి స్థానాన్ని కాపాడాలని, మనసులో ఉంటే it is better ఏ విధమైన భేషజాలకు పోకుండా క్షమాపణ చెప్పాలి.

MR. SPEAKER: Chandrababu Naidu garu, do you have anything to say?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ఇక్కడ ముఖ్యమంత్రి గారు, అందరూ ఉన్నారు. ప్రతిపక్షంలో ఉన్న మాకు ఆవేదనలు ఉన్నాయి. ఇప్పుడు రఘువీరారెడ్డి గారు మాట్లాడేరు. వారికి అన్ఇంటరెప్టెడ్‌గా మైకు వెళ్లింది. మేము రిక్వెస్టు చేసేది, మాకు కూడా ఆ విధంగా మైకు ఇవ్వాలంటే దానిని కూడా తప్పు అంటే ఎట్లా? ఆలోచించండి. మేమేమన్నాం? ' సార్, వినాలి ' అన్నాం. అది కూడా తప్పా? మాకు అర్థం కావడం లేదు. నిన్న, ఈ రోజు చూశారు. నేను సబ్జెక్టు తప్ప ఏదీ డీవియేట్ కాలేదు. టెండరు ప్రొసీజరు, దానిలో అవకతవకల గురించి చెప్పాను. ఏదైనా ఇన్‌వాల్వు అయితే పేపర్లలో సమాచారం ఉంది, డాక్యుమెంట్సులో ఫలానా ఇన్‌వాల్వుమెంటు ఉందని అన్నాము. అంతేగాని వ్యక్తిగతంగా పోలేదు. నేను బ్లాక్‌మెయిల్ చేస్తున్నానని చెబుతున్నారు. నన్నే కాదు, నా కుటుంబ సభ్యులను కూడా ఈ హౌసులోకి తెచ్చి, నా మీద తీవ్రంగా, అసభ్యంగా మాట్లాడినా నేను ఏమీ మాట్లాడలేదు. మీరు పర్మిట్ చేశారు. నా మీద ఎటాక్ ఉంటుంది. నేను బాధ పడటం లేదు. ప్రజా సమస్యల పైన, అవినీతి పైన మాట్లాడుతున్నాం. ప్రాజెక్టుల కోసం కృషి చేస్తున్నాం. వారు ఏం చెప్పినా బాధ లేదు. నేను సిద్ధంగా ఉన్నాను. ముఖ్యమంత్రి గారు స్వయంగా లీడ్ చేస్తూ ఇలా చేస్తారని అనుకోవడం లేదు. లీడర్ ఆఫ్ ద హౌస్ ఈ విధంగా హెల్దీ డెమోక్రసీలో రెచ్చగొట్టే ప్రయత్నం మాత్రం చేయకూడదు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, మీ మీద మాట్లాడిన దానికి వారు సమాధానం ఇస్తారా లేదా?

MR. SPEAKER: Everybody should co-operate with the Chair. Let us get back to the subject.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : స్పీకరు గారి మీద వాళ్లు మాట్లాడిన మాటలు ఉపసంహరించుకుంటారా? లేదా?

MR. SPEAKER: The dignity of the House and the Chair has to be protected and I request the Members to co-operate with the Chair.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : బి.ఎ.సి.లో మాట్లాడిన మాటలు న్యూస్ పేపర్లలో వచ్చాయి. అవునా కాదా చెప్పమనండి. Why he is not responding?

MR. SPEAKER: Let us get back to the subject. Please take your seats. I appreciate the concern expressed by you in maintaining the dignity of the House and protection of the Speaker. The concern expressed by you is well taken. The decorum and dignity of the House have to be maintained. People are watching.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి : ఛెయిర్ గౌరవం కాపాడాల్సిన బాధ్యత మా అందరి మీద ఉంది.

MR. SPEAKER: I appreciate your concern. Everybody has to co-operate to maintain the dignity of the House. I request all the Members to exercise restraint.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : సార్, దయచేసి నిన్న పేపర్లలో వచ్చినవి చదివేరా? స్పీకరు గారి మీద ఇంత పెద్దగా మాట్లాడిన మాటలు వచ్చాయి. దానికి వివరణ కూడా ఇవ్వడం లేదంటే దానికి కారణం ఏమిటి? what does it mean?

MR. SPEAKER: I have taken your point. I appreciate the concern expressed by the Members. Let us go to the agenda. I appreciate. వారు కోఆపరేట్ చేస్తేనే కదా We can keep up the digniity of the Chair and the House.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : మీ మీద మాట్లాడిన దానికి వారి విజ్ఞతకు మీరు వదిలి వేయవచ్చు. కాని ఇది సభకు సంబంధించింది. ఇది ప్రజాస్వామ్యానికి సంబంధించినది. డెమోక్రసీకి సంబంధించింది. వారు వివరణ ఇవ్వకుండా పోతే, I will be forced to move a resolution. మీరు నాకు పర్మిషను ఇవ్వాలి.

MR. SPEAKER: Let us close the issue. I have closed the issue. DL Ravindra Reddy garu.
మ . 12 . 30

## లఘు చర్చ
## రాష్ట్రంలోని నీటి పారుదల ప్రాజెక్టులను పూర్తి చేయడం గురించి
## (కొనసాగింపు)

డా డి ఎల్ రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, చిన్న విజ్ఞప్తి, నిన్నటిరోజు చంద్రబాబు నాయుడుగారు కృష్ణా ఆయకట్టు , బచావత్ ట్రిబ్యునల్ గురించి బుక్ తెచ్చారు . ఎప్పుడయినా ఆయన ఆ బుక్ చూశారా ? అందులో సబ్జక్టు తెలుసా ? ఎప్పుడయినా మాట్లాడారా ? ఎప్పుడయినా రాష్ట్రప్రయోజనాల గురించి ఆలోచించారా ? బుక్ చూడకుండా, పైన ఆల్‌మట్టి ప్రాజెక్టు కడుతుంటే కండ్లు మూసుకుని కూర్చున్నారు . అప్పుడు మేము కాంగ్రెస్ శాసనసభాపక్షం ఆల్ మట్టి డ్యాం వద్దకు పోయి పరిస్థితి చూచి మీకు విన్నవించుకుంటే ఫలితం దక్కలేదు . మీ ప్రధానమంత్రి అప్పుడు దేశ ప్రధానిగా సన్నారు . ఆల్ మట్టి డ్యాం గురించి ఆలోచించలేదు . ఈ రోజు ఆ డ్యాం వలన కృష్ణా డెల్టా గానీ, రాయలసీమ గానీ సాగునీరు అవసరాలకు క్రైసిస్‌లో పడింది . కృష్ణా ఆయకట్టు గురించి మీరు మాట్లాడితే ఎట్లా ? బచావత్ ట్రిబ్యునల్ గురించి మాట్లాడితే ఎట్లా ? అసలు తెలిస్తే గదా మాట్లాడడానికి . దాని గురించి తెలియాలి అంటే రాజశేఖర రెడ్డిగారు గానీ మేము గానీ మాట్లాడాలి గానీ మీరు ఎక్కడయినా చదివారా, తిరిగారా ? వాస్తవాలు మాట్లాడుకోవాలి . సాగునీటి ప్రాజెక్టుల కోసం కాంగ్రెస్ (పార్టీ చేసిన ప్రయత్నం చంద్రబాబు నాయుడుగారు ఎప్పుడూ చేయలేదు . ఇంకా ఆయన మనసులో ఏముందో నాకు తెలియదు గానీ భారీ, మధ్య తరహా ప్రాజెక్టులు రాష్ట్రానికి వస్తే ఈ రాష్ట్రప్రజలు బాగుపడి పోతారనే ఉద్దేశ్యంతో పట్టించుకోలేదు మీరు ఇతర శాసనసభ్యులం వెళ్లి మనం వచ్చి చెప్పినా కూడా దాని గురించి పట్టించుకోలేదు . ఆల్ మట్టి డ్యాం కట్టడం వలన రైతాంగం అంతా క్రైసిస్‌లో పడ్డారు . ఎప్పుడు ఎవరినీ, నా హృదయంలో నిజంగా బ్లాక్ మెయిలర్ అని అనాలని లేదు గానీ నిన్నటివరకు రవీంద్రారెడ్డి గురించి కామెంట్ చేయలేదు.

ఈరోజుఆయన గురించి మాట్లాడుతుంటే నన్ను రింగ్‌లీడర్ అంటున్నారు . తేనెపూసిన కత్తి చంద్రబాబు నాయుడు అని టిడిపి హయాంలో ఆ విషయం గురించి వివరించుతూ జామాత దశమగ్రహం పేరిట ఆవిష్కరించిన ఆడియో క్యాసెట్ మాజీ ముఖ్యమంత్రి ఎన్ టి రామారావుగారు విడుదల చేశారు . జామాత దశమగ్రహం గురించి చదవాలంటే టైం చాలదు . హరి కృష్ణ చంద్రాబాబు జన్మభూమి దొంగ అన్నారు . వారి స్వంత బావమరది చెప్పారు . చంద్రబాబు జన్మభూమి దొంగ అని . గాడ్సేకన్నా ఘోరం, గొడ్డుకన్నా హీనం అని వారి మామ ఎన్ టి రామారావుగారు అన్నారు . వారి పార్టీవారే చెప్పారు, అభినవ ఔరంగజేబు చంద్రబాబు నాయుడు అని . ఇలా చెప్పుకుంటూ పోతే నేను మా ప్రభుత్వం నీటి పారుదల రంగం గురించి

చేసిన విషయాలు చెప్పడానికి సమయం చాలదు . అందువలన ఆయన గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది.ఆయన చరిత్ర ఏమిటో అవినీతి సామ్రాట్ అని అందరికీ తెలుసు . అందరకీ తెలుసు కాబట్టి వాటి జోలికి పోకుండా ఒక్కటి మాత్రం ప్రతిపక్షానికి విన్నవించదలచుకున్నాను . అధ్యక్షా, తెలుగుగంగ, శ్రీశైలం, ఆయనే కట్టినట్లు చెబుతున్నారు ఆయన 9 సంవత్సరాల పదవీకాలంలో ఎస్ ఆర్ ఎస్పి ఆయననే కట్టినట్లు చెప్పారు . శ్రీశైలం, నాగార్జున సాగర్ చెప్పలేదు . అది మా చిన్నప్పుడు వచ్చినవి . 1983లో తెలుగు గంగకు పునాది రాయి వేశారు . 83 నుండి 89 వరకు తెలుగుదేశం అధికారంలో ఉంది . పునాది రాయి వేసేప్పుడు ఉన్న ప్లాన్ ప్రకారం రు 600 కోట్లుతో 5 . 75 ఎకరాలకు నీరు ఇవ్వాలనీ, తమిళనాడుకు త్రాగునీరు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో చేశారు . తెలుగుదేశం ప్రభుత్వం 5 సంవత్సరాలలో రు 208 కోట్లు ఖర్చుచేశారు . తరువాత కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 89-94 వరకు రు 219 ఖర్చుచేసింది . 94 నుండి 2004 వరకు తెలుగుదేశం ప్రభుత్వం రు 693 కోట్లు ఖర్చు చేసింది . ఇందులో రు 400 కోట్లు తమిళనాడు ప్రభుత్వం మీకు ఇచ్చింది . అంటే మొత్తం ఖర్చు చేసింది రు 450 కోట్లు మీ ప్రభుత్వ హయాములోని 15 సంవత్సరాలలో ఖర్చు చేశారు అంటే మీపార్టీకి ఈభారీ నీటిపారుదల మీద ఏ మాత్రం చిత్తశుద్ధి ఉందో ఇది నిరూపిస్తుంది . మేము 5 సంవత్సరాలు అధికారంలో వున్నాము రు 210 కోట్లు చేశాము, మీరు 15 సంవత్సరాలలో రు 450 కోట్లు ఖర్చుచేశారు . అట్లాగే కెసి కెనాల్ మోడరనైజేషన్ గురించి వారు చాలా గొప్పగా చెప్పారు . అది 1992-93 లో విజయ భాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రాష్ట్రప్రభుత్వ నిధులతో ప్రారంభించి జపనీస్ బ్యాంక్ ఆఫ్ ఇంటర్నేషనల్ కోపరేషన్ నుండి సహాయం పొంది ఈ రోజు పూర్తి కాని పరిస్థితిలో మా ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డిగారు పోయిన సమావేశాలలో ఖచ్చితంగా రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని చెప్పారు . కెసి కెనాల్ పరీవాహక ప్రాంతంలో నీటి కొరత లేకుండా చేస్తామని చెప్పారు . దానిని దృష్టిలో ఉంచుకుని పనులు చక్కగా జరుగుతున్నాయి . వారు చెప్పిన శ్రీరాంసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులకు రు 930 ఎవరు ఖర్చుపెట్టారో ఆయన చూడలేదు . ఫౌండేషన్ ఎవరు వేశారో తెలియదు . ఎస్ ఆర్ ఎస్పి ఫ్లడ్ ఫ్లో కెనాల్ ఫౌండేషన్ వేయలేదు . ఇవన్నీ తెలియకుండా మేము శ్రీశైలం, ఎస్ ఆర్ ఎస్పి ఫండ్ ఫ్లో కెనాల్ చేశామని చెబుతున్నారు . ఇది సత్యదూరం . వారి అరగంటసేపు ప్రసంగంలో 10 లక్షల ఎకరాలు అదనంగా సాగులోకి వచ్చింది అని చెప్పారు . వాస్తవానికి పది లక్షల ఎకరాలు మీరు అధికారంలోకి వచ్చిన తరువాత తగ్గిపోయింది . ఒకసారి నీటి పారుదల రంగం చూస్తే నిలకడ ధరల ప్రకారం స్థూల రాష్ట్ర ఆదాయం నీటి అనుబంధ రంగంలో 2002-2003లో 20 . 7 ఉంది . ప్రధానమైన వ్యవసాయం నీటిపారుదల రంగం మీద ఆధారపడి ఉంది . అంత ప్రధానమైన నీటిపారుదల రంగం మీరు నిర్లక్ష్యం చేశారు . నీటి పారుదల రంగం చూస్తే ఆమోదించిన ప్రణాళికా వ్యయం కాంగ్రెస్‌పార్టీ అధికారంలో 1989-90 నుండి 1994-95 వరకు పెరిగి 11 . 4 శాతం కాంపోండ్ అభివృద్ధి రేటుగా నమోదయింది . కాగా తెలుగుదేశం పార్టీ 95-96 నుండి 2003 వరకు నీటి పారుదల మీద ఆమోదించిన ప్రణాళికా వ్యయంలో 10 .45 శాతం అభివృద్ధి రేటుగా నమోదు అయింది . ప్రణాళిక ఖర్చు గణాంకాలు చూస్తే నీటి పారుదల రంగం మీద 89-90 నుండి 94-95 లో 26 . 54 శాతం కాంగ్రెస్‌పార్టీ కాంపోండ్ అభివృద్ధి రేటు నమోదు కాగా తెలుగుదేశం పార్టీ 95-96, 2002-2003 వరకు 12 . 47 శాతం మాత్రమే వృద్ధి రేటు నమోదు అయింది . దీనివలన నీటి పారుదల రంగం తిరోగమనం వైపు పోయిందని క్లియర్‌గా అర్థం అవుతోంది . మొత్తం రాష్ట్ర ప్రణాళిక నీటిపారుదల మీద ప్రణాళికా వ్యయం 89-90 లో 23 . 9 శాతం , 94-95 లో 31 . 5 శాతం ఉంటే తెలుగుదేశం ప్రభుత్వ హయాములో 95-96 లో నీటిపారుదల వ్యయం మొత్తం రాష్ట్ర ప్రణాళిక వ్యయంలో 11 . 7 శాతం మాత్రమే ఉంది . 2000- 2001 కి 14 . 1 శాతానికి పడిపోయి 2002 2003 లో ప్రజా బలాన్ని కోల్పోతామని తెలుసుకుని 17 . 8 శాతానికి పెంచారు . ఇవన్నీ లెక్క చూస్తే కాంగ్రెస్ హయంలో కంటే కూడా ఇది తక్కువ . వారు చెప్పినట్లుగా అదనపు సాగు భూమి వ్యవసాయయోగ్యం చేశామని చెప్పింది సత్యదూరం . రాష్ట్రంలో నికరంగా ఇరిగేషన్ గురించి రకరకాల విభజనలు చేస్తే కాల్వలు, చెరువులు, ఇరిగేషన్ వెల్స్ అంటే ఐ డి సి ద్వారా, ఇతర బావులు గా చూడవలసి ఉంటుంది .
మ.12.40

కాలువల ద్వారా 1989-90లో సాగుబడి చేసిన భూ విస్తీర్ణం 18.89 లక్షల హెక్టార్లు వుండగా, 2002-03 సంవత్సరంలో అది 12.09 లక్షల హెక్టార్లకు పడిపోయిన విషయం వాస్తవమా, కాదా అని వారిని మీ ద్వారా అడుగుతున్నాను. దీనికి ప్రధాన కారణం, నదుల ద్వారా కాలువలకు తగినంత నీటి సరఫరా చేయకపోవడం వల్లనే. చెరువుల ద్వారా నికర నీటి పారుదల భూ విస్తీర్ణం 1989-94లో 10.25 లక్షల హెక్టార్లు కాగా అది 2002-03లో 4.25 లక్షల హెక్టార్లకు పడిపోయింది. ఈ సందర్భంగా తమకు ఒక్క విషయం తెలియజేయాలి. వారు ఘనంగా చెప్పుకునే 'నీరు-మీరు' పథకం క్రింద రు.2,500 కోట్ల ప్రజాధనాన్ని చంద్రబాబు నాయుడు గారు ఆర్భాటంగా ఖర్చు చేసినట్లుగా చూపించి, చివరికి ఒక్క హెక్టారు మేరకు కూడా ఆయకట్టను అభివృద్ధిలోకి తీసుకు రాలేకపోయారు. నీరు-మీరు అనేది అతి పెద్ద స్కాండల్.

భారత దేశంలో ఈయనగారు చేసిన నిర్వాకమేమిటంటే అక్కడక్కడ ఇంకుడు గుంతలు త్రవ్వుతామని చెప్పి, వాటర్ కన్‌జర్వేషన్ చేయాలని మేధావులను తీసుకొచ్చి చేసింది ఏమిటంటే, రు.2500 కోట్ల నిధులను వారి పార్టీ కార్యకర్తల ద్వారా మొత్తం దోపిడీ చేసారు తప్ప ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

గొట్టపు బావుల ద్వారా సాగు చేసే నికర భూమి విస్తీర్ణం 1989-94లో 2.57 లక్షల హెక్టార్లు వుండగా, 1994-95లో అది 5.98 లక్షల హెక్టార్లకు పెరిగి, తరువాత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2003-04 సంవత్సరంలో 11.53 లక్షల హెక్టార్లకు పెరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 1989-90 నుంచి 1994-95 వరకూ 11.90 శాతం కాంపౌండ్ అభివృద్ధి రేటు నమోదు కాగా, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో, 1995-96 నుంచి 2002-03 వరకూ 8.94 శాతం మేరకు కాంపౌండ్ అభివృద్ధి రేటు సాధించింది. ఇతర బావుల క్రింద వున్న నికర నీటి పారుదల భూమి విస్తీర్ణం 1989-94 సంవత్సరంలో 9.56 లక్షల హెక్టార్లు వుండగా, 1991-92 సంవత్సరంలో 10.67 లక్షల హెక్టార్లకు పెరిగింది.

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

2002-03 సంవత్సరంలో 6.9 లక్షల హెక్టార్లకు పడిపోయింది. అధ్యక్షా, దయచేసి ఇది నోట్ చేసుకోవాలి. అంటే మొత్తం మీద రాష్ట్రంలో నీటిపారుదల క్రింద వున్న నికర భూ విస్తీర్ణం, 1989-90 సంవత్సరంలో 42.85 లక్షల హెక్టార్లు వుంది. హెచ్చుతగ్గులతో 1998-99 సంవత్సరంలో అది 45.38 లక్షల హెక్టార్లకు పెరిగినా, 2002-03 సంవత్సరంలో 36.14 లక్షల హెక్టార్లకు పడిపోయింది. అంటే, దాదాపు 11 లక్షల హెక్టార్ల మేరకు సాగు సామర్థ్యం గల వ్యవసాయ భూమి విస్తీర్ణం పడిపోయింది.

సాధారణంగా మూలధన వ్యయం అభివృద్ధి పనులకు ఖర్చు చేస్తారు ఏ ప్రభుత్వమైనా కాని. నీటి పారుదల, వరద నివారణ రంగం మీద మూలధన వ్యయాన్ని కాంగ్రెస్ అధికారంలో వున్నపుడు 1989-90 నుంచి 1994-95 వరకు 23.45 శాతం కాంపౌండ్ అభివృద్ధి రేటు నమోదు కాగా, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 1995-96 నుంచి 2003-04 వరకూ 14 శాతం మాత్రమే అభివృద్ధి రేటును సాధించింది. తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఒక్క నీటి పారుదల ప్రాజక్ట్ కూడా పూర్తి కాలేదు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మా జిల్లాలో  మీరు ఎంతో గొప్పగా చెప్పుకునే ' అన్నమయ్య ప్రాజక్ట్ 'కు గేట్లు కొట్టుకుపోయి, అందులో ఇప్పుడు అసలు నీరే లేదు.  మీ అభివృద్ధికి అది నిదర్శనం, అన్ని పేపర్లలోనూ వచ్చింది.  మొత్తం అన్ని రంగాలలో రెవిన్యూ పద్దు క్రింద  చేసిన వ్యయం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 1989-90 నుంచి 1994-95 వరకూ 14.53 శాతం అభివృద్ధి రేటు కాగా తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 13.53 శాతం మాత్రమే వృద్ధి రేటు నమోదైంది.  విశ్లేషణ వల్ల తెలిసింది ఏమిటంటే, తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నీటి పారుదల రంగంలో అభివృద్ధి పురోగమనం నుంచి తిరోగమనం వైపు వచ్చింది.  ఆ విషయాన్ని వారు ఆత్మశోధనలో ఒప్పుకున్నారు.

మా పార్టీలో కొంత కాలం చాలా యాక్టివ్‌గా వుండి, నీటి పారుదల రంగం మీద అంతో ఇంతో పట్టు వున్న ఒక వ్యక్తి ఇప్పుడు వారి పార్టీలోకి వెళ్లి నీటి పారుదలకు సంబంధించిన సలహాలు, సంప్రదింపులు చేస్తున్నారు.  బచావత్ అవార్డ్ ట్రిబ్యునల్ కాపీని నిన్న ఎప్పుడైతే తీసుకు వచ్చారో, నాకు అప్పుడే అర్థమైపోయింది.  ఆ వ్యక్తి పేరు చెప్పవలసిన అవసరం లేదు.

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

కాని అదే వ్యక్తి మా పార్టీలో వుండగా సేద్యపు నీటి రంగం మీద ఒక నివేదికను తయారు చేసి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి అందజేసారు.  అందులో ఖచ్చితంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అవసరార్థం ఎటువంటి భారీ నీటి పారుదల ప్రాజక్ట్‌లు తీసుకురాకపోవడం వల్ల, నీరు మీరు, జలచైతన్యం, జల యజ్ఞం లాంటి కార్యక్రమాలను చేపట్టి, పనికి ఆహారం పథకం వంటి ఇంకా అనేక పథకాలను కలుపుకుంటే, మీ పార్టీకి ప్రస్తుతం సలహాదారుడుగా వున్న వ్యక్తి ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం, రు.10,000 కోట్ల మేరకు రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టారు.  మేజర్ ప్రాజక్ట్‌లంటే మీకేమైనా చిత్తశుద్ధి వుందా అనివారు అడిగారు.

నేను ఎందుకు చెబుతున్నానంటే, వారికి సలహాలిచ్చే వ్యక్తి ఆయన.  అటువంటి ఆయన ఇచ్చిన రిపోర్ట్‌ను తమరి ద్వారా వారికి పంపిస్తున్నాను.  ఇందులో కోర్టు తీర్పులూ అవీ వున్నాయి, గౌరవ ప్రతిపక్ష నాయకులు చూస్తే బాగుంటుంది.  మన ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు ఈ రాష్ట్రంలో 1400 కిలోమీటర్లు పాదయాత్ర చేసి, గ్రామీణ ప్రాంత ప్రజలు గత 3 సంవత్సరాలుగా ఏ విధంగా ఇబ్బంది పడ్డారో వర్షాభావ పరిస్థితులలో అనే ఆలోచనతో జలయజ్ఞం అనే ఒక మహా యజ్ఞాన్ని తలపెట్టారు.

ఏదైనా చిత్తశుద్ధి వుండాలి.  ఆ చిత్తశుద్ధి లోపించింది కాబట్టే మీరేమీ చేయలేకపోయారు.  మా దగ్గర వుంది కాబట్టే ఏది ఏమైనా ఈ రాష్ట్రంలో భారీ నీటి పారుదల ప్రాజక్ట్‌లను ఏర్పాటు చేసి, కృష్ణా గోదావరి నదుల అనుసంధానం చేసి మీ పార్టీకి నూకలు లేకుండా చేయాలనే మా ఆలోచన.  ప్రాజక్ట్‌లు రాకూడదని మీరు అడ్డుపడుతున్నారు.  అంతే తప్ప మీకు ఎటువంటి చిత్తశుద్ధీ లేదు.  ఈ రాష్ట్రంలో ఎటువంటి భారీ ప్రాజక్ట్‌లూ రావాలనే ఆలోచనా, చిత్తశుద్ధీ వారికి లేదు అధ్యక్షా.

( డా.నాగం జనార్ధన రెడ్డిచే అంతరాయం )

అధ్యక్షా, గత 20 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ అధికారంలో వుండగా ఒక్క రిజర్వాయర్ అయినా కట్టారేమో ఒకసారి వారిని చెప్పమనండి.  2 టి.ఎం.సి.,ల సామర్థ్యం గల ఒక్క రిజర్వాయర్‌ను కూడా కట్టలేదు.  ముఖ్యమంత్రిగారు రైతుల కష్టాలను తీర్చి, వ్యవసాయ రంగాన్ని రక్షించాలంటే గోదావరి నదిని వెనుకబడిన ప్రాంతాలకు మళ్లించేందుకు, నదుల అనుసంధానం చేపట్టాలి, అట్లానే రాష్ట్రంలో ప్రతి ఎకరా బీడు భూమికి సాగునీరు అందినపుడే రాష్ట్రంలో రైతుల కళ్లల్లో కాంతులు

చూడగలుగుతామనే ఆలోచనతో, రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు తగ్గుతాయనే ఉద్దేశ్యంతో ఈ ప్రాజక్ట్‌లను పెద్దఎత్తున చేపట్టడం జరిగింది.

మరి మన ప్రతిపక్షం మాత్రం ' సిరి రా, మోకాలు అడ్డు ' అన్నట్లుగా ప్రతి స్టేజ్‌లోనూ మోకాలు అడ్డుతోంది. ఈవాళ సాగునీటి రంగంలో వచ్చిన సంక్షోభం గతంలో తెలుగుదేశం ప్రభుత్వం చేసిన తప్పిదాల వచ్చింది తప్ప మరొకటి కాదు. ఆ సాగునీటి సంక్షోభాన్ని నివారించి, దాదాపు 65 లక్షల ఎకరాలకు సాగునీరు, త్రాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ మహా జల యజ్ఞాన్ని తలపెట్టడం జరిగింది. అధ్యక్షా, ఈ సందర్భంగా ఇంకొక మాట కూడా చెప్పాలి. కృష్ణా డెల్టాలో ఈ రోజున 13.50 లక్షల ఎకరాల భూమి వుంది. గత 3 సంవత్సరాల నుంచి ఈ ఆయకట్టను సంక్షోభంలో పడేసారు గత ప్రభుత్వంలో పాలకులు. ఎప్పుడూ ఎన్ని కరువులు వచ్చినా, కరువుకు సుదూరంగా వుండే కృష్ణా డెల్టా, వారి అవినీతికర, చేతకానితనం వల్ల సంక్షోభాన్ని ఎదుర్కొంది.
మ.12.50

నాగార్జునసాగర్ ఆయకట్టులో కుడి కాలువ క్రింద 11,19,000 ఎకరాలు, ఎడమ కాలువ క్రింద 9,45,000 ఎకరాలు మొత్తం కృష్ణా డెల్టా కుడి, ఎడమ కాలువ నాగార్జునసాగర్ క్రింద దాదాపు 35 లక్షల ఎకరాలు సంక్షోభంలో నెట్టారు. అది వారి చేతకానితనమే. ఈ 35 లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఉన్న ఆయకట్టును స్టెబిలైజ్ చేస్తూ అడిషనల్‌గా 65 లక్షల ఎకరాలకు సాగునీరు కల్పించాలనే నిమిత్తం ప్రభుత్వం ఈ మహా జల యజ్ఞం మొదలు పెట్టింది. మా ఆలోచనా సరళి ఎలా ఉందంటే, ఈ సాగునీటి ప్రాజెక్టులు వస్తే కృష్ణా, గోదావరి నదుల అనుసంధానం జరిగితే పోలవరం కుడి కాలువ ద్వారా దమ్ముగూడెం నుండి కృష్ణా డెల్టాకి లిఫ్ట్ ద్వారా సాగర్‌పైన గోదావరి నదీ జలాలను కలుపుతూ అంటే ఈ రెండూ, నాగార్జునసాగర్ మరియు శ్రీశైలం క్రింద ఉన్న ఆయకట్టును స్టెబిలైజ్ చేస్తూ అడిషనల్‌గా దాదాపు 20 లక్షల ఎకరాలను సాగులోకి తేవాలనే మా ప్రభుత్వం, ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తూ ఉంటే ఇప్పటికి నాలుగు నెలలైనా వీరి వంతు సహకారం వీరు అందించకుండా ప్రతీ ప్రయత్నానికీ వీరు అడ్డుపడుతూ ఉన్నారు. దీని వల్ల రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల విషయంలో చిత్తశుద్ధి ఉందని ఏమయినా బయట నిరూపిస్తున్నారా? సాగు నీటి రంగానికి సంబంధించి గత ప్రభుత్వం 1996 జూన్‌లో వాస్తవ స్థితిపై వివరణ ప్రకటించింది. అలాగే విజన్ 2020లో భాగంగా నీటిపారుదల రంగంపై వ్యూహాపత్రాన్ని 22వ తేదీ జనవరి, 2001లో ప్రకటించింది ఆ వ్యూహాపత్రం ఏమయ్యింది? దాని తరువాత వీరు తీసుకున్న నిర్ణయాలు ఏమిటి? భారీ నీటి పారుదల రంగంలో ఏమి ప్రయత్నం చేశారనేది దయచేసి వివరించవలసిందిగా తమ ద్వారా వారిని కోరుతున్నాను. ఈ హామీలు, లక్ష్యాలు వాటన్నింటిని తెలుగుదేశం ప్రభుత్వం విస్మరించింది. 2001 నుండి 2005 మధ్య 15 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టును అభివృద్ధి చేస్తామని అన్నారు. విజన్ 2020అని ప్రకటించి పెద్ద పెద్ద పుస్తకాలు తయారు చేయించారు. అమలులో మాత్రం చేతులు ఎత్తారు. అది తెలుగుదేశం పార్టీ గొప్పతనమా? శంఖు స్థాపన విషయానికి వస్తే ఒక్కో దానికి రెండు, మూడు సార్లు ఎన్నికల ముందు అంటే 1996 పార్లమెంట్ ఎన్నికలు, 1998 పార్లమెంట్ ఎన్నికలు, 1999 అసెంబ్లీ ఎన్నికల ముందు తప్ప ఎప్పుడూ వారు ఈ శంఖుస్థాపనలు చేయలేదు. ఎన్నికల ముందే శంఖుస్థాపనలు చేశారు. పక్క రాష్ట్రమైన కర్ణాటకలో ప్రణాళికా పద్దు క్రింద నీటి పారుదల రంగంలో ఎంత ఖర్చు పెట్టారో ఒక్కసారి చూడమనండి? అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న మా నాయకులు రాజశేఖరరెడ్డిగారు ఎన్ని సార్లు ప్రస్తావించినా కూడా ఒక్కసారి స్పందించలేదు. నీటి పారుదల రంగంలో పెద్ద ఎత్తున నిధులు కేటాయించి భారీ ప్రాజెక్టులు చేపట్టండని చెబితే పెడచెవిన పెట్టారు. దాని పర్యవసానమే ఈ నాటి సాగునీటి రంగం ఇంత అధ్వాన్న పరిస్థితికి దిగజారింది. ఇంతకన్నా నిదర్శనాలు ఏమయినా తెలుగుదేశం పార్టీ పరిపాలనలో కావాలా? ఎంతటి తిరోగమనంలో పోయిందో ఒక్కసారి ఆలోచించాలి...

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డిః పాయింట్ ఆఫ్ ఆర్డర్.....

మిస్టర్ స్పీకర్ః వారి పాయింట్స్ వారు చదువుతున్నారు. మీకు అవకాశం వచ్చినప్పుడు చెప్పండి. ఇది పద్ధతి కాదు. మీరు కూర్చోండి.

( అంతరాయం )

దయచేసి రూల్ కోట్ చేయగలిగితే చేయండి...

శ్రీ ఎన్. జనార్ధనరెడ్డిః రూల్ చెబుతున్నాను..... రూల్ వెతుకుతున్నాను.....

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః నేను అలా చేయడం లేదు.....

( అంతరాయం )

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డిః గత తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో వారు సాధించిన ప్రగతిని చంద్రబాబునాయుడుగారు అరగంట చెప్పారు. మేము దానికి సమాధానం చెప్పాలి కదా. వారికి అందుకు అభ్యంతరం ఎందుకు? హంద్రీ, నీవ ప్రాజెక్టుకి 1996 మార్చి 11న, 1999 జూన్ 2న ఎన్నికలప్పుడు శంఖుస్థాపన చేశారు. దానికి ఒక్క రూపాయి కూడా కేటాయించిన పాపాన పోలేదు. ఎస్.ఆర్.ఎస్.పికి 6.3.95న, 9.5.2002న మరొకసారి శంఖుస్థాపన చేశారు. ఎక్కడ నిధులు కేటాయించారు. ఎన్ని నిధులు కేటాయించారు, ఎంత ఖర్చు పెట్టారు, ఎంత ఆయకట్టు అభివృద్ధి చేశారు, దయచేసి ఇవన్నీ చెప్పాలని తమ ద్వారా వారిని కోరుతున్నాను. 1996, 1999లో తప్ప ఎప్పుడూ ఏ ప్రాజెక్ట్‌కి శంఖుస్థాపన చేసిన పాపాన పోలేదు. కృష్ణా మిగులు జలాల గురించి ఎప్పుడైనా ఆలోచించారా? 1995 సెప్టెంబరులో వారు ముఖ్యమంత్రి అయ్యారు. మేమంతా వారిని అభినందించాము. చరిత్రహీనులు కాకుండా, చరిత్ర సృష్టించండని అన్నాము. మీ మామ మొదలుపెట్టిన తెలుగు గంగ ప్రాజెక్ట్ పూర్తి చేయండని నేనూ, మైసూరా రెడ్డిగారు అప్పుడు వారిని రిక్వెస్ట్ చేశాము. చరిత్ర హీనులు కావాలనే నిర్ణయం తీసుకొని చరిత్రహీనులు అయ్యారు. సర్‌ప్లస్ వాటర్ ఏ విధంగా ఉపయోగించుకోవాలనేది ఎప్పుడైనా వారు ఆలోచించారా? కృష్ణా నది మీద ఎప్పుడైనా ఒక్క క్షణమైనా ఆలోచించారా? ఇప్పుడు కృష్ణా డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్ వచ్చి ఏదో నాలుగు వాఖ్యాలు ఎవరో చెప్పారని చెబితే ప్రజలు నమ్మరు. ఈ శాసనసభలో ఎవరూ వారిని నమ్మరు. ఎటువంటి అంతర్ రాష్ట్ర వివాదాలు లేని పులిచింతలకి 1997లో ఫౌండేషన్ వేశారు. హైకోర్ట్‌లో పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ వేస్తే వారు ఒక అఫిడవిట్‌ని ఫైల్ చేశారు. క్లియరెన్స్ తీసుకొని ప్రాజెక్ట్ మొదలుపెట్టాలని 1997 నుండి 2002 వరకూ పబ్లిక్ హియరింగ్ చేసే ఆలోచనే వారికి రాలేదా? ఈ ఆరు నెలల్లో ఈ ముఖ్యమంత్రిగారు వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు రెండు సార్లు పబ్లిక్ హియరింగ్ తీసుకొని ప్రాజెక్ట్ కడుతున్నారని సవినయంగా తమ ద్వారా వారికి విన్నవించుకుంటున్నాను.ఈనాడు కృష్ణా నదీ పరీవాహక ప్రాంతంలో కట్టిన ప్రాజెక్టుల్లో ఎక్కడా కూడా నీరు లేదు. ఈ పరిస్థితిలో ముఖ్యమంత్రిగారు ఒక పెద్ద ఆలోచన చేసి కృష్ణా గోదావరి నదుల అనుసంధానం చేస్తే తప్ప ఈ రాష్ట్రంలో నీటిపారుదల రంగంలో అభివృద్ధి సాధించలేమని గట్టి నిర్ణయం తీసుకుంటే దానిని చిత్తశుద్ధితో సపోర్ట్ చేయవలసిందిపోయి, అలా కాకూడదని, ఏ విధంగానైనా రాష్ట్ర ప్రజలు ఇబ్బందిపడాలనే ఆలోచనతో వారున్నారుతప్ప మేజర్ ప్రాజెక్ట్స్ రావాలనే ఆలోచన వారికి లేనే లేదు. వారి పాలనలోని 9 సంవత్సరాల్లో తెలుగు గంగకికానీ, పులిచింతలకికానీ దేనికైనా ఎప్పుడైనా ప్రయత్నం చేశారా? ట్రిబ్యునల్ క్లియరెన్స్, సెంట్రల్ వాటర్ క్లియరెన్స్‌కి ఎప్పుడైనా ప్రయత్నం చేశారా? 13.12.1995లో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయినప్పుడు, శాసనసభలో ప్రతి రోజూ ముఖ్యమంత్రిగా ఒక స్టేట్‌మెంట్ ఇచ్చేవారు. అందులో ఏ పార్ట్ కూడా ఇంప్లిమెంట్ కాలేదు. అప్పుడు ఏమి ప్రకటించారంటే, రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్‌లను ఫాస్ట్ ట్రాక్‌లో, ఆయన లాంగ్వేజ్‌లో

మాట్లాడుతూ, 2000 సంవత్సరం నాటికి పూర్తి చేస్తామని ప్రకటించారు. కానీ అమలు చేయకపోవడం వారి వైఫల్యమా, మా వైఫల్యమాఅని మనవి చేస్తున్నాను. వెలిగొండ ప్రాజెక్ట్‌కి శంఖుస్థాపన చేశారు. రికార్డ్ చూడమనండి. ప్రాజెక్టుల అనుమతి సాధించడం కోసం ప్రజల మద్ధతుతో కేంద్రంతో పోరు సాగిస్తామని ప్రకాశం జిల్లా వెలిగొండ ప్రాజెక్ట్ శంఖు స్థాపన సభలో అప్పటి ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. ఇప్పటివరకూ ఎన్ని ప్రాజెక్టుల కోసం బాబుగారు పోరాటం చేశారో చెప్పమనండి.

మ.1.00

అధ్యక్షా, 1994 నుండి 2000 సంవత్సరం వరకు నేను ప్రతిపక్షంలో ఉన్నాను. తరువాత, కృష్ణా నది ప్రాజెక్టుల విషయమై మీరు పోరు సాగించమని, మేము సపోర్టు చేస్తామని వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ప్రతిపక్షనాయకుడిగా ఉన్నప్పుడు చెప్పారు. ప్రతిపక్షంగా మేము ఇచ్చిన సలహాలను ఏనాడు మీరు తీసుకొని, ఆలోచించి ముందుకు పోలేదు. కానీ, నేడు మీకు అవి గుర్తుకు వస్తున్నాయి. కృష్ణా వాటర్ డిస్‌ప్యూట్ ట్రిబ్యునల్ గురించి మీకు తెలియదని మనవి చేస్తున్నాను.

మీ పార్టీ సీనియర్ శాసనసభ్యుడు, శ్రీ ఎస్.వి. సుబ్బారెడ్డి గారు ప్రాజెక్టులకు మా ప్రభుత్వం అడ్డుతగులుతోందని, ఇది మంచి పద్ధతి కాదని ఆనాడు మీ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. అలాగే మీ పార్టీలో క్రియాశీల పాత్రను నిర్వహించి, డ్రెయినేజీ బోర్డు ఛైర్మన్‌గా వ్యవహరించిన శ్రీ ఎర్నేని నాగేంద్ర బాబు ఒక బుక్‌లెట్ పబ్లిష్ చేస్తూ మీ ప్రభుత్వాన్ని తప్పు పట్టారని నేను ఈనాడు మీకు గుర్తు చేస్తున్నాను. చంద్ర బాబునాయుడు గారి కాలంలో ప్రాజెక్టుల విషయంలో అవినీతి జరగలేదని, ఎడిటోరియల్‌లో వార్త వస్తేనే వాస్తవమని, మామూలుగా న్యూస్ వస్తే కాదని నాగం జనార్ధనరెడ్డి గారు నిన్న అన్నారు. మరి 'ప్రాజెక్టులకు అవినీతి గళ్లు' అని'ఈనాడు' దినపత్రికలో చంద్రబాబు పాలనలో ఎడిటోరియల్ వ్రాశారు. దయచేసి జనార్ధనరెడ్డి గారు ఆ ఎడిటోరియల్‌ని చూసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- అధ్యక్షా, మరెవరైనా ఈ విషయాలు మాట్లాడితే బాగుండేది. మేము ప్రాజెక్టులకు అడ్డుపడ్డామని అన్నారు.ఆయనే సంబంధిత శాఖ మంత్రైనట్లు సమాధానం చెపుతున్నారు. ఈ రోజు టెండర్లలకు సంబంధించిన నోట్‌ని సర్క్యులేట్ చేశారు. దానిని మాడిఫై చేయలేదు. There is short discussion on completion of Irrigation Projects including Tenders in the State అన్నారు. కానీ టెండర్లకు సంబంధించి దానిని మాడిఫై చేయలేదు. ఈ టెండర్లను ఎవరైతే కింగ్‌పిన్‌గా ఉండి సిండికేట్ చేసి... హోటల్ సీరాక్, ముంబాయి, సెయింట్ మార్క్, బెంగుళూరులో మీటింగ్స్ పెట్టి ఏ ఏ కాంట్రాక్టులు ఎవరెవరికి దక్కించుకోవాలా అని సర్వం ప్రయత్నించిన వ్యక్తికి నా గురించి మాట్లాడే హక్కు ఎక్కడిదని అడుగుతున్నాను.

(అంతరాయం)

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి :-అధ్యక్షా, జనార్ధనరెడ్డి గార్కి ఒక సవాల్ చేస్తున్నాను. మీకు దమ్ముంటే, కాణిపాకం వినాయకస్వామి వారి సన్నిధిలో హోటల్ సీరాక్, ముంబాయి లో నేను ఉన్నానని చెప్పు చూద్దాం. 'బియ్యం రెడ్డి' వైన నీవు నా గురించి మాట్లాడితే ఎట్లా. నీకు అంత అంతస్థు ఉందా. దమ్ముంటే రా. ప్రమాణం చేద్దాము.

(అంతరాయం )

మీ చరిత్ర ఏమిటో ఈ రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. మా ముఖ్యమంత్రి గారు........

Mr.Speaker : Any allegation made without a notice has been expunged from the records.

(అంతరాయం )

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- బెంగుళూరు వెళదాము. ఎంత మంది కాంట్రాక్టర్లు వచ్చారో చూద్దాము.

(అంతరాయం )

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి :- మీ ద్వారా నేను రెక్వెస్ట్ చేస్తున్నాను. ఆయన ఆధారం చూపించడం లేదు. నాతోపాటు కాణిపాకం రండి. ప్రమాణం చేయండి. నేను సీరాక్ హోటల్లో గానీ, బెంగుళూరులోగాని ఉన్నానని ప్రమాణం చేయండి. చాలు.

డా. ఎన్. జనార్ధనరెడ్డి :-ఆయన చేసిన తప్పుడు పనులకు మధ్యలో వినాయకుణ్ణి ఎందుకు తీసుకువస్తున్నాడు.

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి :- వీరు, వీరి నాయకులు టెండర్లను ఎలా పంచుకొన్నారో నేను చెపుతాను. కర్నూలు జిల్లాలో వేసిన ప్రతి ఎస్టిమేటు 14.9శాతం ఎక్సెస్‌కి ఇచ్చారు. అప్పుడు ఉన్న ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి, మహబూబ్‌నగర్ జిల్లాలో టెండర్లలో ఈ యన జోక్యం చేసుకొని దౌర్జన్యాలు చేశారు.

(అంతరాయం)

Mr.Speaker : Mr. Janardhana Reddy Garu, why can not you complete your speech.

డా. ఎన్. జనార్ధనరెడ్డి :- నాపైన డైరెక్టుగా అలగేషన్స్ చేస్తున్నారు. పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ నిమిత్తం నాకు అవకాశం ఇన్వండి.

మిస్టర్ స్పీకర్ :- ఈ సైడ్ నుండి అలిగేషన్స్, ఆ సైడ్ నుండి కౌంటర్ అలిగేషన్స్ I cannot allow these things.

మీరు మాట్లాడారు. I gave the opportunity to you.

డా.ఎన్.జనార్ధనరెడ్డి :- రూల్ 284 క్రింద నాకు అవకాశం ఇవ్వాలి.

(అంతరాయం )

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి :- ఆయనను బాధ్యతాయుతంగా మాట్లాడమనండి.

మిస్టర్ స్పీకర్ :- నేను స్పష్టంగా చెప్పాను. ఆధారాలు లేని ఆరోపణలు చేస్తే అవి రికార్డుల్లోకి రావు. రవీంద్రారెడ్డి గారు మీరు ముగించండి. మీరు (డా.జనార్ధనరెడ్డి) పాయింట్ ఆఫ్ ఆర్డర్ పైన మాట్లాడుతూ ఆరోపణలు చేశారు. Both the things

will not go on record. మీరు ఆరోపణలు చేశారు, వారు కౌంటర్ ఆరోపణలు చేశారు. both these allegations will not go into the Records. I am sorry. The rules

డా.ఎన్.జనార్థనరెడ్డి :– రూల్ 284 క్రింద నాకు అవకాశం ఇవ్వాలి.

Mr.Speaker : మీకు అవకాశం ఇచ్చాను. మీరు ఆరోపణలు చేశారు. వారు కౌంటర్ ఆరోణలు చేశారు. both have been ఇంకా ఎలాబరేట్ చేయడానికి స్కోప్ లేదు.

మ.1.10

మిస్టర్ స్పీకర్ : మీకు అవకాశం ఇచ్చాను. మీరు మాట్లాడారు. పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నారు. మీరు ఆరోపణ చేశారు. I have set the record straight in the House. మీరు ఆరోపణలు చేశారు. వారు కౌంటర్ ఆరోపణలు చేశారు. దయచేసి జనార్థన రెడ్డిగారూ కూర్చోండి. You have to follow the direction of the chair.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి : మీరు చేసిన నిర్వాకాల గురించి చెబుతున్నాను.

MR. SPEAKER: {Addressing Dr. N. Janardhan Reddy} I am telling you very clearly, I will not give you opportunity.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి : సార్, టెండర్స్ విషయంలో మా ముఖ్యమంత్రి గారి చిత్త శుద్ధిని మీరు ఎవరూ శంకించవలసిన అవసరం లేదు. కడప జిల్లాలో వెలుగల్లు అనే ప్రాజెక్టు ఉంది ఆ ప్రాజెక్టులో కొంతమంది వ్యక్తులు ముఖ్యంగా జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు రింగ్ చేసి ఆ ప్రాజెక్టును 10 శాతం ఎక్సెస్‌కు తీసుకున్నారని వార్తా పత్రికలలో వస్తే ముఖ్య మంత్రి గారు వెంటనే స్పందించి దానిని క్యాన్సిల్ చేశారు.

{Interruptions from Dr. N. Janardhan Reddy}

MR. SPEAKER: I cannot run the House like this. దయ చేసి ఫ్లోర్ లీడర్స్ అందరూ ... మీకు అవకాశం ఇవ్వడం జరిగింది. మీరు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నారు. దాని మీద మీకు అవకాశం ఇచ్చాను. మీరు మాట్లాడుతూ .. I gave you opportunity in which you have made certain allegations and he made counter allegations. ఛైర్ చాలా స్పష్టంగా క్లియర్‌గా చెప్పిన తర్వాత మీరు ధయచేసి ఇన్‌సిస్ట్ చేయకండి. మీరు కూర్చోండి. Both the allegations have not been done with the proper notice hence I have expunged both the allegations. After expunging the allegations, I have asked the Member to get back into the subject. This is a bad practice, I cannot run the House like this. The House has to run with certain discipline, rules and regulations. For this I require cooperation of every body. Kindly cooperate with me.

డా. డి.ఎల్. రవీంద్రా రెడ్డి : సార్, టెండర్స్ విషయంలో మా ముఖ్యమంత్రి గారి చిత్త శుద్ధిని మీరు ఎవరూ శంకించవలసిన అవసరం లేదు. కడప జిల్లాలో వెలిగల్లు ప్రాజెక్టు ఉంది. ఆ ప్రాజెక్టులో కొంతమంది వ్యక్తులు అందులో ముఖ్యంగా జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు రింగ్ చేసి ఆ ప్రాజెక్టును 10 శాతం ఎక్కువ తీసుకున్నారు. వార్తా పత్రికలలో వస్తే ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి దానిని క్యాన్సిల్ చేశారు.

MR. SPEAKER: I have expunged both the allegations. Hence, the question of giving opportunity for personal explanation does not arise. నేను చాలా స్పష్టంగా క్లియర్‌గా చెప్పాను. మీరు దయచేసి ఇన్‌సిస్ట్ చేయకండి.

డా. డి. ఎల్. రవీంద్రా రెడ్డి : అధ్యక్షా, అది ఒక్కటే కాదు. టెండర్స్ విషయంలో మా ముఖ్యమంత్రి గారిని గురించి ఎవరు గానీ శంకించవలసిన అవసరం లేదు.

{Interruptions}

MR. SPEAKER: The chair has made the subject very clear. I request the senior Members to kindly advise the Member.

డా. డి. ఎల్. రవీంద్ర రెడ్డి : వాళ్ల తప్పులన్నీ బయటకు వస్తాయనీ, వాళ్ల బండారం బయట పడుతుందనీ '' టెండర్స్‌లో కాంట్రాక్టర్స్‌ను బెదిరించి కారు కొనుగోలు '' '' ఈనాడులో వచ్చింది. '' ఇది గట్టు భూమి అక్రమాల గుట్టు '' , '' గోపాల్ మీద టెండర్లకై దేశం నేత రింగ్ '' ఈ నాడులో వచ్చింది. '' జూరాల ప్రాజెక్టుకు దేశం ఎమ్మెల్యే టెండర్ '' – ఆంధ్ర జ్యోతి .

'' తెలుగు తమ్ములను కోట్లకు పడగలెత్తిస్తున్న కె.సి. ఆధునికీకరణ '' ఆంధ్ర ప్రభ పత్రికలో వచ్చింది.

'' జూరాల టెండర్స్‌లో మళ్లీ దేశం ఎమ్మెల్యే జోక్యం '' – ఆంధ్ర భూమి లో వచ్చింది. ఎమ్మెల్యే నాయకత్వాన కాంట్రాక్టుల రింగ్ '' – ఆంధ్ర భూమి లో వచ్చింది. '' గోపాల్ టెండర్ దాఖలు ''

అస్మదీయులకు కాంట్రాక్టులు కె.సి. కెనాల్ పనులు '' – ఈనాడులో వచ్చింది. '' కె.సి. కెనాల్ టెండర్లలో దేశం లీడర్ల దౌర్జన్యాలు '' – ఈ నాడు . '' కె.సి. కెనాల్ టెండర్లలో దేశం నేతల అక్రమాలు '' –ఆంధ్ర భూమి. ప్రభుత్వం పై రూ. 6 కోట్ల భారం . '' కె.సి కెనాల్ పనులలో కొద్ది మంది కాంట్రాక్టర్లకే టెండర్లు . '' – ఈ నాడు. '' జూరాల టెండర్లు పంచుకున్నారు. '' ప్యాకేజీల వారీగా పంచుకున్న కాంట్రాక్టర్లు. సీనియర్ మంత్రి అల్లుడికి ......

( తెలుగు దేశం సభ్యులు సభకు అంతరాయం కల్పిస్తూ తమ తమ స్థానాల వద్ద నుంచుని '' వియ్ వాంట్ జస్టిస్ ''అంటూ నినాదాలు చేశారు.)

మిస్టర్ స్పీకర్ : ఒక నిమిషం ఆగండి. I seek the intervention of the leaders. When the chair has made the whole issue very clear, is this the practice to follow? నేను స్పష్టంగా క్యాటగారికల్‌గా చెప్పాను. ఒక నిమిషం కాదు. పది నిమిషాలు తీసుకోండి. కానీ సరైన ఫార్మ్‌లో రండి అప్పుడు నేను ఎలవ్ చేస్తాను. జనార్ధన్ రెడ్డి గారూ , మీకు అవకాశం ఇవ్వడం జరిగింది. రూల్ కోట్ చేయమని చెప్పాను. అయినా మీరు వేరే విషయాలు చెప్పారు. మీరు చెప్పారు. వారు చెప్పారు. Take the opinion of your senior Members. The question of personal explanation comes only when the allegations are allowed to go on record. You have made allegations and he has made certain counter allegations. Both allegations have been expunged from the records. Hence, the question of personal explanation does not arise. On this point, I cannot allow you. పర్సనల్ ఎలిగేషన్స్ రావు. మీకు మళ్లీ వేరే రూపంలో అవకాశం వచ్చినప్పుడు మీరు ఉపయోగించుకోవచ్చు. Please take your seat.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకర్ గారూ, ఇక్కడ తమరు చూస్తూనే ఉన్నారు డిబేట్ జరుగుతున్న పరిస్థితులను. ఈ పరిస్థితులలో మేము ఏమనుకున్నామంటే, ఆయన ట్రెజరీ మెంబర్. ప్రాజెక్టులపైన టెండర్లపైన , ప్రాజెక్టులు చాలా ఉన్నాయి తీసుకుంటామన్నారు. ప్రాజెక్టులు తీసుకుంటారు కదా దానిని ఏ విధంగా చేస్తారో ఏమిటో వాళ్లు చెబుతారు, టెండర్లు మేము ఏ విధంగా జెనియన్‌గా చేశామని చెప్పి వాదిస్తారని, ఆ పాయింట్స్ తీసుకుందామని అనుకున్నాము. దానిని కాకుండా అవతలి మెంబర్స్ ఈ నాడు ఏదేదో మాట్లాడుతూ వచ్చారు. ఎలక్షన్స్ టైమ్‌లో మాట్లాడినదే రిపీట్ చేస్తున్నారు తప్ప అసలు విషయం చెప్పడం లేదు. అసలు విషయం ఏమైనా ఉంటే చెప్పండి . రెండు సభ్యులపై అతని రోల్ దీనిలో ఉందని ప్రెస్‌లో వచ్చింది. ఆ విషయాన్ని మా సభ్యులు ప్రస్తావించారు. దాని పైన వారు అసలు మీరు టెండర్స్‌లో మీరు ఏమో చేశారు, మహబూబ్ నగర్‌లో అంటూ మొదలు పెట్టిన తర్వాత .... Is it not the responsibility of the Member to give personal explanation?

మీరు అంటారు పర్సనల్ ఎలిగేషన్స్‌ను ఎక్స్‌పంజ్ చేశాము అంటున్నారు. ఎలక్ట్రానిక్ మీడియా ఉంది. ఆల్ రెడీ బయటకు వెళ్లి పోతున్నది. కనుక ఎన్నో సార్లు మీరు ఇచ్చారు. నిన్న మీరు ఎంత మంది మాట్లాడితే అంతమందికి అవకాశం ఇచ్చారు. He wants to give personal explanation. Kindly give him one-minute time. టైం ఇస్తే ఈ సమస్య ఉండదు. Other wise you restrain the Member. పర్సనల్ కాదు. ఏదయినా డిబేట్ జరిగి మీరు అధికారంలోకి వచ్చారు. ఇవన్నీ జరిగాయి. రవీంద్ర రెడ్డి గారు చెప్పే విషయం, నిన్న రోశయ్య గారు చెప్పిన విషయాలు, నిన్న ఎలక్షన్ టైములో జరిగే ఎన్నికలలో మీరు గెలిచి వచ్చారు. వచ్చిన వారు ఏమి చేయదలచుకున్నారో చెప్పారు. చంద్రబాబు నాయుడు ఇలా, జనార్ధనరెడ్డి ఇలా అంటూ ఎవరు మాట్లాడితే వారు తిట్టకుంటూ డీ మోరలైజ్ చేస్తే సరిపోతుందని అనుకుంటున్న పద్ధతిలో మాట్లాడటం ఎంతవరకు సమంజసం ? Let them explain as to what they are going to do. మీరు ఏమి చేయదలచుకున్నారో చెప్పండి. అది వదలేసి ఏ సభ్యుడు మాట్లాడితే వారిని బ్లాక్ మెయిల్ చేసే విధంగా చెబితే ఎలా?

MR. SPEAKER: You have made your point very clear. Please take your seat. మళ్లీ చెబుతున్నాను. సబ్జెక్ట్ డీవియేట్ అవుతున్నది. Once again I am reiterating that Members have to maintain restraint. సబ్జెక్టు మీద మాట్లాడమని చెప్పాను. రవీంద్రా రెడ్డి గారూ ప్లీజ్ కంక్లూడ్ చేయండి.

మ.1.20

(అంతరాయం)

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి: అధ్యక్షా, దేవేందర్‌గౌడ్‌గారు చెప్పారు. వారి లాగా నేను కూడా బాధ్యతగల శాసన సభ్యుడనే. నిన్నటి దినం చంద్రబాబునాయుడుగారు చేయని పనులు అన్ని చెప్పుకున్నారు. ఇవాళ మేము మా ప్రభుత్వ హయాంలో చేసిన పనులు చెప్పాము.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: మీరు ఎక్స్‌ప్లనేషన్, ఎలిగేషన్ అంటూ, ఇంత క్లియర్‌గా చెప్పాను నేను. Kindly understand the point. Once it is expunged, it is expunged from the records.

(అంతరాయం)

I told very clearly. I gave you an opportunity, you have not used it. You have made an allegation and he made counter allegation. Both the allegations have been expunged and it will not go into records. Please take your seat. Kindly cooperate.

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి: అధ్యక్షా, చంద్రబాబునాయుడుగారు నిన్న అరగంట సేపు బారీ నీటిపారుదల రంగంలో చేయని పనులు వారు ఏదో చేసినట్టు 10 లక్షల ఎకరాలు ఆయకట్టు వచ్చినట్టు చెప్పుకున్నారు. దానికి ప్రతిగా నేను కాంగ్రేస్ పార్టీ ప్రభుత్వ హయాంలో చేసిన పనులు చెప్పాము అంతకు తప్పితే నేను ఏమి చెప్పలేదు. టెండర్ల విషయంలో నేను మాట్లాడనని దేవేందర్‌గౌడ్‌గారు అపోహ పడవద్దు I have got enough information. I will speak on tenders also. టెండర్ల విషయంలో మా ప్రభుత్వం ఎప్పుడు పారదర్శకంగా వుంటుంది. నిన్న చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగారిని ఈ ఇష్యూలోఅసెంబ్లీలోకి తెచ్చారు. ఇది చాలా అన్యాయమైన పని. వారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్‌లో అవకతవకలు జరిగితే కోట్లాది రూపాయలు మిస్‌అప్రాప్రియేషన్ అయితే నేను ఎప్పుడు వారి గురించి కాని వారి ఆఫీసు గురించి కాని చెప్పలేదు. ఇవాళ ముఖ్యమంత్రిగారి ఆఫీసుకు సంబంధంలేని విషయాలను ఈ శాసన సభలో వారు ప్రస్తావించడం జరిగింది. I take strong objection with the way in which Chandrababu Naidu

mentioned about Chief Minister's office. ఈ టెండర్ల ప్రక్రియకు పూర్తిగా ప్రభుత్వం పారదర్శికం అందరికి తెలుసు, ఏ విధంగా జరిగింది.

( అంతరాయం)

మిష్టర్ స్పీకర్: నేను చెప్పానండి Your point is well answered. It is not the question of one minute or one hour. There are certain procedures, which we have to follow. మీరు పాయింట్ ఆఫ్ ఆర్డర్ అని పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ పేరుపైన ఈ విధంగా డైవర్టు చేయడం ఎటువైపు నుంచి అయినా ఇది మంచి సాంప్రదాయం కాదు. I have very clearly clarified on your point. ఎగైన్ క్లారిఫైడ్ అంటే ఏమిటండి I am sorry. స్పీకర్ చెప్పింది మీరు వినాలి, పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్, నేను ఇంత స్పష్టంగా చెబుతున్నాను. అయినా తరువాత మీరు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్, వారు పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ అని సభా సమయం అంతా పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ ఏమిటండీ It might have gone to the people. But as far as the records of Assembly are concerned, they are expunged. మీరు కూర్చోండి On the pretext of point of order, on the guise of point of clarification either from this side or that side, please don't misuse the opportunity. మీరు ప్రతిసారి ఈ విధంగా ఇన్‌సిస్టు చేయడం బాగుండదు , మీరు ఎప్పుడు అవకాశం అడిగినప్పుడు ఇవ్వడం జరిగింది.

{Interruptions}

ఇప్పుడు చైర్ అయినా రూలింగ్ ఏమి వుంటుంది. You are a senior Member. When the chair has clarified very clearly, you have to understand. ఇది ఎప్పుడు సాధ్యమవుతుంది. I told you very clearly that I have expunged it. Once they are expunged, the issue is closed. You cannot reopen it. This is a good parliamentary practice. I request every body to follow this and cooperate in this respect. నేను ఇంత స్పష్టంగా మీకు అర్థం అయ్యేటట్లు చెబుతున్నాను. మీరు దయచేసి కోపరేట్ చేయండి. మీరు అంతా కూర్చోండి, అవునండి – On many occasions, I have allowed you. Now you are coming on a point on which I cannot allow you. నేను చాలా క్లియర్‌గా చెప్పాను - the question of personal explanation does not arise because it is not on the records of Assembly. The Members have to be restraint, any thing, which came without proper notice, any thing, which came without proper presentation will not go in records. It is not the question of one minute or one hour. You have to respect the chair. We have to conduct the House proceedings with certain rules and regulations. వేరే ఇస్యూ వుంటే I would have allowed you. However, when the issue is closed, the question of personal explanation does not arise.

డా.డి.ఎల్.రవీంద్రారెడ్డి: అధ్యక్షా, కాంగ్రేస్ పార్టీకి కొన్ని పద్ధతులు ఉన్నాయి. కాంగ్రేసు వారు ఏది మాట్లాడినా వాస్తవాలు మాట్లాడుతారు, కాని వాస్తవాలకు దూరంగా ఎప్పుడు మాట్లాడరు. నిన్నటి రోజున చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిగారి ఆఫీసు నుంచి టెండర్లు నిర్వహిస్తున్నారని అన్నారు. చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రిగారి రిలీఫ్ ఫండ్ చూస్తున్న అధికారులు.............................. ....

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఒక అప్పీల్, మీరు చెప్పినట్టు ఆరోపణలు వచ్చాయి, డిఫెండ్ ఆరోపణలు వచ్చాయి . అంతా ఒకసారి ఎలక్ట్రానిక్ మీడియా ఉన్న రెండు బయటకు వెళుతున్నాయి. మీరు రికార్డులోకి పోకుండా ఎక్స్‌పంజ్ చేస్తున్నారు. అది ప్రింట్ మీడియాకు మాత్రం పనికి వస్తుంది. అయితే మెంబర్ డీప్‌గా అఫెండ్ అయ్యాడు కాబట్టి వారు కూడా సెంట్‌మెంట్సు ఎఫెక్టు అయినాకా ఎంత చెప్పినా కరెక్టు కాదు. మీరు ఒక నిమిషం టైమ్ ఇవ్వండి. ఆయన్ను కూడా ప్రవోక్

చేయకుండా  చేయమంటాము. నీళ్లు కూడా ప్రవోక్  చేయవద్దు .  మీరు అర్థం చేసుకోవాలి కూడా రాబోయే రోజుల్లో చెప్పుకోండి క్లియర్‌గా అదే మాదిరిగా వాళ్లు వుంటారు.  దయచేసి మీరు ఎలా చేయండి.

శ్రీ సిచ్. వెంకటరెడ్డి: అధ్యక్షా, పరిస్థితి ఎట్లా వుంది అంటే, వ్యక్తి గత ఆరోపణలు, ఎదో ఒకరు మాట్లాడితే ఇంకొకరు మాట్లాడడం, ఒకటి మాట్లాడితే  నాలుగు మాటలు అనిపించుకోవడం, నేను గతంలో కూడా చెప్పాను.  అందువల్ల వ్యక్తిగత ఆరోపణలు సాగినంతకాలం మన సభ సజావుగా నడవదు.   నేను మాట్లాడిన తరువాత మళ్లీ నేను  మాట్లాడతాను, సభా సమయం అంతా వృధా అయిపోతుంది.  తెలుగుదేశం సభ్యులు, కాంగ్రెస్ సభ్యులే కాకుండా మేము అందరం ఉన్నాము. అందరం కూడా మాట్లాడవలసిన అవసరం వున్నది.  ప్రజా సమస్యలు అనేకం ఉన్నాయి సభా సమయం వృధా అయిపోతుంది. మీరు ఉదారంగా వ్యవహరిస్తున్నారు. కొంచెము వ్యక్తిగత ఆరోపణలకు పోయినపుడు  వెంటనే ఖండించి సబ్జెక్టు  డివియేట్ అయిపోతున్నప్పుడు దానిని కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేయాలని చెప్పి నేను మిమ్ములను కోరుతున్నాను.

MR. SPEAKER: Once again, I am telling the House that once a direction has come from the chair that the matter has been expunged, the issue would be closed. This may be treated as a direction.

Secondly, whenever a Member raises an objection in the form of point of order or in the form of point of clarification, I would advise all the Members that they have to first quote the rule and then come to the subject.  ఈ రోజు సభలో పాయింట్ ఆఫ్ ఆర్డర్  పేరుపైన కాని కౌంటర్ ఎలిగేషన్‌పైన కాని  - they have been making allegations. This is not a good practice. వారు సబ్జెక్టు పైన మాట్లాడుతారు, మీరు సబ్జెక్టు పైన మాట్లాడతారు. I request all the Members to maintain restraint, especially when the subject under discussion is of serious nature.  మీరు అనుకుంటారు ఇది పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ని ఎట్రాక్టు చేస్తుంది అని

మ.1.30

You are entitled to get up asking for Point of Order and you will be allowed and on Point of Order you have to quote the rule and then raise the issue which you would like to mention.  I request all the Members not to provoke each other. ఒక సభ్యుడు మాట్లాడేప్పుడు మరొక సభ్యుడు ప్రొవోక్ చేయటం, ఇటువైపునుండిగాని లేక అటువైపునుండిగాని ప్రొవోక్ చేయటం తగదు.  నేను entire Houseను దృష్టిలో ఉంచుకుని చెబుతున్నాను.  What I am trying to say is that it applies to the entire House. ఎవరిపైన అయినా ఆరోపణ చేయాలంటే there are forms and definitely you will be allowed and if a person wants to make allegation, he can make after giving notice as the rules are very clear.  I request all the Members to kindly consider this and maintain decency and decoram in the House. సభ్యులందరూ సహకరించాలని కోరుతున్నాను.

Now the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow.

(The House then adjourned at 1.32 PM to meet again at 08.30 AM on Frday, the 10th December, 2004.)